

ఆత్మ లోకం

I helps you
మీ వ్యక్తిగత జాతక ప్రశ్నలు దయచేసి అడుగవద్దు
ఏలినాటి శని
Heart Surgery
సూక్ష్మశరీర ప్రయాణం

బ్లాగ్ వరుస

ఆత్మ జ్ఞానం కోసం అన్వేషించేవారికి చివరి మజిలి

అంశాల వారిగా

భోధ సత్వుడు అతిషా బోధనలు లేబుల్‌తో క్రొత్త పోస్ట్‌లను చూపుతోంది. పాత పోస్ట్‌లను చూపించు

5 ఏప్రిల్ 2009

సత్యం అంటే?మనస్సు మాయాజాలానికి విరుగుడు సంభవించేదంతా కలగా తలపోయడం

అతిషా భోధన...
జీవితంలో సత్యం అంటే ఏమిటో అన్వేషిస్తు న్నారా?సత్యం అనేది ఎక్కడో దూరంగా ఉండే విషయం కాదు,అది ఇక్కడే ,ఇప్పుడే అందుబాటులో ఉంది..సముద్రంలో ఉండే ఒక చేపను సముద్రం ఆవరించుకుని ఉన్నట్లు గానే, సత్యం మన చుట్టు ఆవరించుకుని ఉందిసముద్రంలో ఉండే చేపకు సముద్రం గురించిన ఎరుక ఎప్పటికి ఉండకపోవచ్చు . సముద్రం గురించి తెలిసిన వెంటనే చేపకు ఆత్మ సాక్షాత్కారము కలుగుతుంది. దేన్ని గురించి తెలుసుకోవాలన్నకూడా ఆ వస్తు వుకు, దానిని చూసేవారికి మధ్యన కనీసం కొంత దూరం ఉండాలి.అప్పుడే కనిపించే దానిని గురించిన జ్ఞానం చూసేవారికి కలుగుతుంది. సముద్రంలోనే అంతర్భాగంగా ఉన్న చేపకు అలా సముద్రాన్ని గురించిన ఎరుక ఏనాటికి కలుగకపోవచ్చు.
సత్యం పరిస్థితి ఇదే సత్యమే దేవుడు. దేవుడి పరిస్థితి కూడా ఇదేఅతను మనకు అతి సమీపంలో,మనల్ని పర్యవేక్షించి ఉన్నాడు.సత్యం,దేవుడు సమీపంలో ఉందనడం కూడా సరికాదు.అది మీరే కనుక.సత్యం,దేవుడు మీరై ఉండి మీలోపల,బయట కూడా పర్యవేక్షించి ఉన్నాడు.
సత్యమే ఉంది అనేది మొదటి సత్యం.

సత్యం,దేవుడ్ని దర్శించకుండా ఉంచే అతి పెద్ద ప్రతిబంధకం మనస్సే. మిమ్మల్ని మాయాతెరలాగ చుట్టు ముట్టి భౌతిక ప్రపంచ అందాలకు మిమ్మల్ని పరవశ్యులను చేస్తు ు.

ఆ మనస్సు మాయలో లీనమైపోయి సత్యాన్ని మర్చిపోతున్నారు. నిరంతరం కలలు గనేది, కల్పనలు, ఆశలు, ఆశయాలు, కోరికలే ఆలోచించేదే మనస్సు. నిజానికి లేనిదల్లా మనస్సే కాబట్టి దేవుడ్ని తెలుసుకోనివ్వకుండా ప్రతిబంధకం అంతా మనస్సే

బోధిచిత్తం లేదా బుద్ధ చైతన్యం అంటే మనస్సును ఖాళీగా ఉంచడం. అంటే ఆలోచనలు ఏమిలేని మనస్సు అని అర్థం. అన్ని మతాల సారాంశం అంతా ఈ స్థితికోసమే ఈ స్థితి సాధించడమే దేవుడ్ని తెలుసుకునే మహాద్వారం.
నాలుగవ సత్యం : సంభవించేవన్ని కలలే అనుకోండి.
సంభవించడం అంటే కనిపించేవన్ని, అనుభవంలోకి వచ్చేవి, ప్రపంచంలోని సర్వస్వం కూడా కలలవంటివే అనుకోండి. మనోస్వప్నాలు మానసికంగా ఉండే రూపాలు, ఆధ్యాత్మిక అనుభవాలు అన్ని కూడా కలలే అనుకోండి. ఎందుకంటే చూడబడేవాడిగా ఉన్నంత కాలం కలలే అని తలపోయండి. నిరంతరం చూసేదంతా కలే అనే చింతనతోని మీరున్నప్పుడు మీకు హఠాత్తు గా ఒక సత్యం అనుభూతమవుతుందిచూసే దృశ్యమంతా కలే ఐతే చూడబడే వాడు కూడా కలే అవ్వాలి తప్ప నిజం కాదుగదా? అలాగే సాధన చేస్తూ పోండి .... కనపడేదంతా కలే అనే విచారణతో మీరు ఉండగా మీరేదో ఒక రోజు రాత్రి కలకంటున్నప్పుడు ఆ కల కూడ కలేనన్న ఎరుక కల్గు తుంది
అతి సులువుగా చెప్పాలంటే మీరేరోజైతే కలలో కలగంటూ అది కలే అనే స్పృహకలగుతుందో మొదటి సారి మీరు జీవితంలోని అతి పెద్ద కలనుండి బయటపడి ప్రజ్ఞావెలుగులోకి వస్తా రు(కల చివర్లో అది కల అని గుర్తుకు వచ్చి మెలుకువ రావడం కాదు. కల గంటున్నంత సమయం కూడా అది కల అనే స్పృహలో ఉండగలిగే స్థితి ఆ స్థితి వచ్చిన రోజు ఇకపై చూసేవాడుచూడబడేవాడుగా మీరుండరు. అదిభావాతీత ప్రజ్ఞా స్థితి

మీరు కొత్తగా సంపాదించుకున్న ఆ భావాతీత ప్రజ్ఞా స్థితితో ఎరుక స్వభావాన్ని పరిశీలించడిమీకు ఒక సత్యం అర్థమవుతుంది. అసలు మీరు జన్మించనే లేదని, చావు రానేరాదని.
జనన మరణాలు లేని ఆత్మ చైతన్యం అది. మనస్సు చివరి ప్రయత్నంగా చేసే మాయాజాలంలో పడిపోకుండా మనస్సు సూచించే పరిష్కారాలను సైతం వదిలిపెట్టండి. చివరకు ప్రజ్ఞా స్థితిలో స్థితం కండి
Posted by అడపా రవిందర్ at 9:34 ఉ 0 comments Links to this post
Labels: బోధి సత్త్వుడు అతిషా బోధనలు

సత్యం అంటే?మనస్సు చేసే మాయ ..

అతిషా బోధన...
జీవితంలో సత్యం అంటే ఏమిటో అన్వేషిస్తు న్నారొసత్యం అనేది ఎక్కడో దూరంగా ఉండే విషయం కాదు, అది ఇక్కడే , ఇప్పుడే అందుబాటులో ఉంది.. సముద్రంలో ఉండే ఒక చేపను సముద్రం ఆవరించుకుని ఉన్నట్లు గానే, సత్యం మన చుట్టు ఆవరించుకుని ఉందిసముద్రంలో ఉండే చేపకు సముద్రం గురించిన ఎరుక ఎప్పటికి ఉండకపోవచ్చు . సముద్రం గురించి తెలిసిన వెంటనే చేపకు ఆత్మ సాక్షాత్కారము కలుగుతుంది. దేన్ని గురించి తెలుసుకోవాలన్నకూడా ఆ వస్తు వుకు, దానిని చూసేవారికి మధ్యన కనీసం కొంత దూరం ఉండాలి. అప్పుడే కనిపించే దానిని గురించిన జ్ఞానం చూసేవారికి కలుగుతుంది. సముద్రంలోనే అంతర్భాగంగా ఉన్న చేపకు అలా సముద్రాన్ని గురించిన ఎరుక ఏనాటికి కలుగకపోవచ్చు.
సత్యం పరిస్థితి ఇదే సత్యమే దేవుడు. దేవుడి పరిస్థితి కూడా ఇదేఅతను మనకు అతి సమీపంలో, మనల్ని పర్యవేక్షించి ఉన్నాడు. సత్యం, దేవుడు సమీపంలో ఉందనడం కూడా సరికాదు. అది మీరే కనుక. సత్యం, దేవుడు మీరై ఉండి మీలోపల, బయట కూడా పర్యవేక్షించి ఉన్నాడు.
సత్యమే ఉంది అనేది మొదటి సత్యం.

సత్యం, దేవుడ్ని దర్శించకుండా ఉంచే అతి పెద్ద ప్రతిబంధకం మనస్సే. మిమ్మల్ని మాయాతెరలాగ చుట్టు ముట్టి భౌతిక ప్రపంచ అందాలకు మిమ్మల్ని పరవశ్యులను చేస్తు ంది
ఆ మనస్సు మాయలో లీనమైపోయి సత్యాన్ని మర్చిపోతున్నారు. నిరంతరం కలలు గనేది, కల్పనలు, ఆశలు, ఆశయాలు, కోరికలే ఆలోచించేదే మనస్సు. నిజానికి లేనిదల్లా మనస్సే కాబట్టి దేవుడ్ని తెలుసుకోనివ్వకుండా ప్రతిబంధకం అంతా మనస్సే

బోధిచిత్తం లేదా బుద్ధ చైతన్యం అంటే మనస్సును ఖాళీగా ఉంచడం. అంటే ఆలోచనలు ఏమిలేని మనస్సు అని అర్థం. అన్ని మతాల సారాంశం అంతా ఈ స్థితికోసమే ఈ స్థితి సాధించడమే దేవుడ్ని తెలుసుకునే మహాద్వారం.
నాలుగవ సత్యం : సంభవించేవన్ని కలలే అనుకోండి.
సంభవించడం అంటే కనిపించేవన్ని, అనుభవంలోకి వచ్చేవి, ప్రపంచంలోని సర్వస్వం కూడా కలలవంటివే అనుకోండి. మనోస్వప్నాలు మానసికంగా ఉండే రూపాలు, ఆధ్యాత్మిక అనుభవాలు అన్ని కూడా కలలే

అనుకోండి. ఎందుకంటే చూడబడేవాడిగా ఉన్నంత కాలం కలలే అని తలపోయండి. నిరంతరం చూసేదంతా కలే అనే చింతనతోని మీరున్నప్పుడు మీకు హఠాత్తు గా ఒక సత్యం అనుభూతమవుతుందిచూసే దృశ్యమంతా కలే ఐతే చూడబడే వాడు కూడా కలే అవ్వాలి తప్ప నిజం కాదుగదా? అలాగే సాధన చేస్తూ పోండి ....కనపడేదంతా కలే అనే విచారణతో మీరు ఉండగా మీరేదో ఒక రోజు రాత్రి కలకంటున్నప్పుడు ఆ కల కూడ కలేనన్న ఎరుక కల్గు తుంది
అతి సులువుగా చెప్పాలంటే మీరేరోజైతే కలలో కలగంటూ అది కలే అనే స్పృహకలగుతుందో మొదటి సారి మీరు జీవితంలోని అతి పెద్ద కలనుండి బయటపడి ప్రజ్ఞావెలుగులోకి వస్తా రు(కల చివర్లో అది కల అని గుర్తుకు వచ్చి మెలుకువ రావడం కాదు. కల గంటున్నంత సమయం కూడా అది కల అనే స్పృహలో ఉండగలిగే స్థితి ఆ స్థితి వచ్చిన రోజు ఇకపై చూసేవాడుచూడబడేవాడుగా మీరుండరు. అదిభావాతీత ప్రజ్ఞా స్థితి

మీరు కొత్తగా సంపాదించుకున్న ఆ భావాతీత ప్రజ్ఞా స్థితితో ఎరుక స్వభావాన్ని పరిశీలించడిమీకు ఒక సత్యం అర్థమవుతుంది. అసలు మీరు జన్మించనే లేదని, చావు రానేరాదని.
జనన మరణాలు లేని ఆత్మ చైతన్యం అది. మనస్సు చివరి ప్రయత్నంగా చేసే మాయాజాలంలో పడిపోకుండా మసన్సు సూచించే పరిష్కారాలను సైతం వదిలిపెట్టండి. చివరకు ప్రజ్ఞా స్థితిలో స్థితం కండి

Posted by అడపా రవిందర్ at 9:34 ఉ 0 comments Links to this post
Labels: భోధి సత్వుడు అతిషా బోధనలు

కొత్త పోస్ట్‌లు హోమ్ పాత పోస్ట్‌లు

దీనికి సబ్‌స్క్రయిబ్ చెయ్యి: పోస్ట్‌లు (Atom)





paypal donations

Donate

ఆత్మ లోకం

I helps you

మీ వ్యక్తిగత జాతక ప్రశ్నలు దయచేసి అడుగవద్దు

ఏలినాటి శని

Heart Surgery

సూక్ష్మశరీర ప్రయాణం

బ్లాగ్ వరుస

- ► 2011 (1)
- ► 2010 (3)
- ▼ 2009 (35)
  - ► April (5)
  - ▼ March (30)
    - మీకు జ్యోతిష్యం ఎందుకు?
    - దేవుడు ఎక్కడ ఉన్నాడు?ఎలా ఉంటాడు?
    - మానవుని జన్మ రహస్యం ... హాఫ్ కప్ ప్రిన్సిపుల్
    - మీరు మీన లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి ఫలితాల కో...
    - మీరు కుంభ లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి ఫలితాల క...
    - మీరు మకర లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి ఫలితాల కో...
    - మీరు వృశ్చిక లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి ఫలితా...
    - మీరు మేష లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి

ఆత్మ జ్ఞానం కోసం అన్వేషించేవారికి చివరి మజిలి

అంశాల వారిగా

- జ్యోతిష్యం-మీ లగ్న ఫలితాలు (మాష్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య సంగ్రహితం) (12)
- జ్యోతిష్యం-రాశులు:(మాష్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య సంగ్రహితం) (12)
- లౌట్ సాంగ్ రాంపా బోధనలు (3)
- బోధి సత్వుడు అతిషా బోధనలు (2)
- మాష్టర్ సి.వి.వి. బోధనలు (2)
- మాష్టర్ రామ్తా భోధనలు (1)
- మీకు జ్యోతిష్యం ఎందుకు? (1)
- మీరెవరు? మీ జీవితానికి అర్ధం పరమార్ధం తెలుసుకోవాలని ఉందా? (1)
- రమణ మహర్షి బోధనలు (1)

మాష్టర్ రామ్తా భోధనలు లేబుల్‌తో క్రొత్త పోస్ట్‌లను చూపుతోంది. పాత పోస్ట్‌లను చూపించు

31 మార్చి 2009

దేవుడు ఎక్కడ ఉన్నాడు?ఎలా ఉంటాడు?

యుగ యుగాల నుంచి దేవుడ్ని తప్పొప్పులను విచారించి తీర్పులిచ్చే సృష్టిలో అత్యున్నత న్యాయమూర్తిగానే వర్ణిస్తూ వచ్చారు లేదంటే వరాలిచ్చే, శిక్షించే రూపంగానో ఊహించారు. అలాంటి దేవుడు మనుషుల మనసులోని ఊహల్లో నే పుడుతాడు తప్ప వాస్తవంలో దేవుడు అలా ఉండనే ఉండడు.

సృష్టి మొత్తం సర్వస్వం తానే అయిన ఒక మహా శక్తే దేవుడు ఈ గాలి, నీరు, ఆకాశం, అగ్ని, భూమి, సమస్త గ్రహాలు, నక్షత్రాలు, అంతా దేవుడే. పసివాళ్ళ కేరింతల్లో, ప్రేమికుల ఆలింగనంలో, అమ్మ ప్రేమలో, సమస్త జీవరాశుల్లో ,ఆ జీవరాశుల క్రియల్లో నూ దైవమే నిండి ఉంది. కనపడే గోచర, అగోచర సమస్త సృష్టి దేవుడు. దేవుడంటే ఎక్కడో ఉన్నత లోకంలో అందరిని చూస్తు మనుషుల పాప పుణ్యాలకు తీర్పునిచ్చేవాడు కాదు. దేవుడు పరిపూర్ణ ప్రేమ మూర్తి. దైవం మిమ్మల్ని శిక్షిస్తు ందని అనుకుంటున్నారా?మిమ్మల్ని శిక్షించడం అంటే దేవుడు తన్నుతాను శిక్షించుకున్నట్లే. ఎందుకంటే మీరు ఎవరో అదే దేవుడు కనుక. ఉన్నదున్నట్లు గా దైవం ఉంటుంది దేవుడికి ఉండడంగా మాత్రమే తెలుసు. ఆ దేవుడికి ఏ చెడు, మంచి కనిపించదు. అన్నిట్లో అయనకు ఆయన స్వయమే కనిపిస్తు ంది మనుష్యులు సృష్టిస్తు న్న దేవుడిలా ఉండక దైవం ఉనికి రూపంగా అనంతంగా శాశ్వతంగా కొనసాగుతుంటాడు. అసలు దేవుడు అనే లింగ భేద పద వాడకమే తప్పు. దైవం అనడం సరైనది. ఆ దైవమే మనుషులకు ప్రత్యేక వ్యక్తిత్వాన్ని, అహంకారాన్ని, స్వేచ్ఛను ప్రసాదించి వారు కోరుకున్నట్లు జీవించే అవకాశం ఇస్తు ంది దైవం అత్యున్నతంగా ప్రకాశించేది ''ఆలోచన'' లోనే .సృష్టి మొత్తం ఆలోచనలోనే పుట్టి ంది ఇప్పుడు ఉన్నదంతా ముందు ఆలోచనగా ఉన్నదే. ఇకపై ఉండబోయేది కూడా ఆలోచననుంచే సర్వస్వం

సృష్టి ంపబడుతుంది.దైవపు ప్రేమ శక్తే ఆలోచన. దైవం అత్యున్నతంగా ప్రకాశించే మరో స్థితి ''ఆనందం''. ఆనందమే దైవపు నిజ స్థితి ఆ ఆనంద అనుభూతికే సమస్త మానవాళి అర్హులు చాస్తు ంది.ఆ ఆనందం భౌతిక రూపంలో పొందడానికి నిరంతరం భౌతిక రూపంలో పోరాడుతున్నారు. ఆనంద నిజ స్థితి భౌతిక ఆకారం లేని నిర్గుణ స్థితి.అది భాహ్యంగా భౌతిక రూపంలో లభ్యమవుతున్న అది అశాశ్వతం. శాశ్వత ఆనందం మీ హృదయాంతరంలో వెదికితే దొరకుతుంది.

Posted by అడపా రవిందర్ at 10:11 ఉ 6 comments Links to this post

Labels: మాస్టర్ రామ్నా బోధనలు

కొత్త పోస్ట్‌లు హోమ్ పాత పోస్ట్‌లు

దీనికి సబ్‌స్క్రయిబ్ చెయ్యి: పోస్ట్‌లు (Atom)

Share Report Abuse Next Blog» Create Blog Sign In



ఆత్మ లోకం

I helps you
మీ వ్యక్తిగత జాతక ప్రశ్నలు దయచేసి అడుగవద్దు
ఏలినాటి శని
Heart Surgery
సూక్షశరీర ప్రయాణం

బ్లాగ్ వరుస

ఆత్మ జ్ఞానం కోసం అన్వేషించేవారికి చివరి మజిలి

అంశాల వారిగా

మాస్టర్ సి.వి.వి. భోధనలు లేబుల్‌తో క్రొత్త పోస్ట్‌లను చూపుతోంది. పాత పోస్ట్‌లను చూపించు

31 మార్చ్ 2009

మానవుని జన్మ రహస్యం ... హాఫ్ కప్ ప్రిన్సిపుల్

ఆదిలో వున్న ఫ్యూర్ మెమరి ట్రిక్ మెమరి అయి, ఆవరణ యేర్పడిన తరువాత క్రిందకు నెట్టి వేయబడుతుందినెట్టి వేయబడిన ట్రిక్ మెమరి నిర్మాణ స్థితికి వచ్చిఅక్కడి నుండి ఖగోళ చక్రంలోని మీనరాశికి చేరి, మీనము నుండి , కుంభముకు, మకరముకు, ధనస్సుకు, వృషభమునకు, మేషమునకు పైనుంచి రాశి యొక్క మొదటి డిగ్రి నుండి భూమిపై మొదటి డిగ్రికి వస్తు న్నదిమీనము నుండి మేషము వరకు 360 డిగ్రిలు కాగా ఒక్కక్క ఒక్కొక్క రాశికి30 డిగ్రీలు ఏర్పడుతున్నవి. ప్రతి రాశిలో ఉన్న 360 డిగ్రీలకు 360 జన్మలు ఉంటాయి. 300 నాడి అంశలు కాగా మిగిలిన 60 బ్రీతింగ్ ప్రిన్స్ పిల్స్ గా పనిచేయుచున్నవి. 300 నాడి అంశలు కాగా మిగిలిన 60 బ్రీతింగ్ ప్రిన్సిపుల్ గా పనిచేయుచున్నవి. రాశిలోని ప్రతి భాగము గ్రంధియై జన్మను ఇస్తు ంధిశుక్ల , శ్రోణిత సంయోగము వలన సృష్టి జరుగుచున్నదిఇది ఆదిలోని బ్రహ్మ, శక్తుల కలయికలాగానే జరుగుచున్నది. జన్మకు వచ్చు ప్రతి పరమాణు స్వరూపమున ఉన్న జీవి రెండుగా మారి ఈ జన్మల క్రమంను పూర్తిచేసి తిరిగి ఒక్కటై నక్షత్రరూపమున వుండడం జరుగుతుంది ఇదే హాఫ్ కప్ ప్రిన్సిఫుల్. జన్మకు వచ్చే జీవి పూర్ణ ప్రజ్ఞను కాక రాశి ప్రజ్ఞను మాత్రమే పొందుతున్నది. దీనినే చీఫ్ ఇంటిలిజెన్స్ అంటారు. దీని కార్యకలాప పథకాన్ని ''చీఫ్ లైన్'' అంటారు. ఇది గ్రహాలు, నక్షత్రాలు, రాశుల వలన ఏర్పడుతుంది. ఈ విధానమును నడిపించు వారిని అగ్నిషత్ పత్యాస్, బర్హిషత్ పిత్యాస్ అంటారు. ఒకరు శరీరంను, శరీర లక్షణాలను రెండవ వారు అహమును, గుణములను ఇస్తు న్నారుఇది సృష్టి మానవ విధానము. దీనికి లోబడే మానవ జన్మలు ఏర్పడుతున్నాయి. ఈ పరిణామ విధానము విధానము చాల బలమైనది. దీనికి లోబడియే మానవ

జన్మలు యేర్పడుచున్నవి. ఇప్పటి మానవ విజ్ఞానానికి ఈ పరిణామ విధానమే కారణం ఇది సమిష్టిలో జరుగును. జన్మ పరంపర మేషము నుండి మీనము వరకు జన్మలు పొందిన వారు ధృవకళ, లేక ధాతు కళ అనే స్థితిని పొందుతున్నారుజీవాత్మ మానవుడిగా సృష్టిలోకి రావడానికి పూర్వం గ్యాసియస్ ఫామ్ లో ఉంటుంది. అది ఎవరికి పుట్టా లో ఏర్పాటు అయిన తరువాత ఆ తండ్రి వద్దకు చేరితండ్రి శరీరంలో శుక్లబిందు నిర్మాణం పూర్తి చేసుకుని తల్లివద్దకు చేరుకుంటుంది. తల్లి గర్భంలో పిండోత్పత్తి జరిగిన తరువాత శిశురూపము దాల్చి , తల్లి గర్భమునుండి బయటకు వచ్చిన తరువాత ప్రథమ శ్వాస ద్వార శిశువులోకి చోరబడి , ఆ శిశువు హృదయ స్థానమున నిలిచి, శిశువు యొక్క వెన్నెముక కింద కుండలినిని నడిపిస్తు ంది ఈ కుండలిని కూడా ఆ దేహ నిర్మాణం అనుసరించే పనిచేస్తు ంది ఈథరిక్ అనేది సూక్ష, భౌతిక (ఆస్ట్రల్, ఫిజికల్) శరీరముల మధ్య సంధానకర్తగా ఏర్పడి పనిచేస్తు న్నదిజీవి ఈథరిక్ ను వదిలిన తరువాతనే రాశిచక్రములో ఉన్న ''క్విల్ '' నుండి పునర్జన్మ యొక్క రూప, నిర్మాణాలు పొందుతున్నది.

Posted by అడపా రవిందర్ at 9:19 ఉ 0 comments Links to this post

Labels: మాష్టర్ సి.వి.వి. భోధనలు

25 మార్చి 2009

ఈ సృష్టి నిర్మాణం ఎలా జరిగింది?



మాష్టర్ సి.వి.వి. భ్రిక్త రహిత తారక రాజయోగం

ఆది బ్రహ్మ తత్వంలో ఘనీభవించిన శీతలత్వం ఉంది. దానిలోనే సర్వ పూర్ణతత్వములు గుప్తంగా ఉండును. వాటినే ''హిడ్డెన్స్'' అనవచ్చును. ఈ హిడ్డెన్ లోఏర్పడ్డ ఒక స్థితిని ''హింట్'' అనగా ఒక సూచన. ఈ హిడెన్స్ ఎక్కడి నుండి పనిచేస్తు న్నదో దానిని ''పిట్యూటరి'' అన్నారు. ఈ పిట్యుటరి అనేది బ్రహ్మాండముల సృష్టి జరుగుతున్న స్థలం లేదా బ్రహ్మీ స్థితి ఈ సృష్టి యావత్తు బిందువులో ప్రారంభమూ నిలిచినది. ప్రతి అండములో ఆకాశము కలదు. ఆకాశము అంటే స్పేస్. అది సంకోచ వ్యాకోచముల వలన కలుగుతుంది. అతి చిన్నదైన స్థితిలో అది శ్వాస్, పూర్ణ విస్తరణ తరువాత అదే బ్రహ్మాండములక విరాటు రూపము అగుచున్నది. ఈ సంకోచ , వ్యాకోచముల వలన శ్వాస ఏర్పడుతుంది. ఆదితత్వం నుండి ఈ శ్వాస లోకాలోకాలకు బహిర్గతమైనప్పడు నిశ్వాసము అవుతుంది. ఉచ్చాస్వము ద్వార అంతర్గతమైనప్పడు గుప్తం అవుతుంది. ఈ ఉచ్చ్వాస్వ , నిశ్వాసములో ఉన్నదే ప్రాణము. ఇదియే సృష్టికి ఆధారము. అనంత ప్రాణము విస్తరించి బహిర్గతమై లోకాలోకములను సృష్టిస్తు ంది ఈ ప్రాణమునకు మూల స్థానము ఆది బ్రహ్మ తత్త్వమే

ఆ బ్రహ్మతత్త్వమే అనేక లోకాల నిండా అనేక రూపాల్లో , దేహాల్లో పనిచేయుచున్నది మాష్టరు గారు మొదట చేసిన ప్రయోగాల్లో ప్రయత్నించి సపలమైంది ఈ ప్రాణ విషయంలోనే

ఒక చతుర్ముఖ బ్రహ్మ సంకల్పం వలన ఈ సృష్టి యేర్పడింది ఈ సృష్టి గ్రహాలునక్షత్రాలు, పితృదేవ మరియు దేవ వర్గాలపైన అదారపడి ఉంది. వీరిలో వేటికి పరిపూర్ణత్వం లేనందువలన ఈ సృష్టికి పరిపూర్ణత రాలేదు. ఈ చతర్ముఖ బ్రహ్మకూడ మహా పకృతిలోని భాగమే. మార్పు అనేదే లయము. మార్పు అనేదే పునః సృష్టి. మార్పు అనేదే లోకాలోకాలకు, కాల ప్రమాణమునకు కారణం. ఆది స్థితిలో ఉన్న పూర్ణత్త్వం మనకు సంక్రమించడంలేదు ఈ సృష్టికి మూలమైన కేంద్రస్థానం ఆదిశక్తిని అది బ్రహ్మకాదు. ఆదిశక్తికి మూలం ఆదిబ్రహ్మ తత్వం. సృష్టిలో పూర్ణత్వం రావాలంటే ఆదిశక్తి(పకృతి) నుండి కాక

ఆది బ్రహ్మతత్త్వం(పురుష)కు మూల కేంద్రం మారాలి.

సృష్టి ఏర్పాటు: 1)ఇక్కల్డ్ -పరమ శీతలమైన ఘన స్థితి(2) అక్కల్డ్ -వేడి-దీంతో శీతల ఘన స్థితి నుండి ద్రవరూపంలోకి మారుతుంది (3) గ్యాస్ ఏయిర్ -అలా ద్రవమైంది వాయురూపంలో నిలుస్తు ంది(4) స్పిరిట్ -అనంత వాయుతత్వం నుండి ఖండికలై, త్రుంపులై ఒక పరిమిత విస్తీర్ణం కల్గిన స్పిరిట్ అవుతుంది.

(5) బిందు(స్పిరిట్ సంకోచ స్థితిలో బిందువు అవుతుంది(6) అణువు -ఈ బిందువు ఘనిభవించి ఆరవ స్థితి అగు అణువు అగుచున్నది(7) పరమాణువు - ఈ అణువు బద్దలై ఏడవ స్థిత ఐన అనేక పరమాణువులు అగుచున్నది. (8) జీవ- ఈ పరమాణువులు ఇంకా సూక్షములై ప్రాణస్థితిని పొంది ఎనిమిదవ స్థితి అగు జీవులు అగుచున్నవి

ఆది బ్రహ్మ స్థితినుండి బయలుదేరింది ఆది ప్రకృతిస్థితిలోకి రావడం ప్రథమ సృష్టిది వరుసగా 1)ప్రవేశ , 2) వ్యాపక 3) గతి 4) కిరణ 5) ఆరోగ్య 6) భ్రిక్త 7) రహిత అను ఏడు స్థితుల్లో జరిగిందిసృష్టి ఒకసారిగా

పలితాల కో...
మీరు కన్యా లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల ...
మీరు సింహ లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల క...
మీరు కర్కాటక లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితా...
మీరు ధనస్సు లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల...
మీరు మిధున లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల ...
మీరు వృషభలగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల కో...
మీరు మేష లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల కో...
జ్యోతిష్యం, కర్మసిద్ధాంతం, మీరెవరు?జీవితానికి అర్థం?...
మీన రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
కుంభ రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ...
మకర రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
ధనస్సు రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pd...
వృశ్చిక రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని p...
తులరాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫా...
కన్యరాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
సింహ రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ...
కర్కాటక రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని p...
మిధున రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf...
వృషభ రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
మేష రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
ఈ సృష్టి నిర్మాణం ఎలా జరిగింది?
శ్రీ రమణ మహర్షి భోధన .... (నేనెవరు మీద ధ్యాసపెట్ట...

ఏర్పడలేదు. ఈ అనంత తత్త్వంను ఒక అనంతమైన స్పేస్ గా తీసుకుంట అటువంటి అనంతములు ఆదిలో అనంతంగా కలవు. ఈ చర్య కాల ప్రమాణికానికి అందేది కాదు. కాలము అనేది స్థలం తోనే ఎర్పడ్డది. అంటే స్పేస్, టైమ్ రెండు ఒకేసారి ఏర్పడ్డవి. ఆది బ్రహ్మ తత్త్వం నుండి సగుణ బ్రహ్మతత్వానికి (భౌతిక ప్రపంచం) వచ్చులోపల ఒక ఖాళి ఏర్పడి ఈ సృష్టి కి ఆ ఆదికి మద్యన ఒక అడ్డం లేదా ఒక కందకంగా యేర్పడింది. దీనినే నిర్గుణము అన్నారు. ఈ సృష్టి లో ఏది కూడ నిర్గుణమును దాటిలేదు. అందుకే ఆదినుండి వచ్చిన మాష్టరు గారు ఆది బ్రహ్మతత్త్వంలో ఒక కేంద్రంను నిర్మించి అక్కడి నుండి నిర్గుణ తత్త్వంకు ఒక వంతెనను నిర్మించినారు.

మనం చూస్తు న్న గ్రహములునక్షత్రాలు, అన్ని ఒక అండములో వున్నవి. ప్రతి అండములో కూడ ఒక చతురస్రము కలదు. వ్యాసంకు పైన ఒక త్రిభుజము, కింద ఒక త్రిభుజము కలిసి చతురస్రము అవుతుంది. పైనుంచి కింది వరకు 14 లెవల్స్ ఏర్పడగా క్రింద ఉన్న ఏడులోకములలో 6వదగు బుద్ధి క్ లెవల్ నుండి ఈ సృష్టి జరుగుచున్నదిదీన్నంతా ఒక వృత్తంలో అమరిస్తే మనకు కొంత అవగాహన ఏర్పడుతుంది. పైనుండి కిందివరకు ఇటువంటి వృత్తములు 100 వరకు ఉన్నాయి. ప్రతి వృత్తంలో చతురస్రంల కలదు. దీనినే విరాట్ అంటారు. ప్రస్తు త సృష్టి అంతా ఒక మహావిశ్వంలో 6వ విరాట్ లో బుద్ధి క్ లెవల్ లో జరుగుచున్నదిప్రస్థు త సృష్టి కి మూలము ప్రణవముఅనగా ‘‘ఓం’’. ఈ బుద్ధి క్ లెవల్ లోని విరాటులన్నింటిలో సృష్టి పూర్తయినచో బుద్ధి క్ లెవల్ పూర్తి అవుతుందిఆతరువాత మెంటల్ లెవల్లో సృష్టి ప్రారంభం అవుతుందిఇటువంటి మహా విశ్వములు ఇప్పటికి 84 జరిగినవి. ఈ 84 మహా విశ్వముల అధిపతులను బ్రహ్మలు అనవచ్చును. ఇపుడు వారందరు వారికై ఏర్పరిచిన స్థా నాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఇలాగే ఈ మహా విశ్వములన్ని కుండలినీలుగా కూడా చెప్పబడ్డా యిప్రస్తు త సృష్టి నాల్గవదిదీనికి పూర్వం ధాతు, వృక్ష, జంతు వర్గములు ఏర్పడినవి. ప్రతి పరమాణువుకు ప్రథమ దశ ఒక బిందువు అని అనుకొంటె దానికి కేంద్రము , పరిధి రెండు వుండును. ఈ బిందువును నిలువుగను , అడ్డంగాను విభజిస్తే అది నాలగు భాగములగుచున్నది. మొదటి భాగము యొక్క ప్రథమ స్థి తిలో ఏం ఉండదుకాని అది కూడ ఒక సూక్ష్మ బిందు స్థి తియేబిందువు వెంట బిందువు పరిదిరేఖలో పయనించిన తిరిగి ప్రథమస్థి తికి చేరదు. ఎందుకంటే బిందువు దానికి వృత్తా కారము ఇచ్చిఉన్నదిఆ ప్రథమ బిందువును లేక పాయింటును ఆ పరిధిలేని చివరి పాయింటును తాకుచూ వోవునే కాని దానిలోనికి జోరబడలేదు. కనుక అక్కడ్నుండి ఆ చివరి బిందువు టాన్జెంటుగా పైకివోవునే కాని ఈ పాయింటునుగానిదాని కేంద్రమునుగాని చేరలేదు. ఆ రెండు పాయింట్లు కలిసిన చోట మనము సత్యం అనే దానికి వూహించిన, ఆ సత్యము టాన్ జెంట్ గా వోయి మోషన్ అనగా చలనమును యేర్పురుచునుగాని మరోరకంగా కాదు. ఆ పాయింటు దగ్గర యేర్పడిన చలనమును ట్రూత్ మోషన్ అందురు. ఈ చలనము ఈథరులో జరుగుచున్నది. ఇది ఈథర్ ను చీల్చుకునిల్లైనుగావోతుంది. వోను వోను ఈ చలనములో సత్యం తగ్గివోయి మాయగా మారతున్నది. అందుకే ఆది బ్రహ్మతత్త్వంనుండి విడిపడిందేది తిరిగి ఆ స్థా నము చేరలేదు. ప్రకృతిలో భాగముగనే వుండివోయింది.

Posted by అడపా రవిందర్ at 2:22 సా 1 comments Links to this post

Labels: మాష్టర్ సి.వి.వి. భోధనలు

కొత్త పోస్ట్‌లు హోమ్ పాత పోస్ట్‌లు

దీనికి సబ్‌స్క్రయిబ్ చెయ్యి: పోస్ట్‌లు (Atom)



paypal donations

ఆత్మ లోకం

I helps you
మీ వ్యక్తిగత జాతక ప్రశ్నలు దయచేసి అడుగవద్దు
ఏలినాటి శని
Heart Surgery
సూక్షశరీర ప్రయాణం


బ్లాగ్ వరుస

ఆత్మ జ్ఞానం కోసం అన్వేషించేవారికి చివరి మజిలి

ఆంశాల వారిగా

24 మార్చ్ 2009

శ్రీ రమణ మహర్షి భోధన.... (నేనెవరు మీద ధ్యాసపెట్టి నీవెవరో తెలుసుకో ..సమస్తం తెలుస్తుంది)



నిత్యజీవితంలో మనుష్యలు నిరంతరం ఏవో కొన్ని ప్లాన్లు వేస్తూనే ఉంటారువాస్తవానికి భగవంతుడు ఒక ప్లాను ప్రకారమే ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడుమనుషులు నిరంతరం ప్లాన్లు వేయడం రైలులో ప్రయాణించే
ప్రయాణికుడు తన లగేజిని నెత్తిన పెట్టకుని మోయడంలాంటిది. మనుష్యలు ప్లాన్లు వేయడం మాని భగవంతుడికి పరిపూర్ణ శరాణగతి చెందడమే ఉత్తమమైన ప్లాను నీవు పరిపూర్ణ శరణాగతి చెందిన నాడు నీకు
ఏది మంచిదో భగవంతుడికి సరిగ్గా తెలుసు. మీరే బాధ్యతలు పెట్టుకోకండ. అఖిలాండ కోటిని కనిపెట్టే

భగవంతుడు పరిపూర్ణ శరణు చెందిన మిమ్మల్ని మర్చిపోతాడా?కష్టా లు తొలిగిపోవాడానికి రోజులా ,సంవత్సరాల,జన్మలా అని మాత్రం ఎదురుచూడవద్దు.భగవంతుడు మిమ్మల్ని చూడడం అంటే ధనికునిగా చేయడంగా మీరు ఆలోచిస్తు న్నట్లయితే మీలో అహంకారం ఇంకా బుసలు కొడుతున్నదనే అర్థం.

భగవంతడు ప్రతి ఒక్కరిని కనిపెడుతూనే ఉన్నాడు.నీకేది అవసరమో అది ఆయన ఇస్తూ నే ఉంటాడు శరణాగతి రెండింటిమీద ఆదారపడిఉంటుంది.ఒకటి మీరు చేసే ప్రయత్నం,రెండు ఈశ్వరానుగ్రహం ''నేను'' అనేది ఒక మహా మంత్రం.ఇది ఓంకారం కన్నా శక్తివంతమైనది.ఇది భగవంతుని మొదటి నామం. ఈ నామం ద్వార ''నేనెవరు''మీద ధ్యాసపెట్టి ధ్యానం చేయండిధ్యానం చేయడం మీ స్వప్రయత్నం,

''మీరెవరో ''తెలియడం ఈశ్వరనుగ్రహం మీకు ఆత్మన్వేషణకు బుద్ధి కలుగడమే,ఈశ్వరనుగ్రహానికి బండ గుర్తు.ఇది మీ హృదయంలో ప్రకాశిస్తు మిమ్మల్నిలోపలికి గుంజుతుంది మీరు చేయాల్సిన ప్రయిత్నం అంతా నేనెవరు అంటూ విచారించడమే,ధ్యానం చేయడమే.మనం భగవంతున్ని స్మరించాం అంటే అది భగవంతుని అనుగ్రహం అనుగ్రహం అనేది భగవంతుడికి ఒక గుణం కాదు అనుగ్రహమే భగవంతుడు.ఆయన అందరిని ఒక కంట కనిపెడుతూనే ఉంటాడు.పక్షి తన రెక్కలతో గుడ్డు ను రక్షించినట్లు గాతల్లి పాలు తాగే పాపాయిని కంటికి రెప్పలా చూసుకున్నట్లు గాఅయన రక్షిస్తూ నే ఉంటాడుమీ పాపాయిని మీరెంత శ్రద్ధగా చూసుకుంటున్నారో ఆపాపాయికి తెలియకపోవచ్చుఅలాగే మీరు..అయితే ఈ సత్యాన్ని హృదయపూర్వకంగా నమ్మాలి.నమ్మడం అంటే భక్తితో ఉండడం కాదు.భక్తికి శరణాగతికి మూలంలోనే తేడా ఉంది.భక్తిలో ''నేను,నీవు''అనే ద్వైత్వంతో కూడిన తేడా ఉంది.శరణాగతిలో ద్వైత్వం లేదు.అంటే మాటవరుసకు నోటితోనో,మనసులోనే ''ఈశ్వరా...నా భారమంతా ఇకపై నీదే''అంటే చాలదు.సుఖ దుఃఖాలు,చివరకు ''నేను''కూడ మాయమవ్వాలి.భగవంతుడు తప్పతానులేడు.ఇట్లా అహం చనిపోయినప్పుడే పూర్ణ శరణాగతి సాధ్యం.భగవంతుడున్నాడని,ఆయన నీకు సర్వస్వము చేసి పెడుతాడని గట్టిగా నమ్మినపుడే మీరు పరిపూర్ణ శరాణగతి చెందగలరు.మీకు అటువంటి నిశ్చలమైన నమ్మకంలేకుంటే భగవంతుణ్ణి అతని దారికి అతన్ని వదిలేసి నీవెవరివో తెలుసుకోవడానికి ప్రయత్నించడండి.శరణాగతి మార్గం లేదా ''నేనెవరు''విచారణ ద్వార సమస్త శక్తిని అక్కడ కేంద్రీకరించి, ''నేను''ను తెలుసుకోవడమే జ్ఞాన మార్గం.విచారణ,శరాణగతి ఒకే పలితాన్ని ఇస్తా యి ఇక్కడ రమణుల ఉద్దే శ్యం బయట లోకంలో కోట్లా ది మంది అసలు ఎందుకు పుట్టా రోపెరిగారో తెలియకుండానే మరణిస్తు న్నారు ఈ శరీరం ఈ జన్మలో నిలబడి ఉండగానే మీరెవరో తెలసుకోవడమే ఏకైక జీవిత లక్ష్యంగా పెట్టకోండి.ఈ శరీరం, ఈ జన్మ గతి తప్పిందా మళ్ళీ మరణం,ఏక కణజీవి నుండి బహుకణ జీవిగా రూపాంతరం,నవమాసాలు మరొక తల్లి గర్భంలో పెరిగి పెద్దయి,జన్మతీసుకుని మళ్ళీ జీవితంలో ఒక దశ వచ్చినప్పడు ఈ జీవితం అంటే ఏమిటి,నేనెవరు అనే చింతన మొదలు పెడుతారా?ఎంత బహుదీర్ఘ ప్రయాణం?

రాజకీయవేత్తలు,అధికారులు,ధనవంతులు బాహ్య ప్రపంచంలో భౌతికంగా ఎంతో సాధించవచ్చు. వారెవ్వరో తెలుసుకోకుండానే వారి జీవితాలు ముగిసిపోతుంటాయి.

కర్త జీవుల ప్రారబ్దా నుసారం వారిని ఆడించును జరుగబోయేది ఎవరెంత అడ్డు పడిన జరుగును.జరుగబోనిది ఎవరెంత ప్రయత్నించిన జరగును.''ఒక పనిచేస్తా ను లేదా చెయ్యను'' అని ముందే నిర్ణయించుకోవడం మంచిదికాదు.మీరు పనిచేయవలసిన విధిలేకపోతే మీరు పనికై ప్రయత్నించిన లబించదు.పనిచేయవలసిన విధి ఉంటే కాదని తప్పించుకోవాలని ప్రయత్నించిన నీకై వెంటాడి వేటాడి బలవంతంగా చేయిస్తు ందికనుక ఏదేని ఒక పనిచేయడానికి ఛేయకుండా ఉండడానికి సంసిద్ధు డుగా ఉండండిప్రతి వారు ఒక పనిచేయడానికే ఈ భూమి మీదకు వచ్చారు.మీరు ఇష్టపడ్డా పడకపోయినా మీకు విధించబడిన పనిని ,భగవంతుడు మీ చేత బలవంతంగా చేయించి తీరుతాడు. కర్మయోగ రహస్యం తాను కర్తను కాదని తెలుసుకోవడమే

ధ్యానం అంటే ఏమిటి?మనల్ని నిరంతరం వెంటాడే శతకోటి అలోచనల ధ్రుష్టి మరల్చి ఒక్క ఆలోచనపైనే ధ్రుష్టి పెట్టడమే ధ్యానంఇలా అభ్యాసం చేయగా చేయగా మనస్సుకు శక్తి కలుగుతుంది.రమణ మహర్షి చెప్పే ధ్యానంలో ప్రత్యేకత ఏమంటే ధ్యానించే వాడినే ధ్యానించాలి.అంటే ధ్యానించేవాడు,ఎవరికి వారే అయిన''నేను'' కనుక, ఆ ''నేను''ను పట్టకోవాలి.ఆ నేను ఎక్కడుందో ఆమూలాన్ని పట్టు కోవాలి ఆత్మ విచారణకు సాంప్రదాయకంగా అనేక మార్గాలు ఉన్నాయి. ఈ విచారణలో ఆత్మను, అనాత్మను గురించి విచారించడం జరుగుతుంది.ఈ సాంప్రదాయమార్గాలకు మనసు ఒక పరికరం.అసలు దోషి అయిన ''నేను'' ఈ విచారణలో భద్రంగా ఉండి ఎటు తేలదు..రమణులు చెప్పిన విచారణ అయిన ''నేనెవరు''ఇందుకు పూర్తిగా విభిన్నమైనది ''నేనెవరు''అని తనను తాను వేసుకునే సూటి ప్రశ్న సకల దోషాలకు మూలమైన ''నేను''పైనే గురిపెడుతుంది.ఇక్కడ ఇక ''నేను'' తప్పించుకోవడానికి వీలులేదు.అంటే ''నేనెవరు''అనే సూటి ప్రశ్న నేను పైనే నిలబడుతుంది.దాంతో ఇక్కడ అసలు దోషి ''నేను''దొరికిపోతాడు.

''నేనెవరు'' అనే విచారణతో మనస్సు అణుగుతుంది. ఈ ''నేను'' అనే ఆలోచన మనసులో విచారించే ఇతర ఆలోచనల అన్నింటిని అణగదొక్కి చివరకు మనసే తన ఉనికిని కూడా కోల్పోయి అణిగిపోతుంది.''నేను'' అనే ఆలోచన అన్ని ఆలోచనలను నశింపచేసి,తాను నశించును.

పలితాల కో...
మీరు కన్యా లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల ...
మీరు సింహ లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల క...
మీరు కర్కాటక లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితా...
మీరు ధనస్సు లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల...
మీరు మిధున లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల ...
మీరు వృషభలగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల కో...
మీరు మేష లగ్నంలో జన్మించినట్లయితే పూర్తి పలితాల కో...
జ్యోతిష్యం,కర్మసిద్ధాంతం,మీరెవరు?జీవితానికి అర్థం?...
మీన రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
కుంభ రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ...
మకర రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
ధనస్సు రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pd...
వృశ్చిక రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని p...
తులరాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫా...
కన్యరాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
సింహ రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ...
కర్కాటక రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని p...
మిధున రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf...
వృషభ రాశిలో జన్మించిన వారి జాతకం.మీరు దీన్ని pdf ఫ...
మేష రాశిలో జన్మించిన వారి జాతకం. మీరు దీన్ని pdf ఫ...
ఈ సృష్టి నిర్మాణం ఎలా జరిగింది?
శ్రీ రమణ మహర్షి భోధన .... (నేనెవరు మీద ధ్యాసపెట్ట...

''నిజమైన నేను''ఆది అంతంలేని అనంతసాగరం లాంటిది. ఈ అనంత సాగరంలో ''మాయా నేను'' నీటి బుడగలా ఏర్పడుతుంది. ఈ నీటి బుడగనే జీవుడు(మొదటి ఆలోచన)లేదా వ్యక్తిగత ఆత్మ అంటారు. నిజానికి ఈ బుడగకూడ నీరే, నీరులో బాగమే. ఇది బద్దలైనపుడు పూర్ణసాగరంలో కలిసిపోతుంది. ఈ జీవుడు
బుడగగా ఉన్నప్పుడు కూడ సాగరంలో ఒక భాగంగానే ఉన్నది. ఈ సరళ సత్యాన్ని విస్మరించి - ఎన్నో సిద్ధా ంతాలురూపుదిద్దు కున్నాయి
ఆత్మజ్ఞా న అన్వేషికి''నేను''ను విచారించడమే సూటి అయిన మార్గం. అన్నింటికి కారణమైన ''నేను''ను విచారించకుండా మనసు, బుద్ధి, ఇంద్రియాలు మొదలైన వాటి గురించి ఆలోచిస్తే లాబం లేదు.
''నేను'' పోయిందా ,''నేను''ను ఆదారం చేసుకుని బతుకుతున్న ఇవన్ని ఎగిరిపోతాయి.''నేను'' అనేది
మహా మంత్రం. ''నేను'' అనేది దేవుడి మొదటి పేరు. ఇది ''ఓం''కారం కన్నా మహా శక్తి వంతమైనది.
''నేను'' అనే ఆలోచన పుట్టి న తరువాతే క్షణం , క్షణం మారే వేలకొద్ది ఆలోచనలు పుడుతున్నాయి. ఇన్ని ఆలోచనలకు మూలమైన , ఇన్ని ఆలోచనలను ఆలోచిస్తు న్న ఈ''నేనెవరు'' ను
నిరంతరం ఆలోచిస్తే ఆ నిజమైన''నేను''అనుభవమవుతుంది.
నిద్రపోయే ముందు ,నిద్రనుండి మేల్కొన్నవెంటనే ''నేనెవరు''ను ప్రశ్నించుకోవాలి. ఈ రెండు సమాయాల్లో అఖండ విశుద్ధ ప్రజ్ఞ ఒక్క తృటి కాలం పాటు ఉంటుంది.ఇవి ధ్యానానికి ఉత్తమ సమాయాలు.
మనస్సు అప్పుడు పరిశుద్ధంగా ఉంటుంది.
ఇతర సాధనలలాగ ''నేనెవరు''అంటూ ధ్యానం చేయడం ఒక భావన మాత్రం కాదు. ప్రత్యక్ష అనుభవం నుండి సూటిగా ఆత్మకు ప్రయాణించడం.''నేను''అని మాట్లా డటం,ఆలోచించడం, వ్యవహరించడం అందరికి నిత్యం ఉండే అనుభవంలోకి వచ్చేదే. ఈ నేను అనేది సాక్షాత్తు ''ఆత్మ''నుండి నుండి పుట్టకు వస్తు ంది.నేనెవరు అని ధ్యానం చేయండం ఆత్మలోకానికి వెళ్ళే సూటి అయిన మార్గం.
జన్మతేథిని పుట్టని రోజు వేడుక జరుపుకోవడంలో పెద్ద విశేషం లేదు. శరీరం పుట్టి న రోజుని కాకుండా ''నేను''పుట్టి న ఆత్మజన్మస్థా నం తెలుసుకున్న రోజే నిజమైన పుట్టి న రోజు
నేను అనే మొదటి ఆలోచనపైనే పంచకోశాలతో కూడిన మూడు దేహాలు ఉన్నాయి. మొదటిది రక్త మాంసాలతో కనపడే స్థూ ల శరీరం.రెండవది ఈ స్థూ ల శరీరాన్ని ఆవరించుకుని తొడుగులా ఉండే సూక్ష్మశరీరం. మూడవది జీవికి జన్మలు ఏర్పడడానికి మూల బీజమైన కారణ శరీరం. ''నేను'' పుట్టు క స్థా నానికి చేరుకుంటే ఈ మూడు దేహాలుకూలిపోతాయి.
కోర్కెలను తీర్చుకోవడం ద్వార మనకు ఎన్నడు శాంతి లబించదు. ఒక కోరిక తీరిన తరువాత మరొక కోరిక ఇలా అనంతంగా వస్తూ నే ఉంటాయి.కోర్కెలను బలవంతంగా అణిచిపెట్టడం వలన ఎలాంటి ఉపయోగం లేదు. కోర్కెల్లో ఉన్న మూల స్వభావం వాటిని అణిచి పెట్టి న కొద్ది రెట్టించిన బలంతో విరుచుక పడుతాయి. కోర్కెలను అణిచి పెట్టడానికి ఒకే దారి ఉంది. ఇన్ని కోర్కెలు కోరుతున్నది ఎవరు, ఎవరికి అని ప్రశ్నించుకుంటే నేను, నాకు అనే సమాదానం వస్తు ంది అప్పుడు ఆ నేను పైన దృష్టి పెట్టి నేనెవరు తెలుసు
కోవడానికి ప్రయత్నించాలి. ఆ నేనెవరు తెలుసుకున్న రోజున అన్ని కోర్కెలు వాటంతట అవే నశించిపోవడమే
కాదు కోరుకోవడానికే ఏమి ఉండని ఉత్తమ స్థితికి చేరుకొంటారు
ప్రతి ఒక్కరు ప్రతి క్షణం కూడ నేను అనుభూతిలో ఉంటున్న కూడ , ఆ నేను బయటి ప్రపంచంతో వ్యవహరించడానికి బాహ్యాముఖంగా ఉండడంతో ప్రాపంచిక నేను మాత్రమే అనుభవంలోకి వస్తు ంది.అంతర్ముఖంగా తిరిగి లోని నేనును తెలుసుకోవడమే జ్ఞానోదయం.మనిషి జీవనానికి పరమావధి ఏమిటి? అజ్ఞానాన్ని జయించి తానెవరో తెలుసుకుని పూర్ణజ్ఞాని కావడమే మానవుని జీవితానికి ఏకైక పరమావది. తానెవరో తెలుసుకోనంత కాలం సముద్ర తరంగాల్లా జన్మలు వస్తూ పోతునే ఉంటాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కపర్చుకోవడం అంటే ఈ జన్మలో కనీసం ఈ స్పృహ ఉన్న జీవితాన్ని వ్యర్థం చేయకుండా
నేనెవరును తెలుసుకోవడానికి ప్రయత్నించామా జన్మ పరంపరలనుండి ఈజన్మలోనే విముక్తి లబిస్తు ంది
ఈ శరీరమే నీవా?నేను అనే ఆలోచన పుట్టి న తరువాతే శరీర స్పృహ అనుభవంలోకి వస్తు ంది.గాఢ నిద్రలో ఉన్నప్పుడు కూడా శరీరం స్పృహ లేకుండా కూడ నేను ఉంది. కాబట్టి మొదటిది నేను.రెండవదే శరీరం.
భగవంతుడికి శరణాగతి చెందడం ,నియమాలతో కూడిన శరణాగతి కాదు. మృత్యువు చుట్టు ముట్టినప్పుడు మృత్యువు పరిపూర్ణ శరణాగతి చెందినట్లు.ప్రథమ ఆలోచన ఐన నేను శాశ్వతంగా చనిపోయినపుడే మృత్యువు శాశ్వతంగా వదిలి వెళ్ళిపోతుంది. శాస్త్రా లను మితిమీరి చదవడం వలన లాభం లేదు. ఆత్మజ్ఞానానికి నేనెవరు అని విచారించాల్సిందేగాని,శాస్త్రా లను చదివి లాభంలేదు.
శరీరం జడం, ఆత్మ చైతన్యం. ఈ రెంటికి నడుమ నేను అంటు ఒక అహంకారం తలెత్తు తున్నది అహంకారం ఉన్నంతవరకు పురుష ప్రయత్నం ఉండవలసిందే. అహంకారం పడిపోగానే , కర్మలు సహజంగా

సాగిపోతుంటాయి. ఆత్మ తన శక్తి ద్వార ఈ అనంత మైన విశ్వాన్ని సృష్టించిందిఅయినప్పటికి ఆత్మ ఏమి
చేయనిదిగానే ఉంది. శ్రీకృష్ణు డు భగవద్గీ తలో స్పష్టంగా చెప్పాడు'నేను ఏమి చేయని
వాడినే. అయినప్పటికి అనంతమైన కర్మ నానుండి వెలువడుతుంది'' అని. ఈ అహంకార పూరిత
మిథ్యానేను పోగొట్టు కోవడం కోసం
ఏలాంటి కష్టపడనవసరం లేదు. ఈ మిథ్యానేను ఎక్కడినుండి పుడుతుందో ఆచోటును వెదకడానికి
నేనెవరు
అని విచారించడమే. ఆ తరువాత ఇక ఆత్మానుగ్రహమే పనిచేస్తు ందిఇక అక్కడ చేయాడానికి అసలు ఏ
ప్రయత్నం అవసరం లేదు. ఏ పురుష ప్రయత్నం ఆత్మానుగ్రహ పరిధిని తాకలేదు
ఒకటి తప్పని మరొకటి ఒప్పని ఎవరిని విమర్షించ వద్దు. విమర్షలవలన ఎవరు మారరు.
ఆత్మయే భగవంతుడు. ''నేను ఉన్నాను'' అన్నదే భగవంతుడని బైబిల్ చెప్పింది.
''నేను ఆత్మనై ఉన్నాను'' అని గీతలో శ్రీ కృష్ణు డు చెప్పాడుపంచేంద్రీయాలతో ద్వార(కన్ను, ముక్కు,
చెవి, నోరు, స్పర్శ) అందే ఇంద్రియ జ్ఞానాన్నే సాదారణంగాప్రత్యక్ష జ్ఞా నం అనుకుంటారు ఇంద్రియాల
సాయం లేకుండా ఆత్మ స్వయంగా నేను నేను అంటు అందరికి ప్రత్యక్షఃజ్ఞానాన్ని ఇస్తు ందిమేధస్సు కూడ
ఆత్మ యొక్క ఒక ఉపకరణే. పరమాత్మ తాను మారకుండానే తనను తాను చూచేవాడుగా,
చూడబడేదిగా, చూచేక్రియగా మారుతుంది
ప్రారబ్ధా న్ని జయించడానికి మార్గాలు ఉన్నాయిప్రారబ్దం ఆత్మ కాకుండా అహంకారమే అనుభవిస్తు ంది
అహాంకారాన్ని చంపడానికి ఉత్తమోత్తమ మార్గం పరిపూర్ణంగా భగవంతునికి శరాణాగతి
చెందడం. అనుక్షణం చేసే పనుల్లో ''నేను చేసేది ఏమిలేదు ఈశ్వరా. చేయించేది అంతా నీవే. నేను కేవలం ఒక
పరికరాన్ని మాత్రమే. సర్వం ఈశ్వరార్పణం ''అనుకుంటు అహంకార రహితంగా క్రియలు చేస్తు
అహంకారాన్ని నశింప చేయడం ద్వారా ప్రారబ్ధా న్ని జయించవచ్చునుఅహంకారం వదిలేసి ఈశ్వరుడు
నీతో ఏం చేయించదల్చుకున్నాడో అదిచేయడానికి నీవు సిద్దంగా ఉండాలి. ఇప్పటి వర్తమానం లేకుండా
భూత భవిష్యత్తు లు లేవుఆత్మ కాలాన్ని, ప్రదేశాన్ని దాటిఉన్నది. సత్యం ఇంతే సులువుగా
ఉండాలనుకుంటున్నారా?
మరింత జఠిలంగా అర్థం చేసుకోవాలనుకుంటున్నారా?జ్ఞా ని అయినవాడు మాత్రమే నిజమైన కర్మయోగి
కాగలడు. నిష్కామ కర్మను భోదించిన శ్రీ శంకరాచార్యులు కూడ దేశాటనం చేసి వ్యాఖ్యానాలను
రాసాడు. ఇక్కడ కర్మ చేయడమా చేయకపోవడమా అనేది ముఖ్యం కాదు. కర్మ చేస్తు న్నదెవరు అని
నిరంతరం ప్రశ్నించుకోవాలి. కర్మ చేస్తు న్నప్పుడు నేను కర్తను అనే భావనతో చేస్తే కర్మ ఫలితాలను తప్పక
అనుభవించి తీరాలి. చేసే కర్తను నేను కాదు, ఒక దివ్య శక్తి తనరూపకంగా ఆపని చేయిస్తు న్నదని
స్వయంగా
తెలుసుకున్నప్పుడు , జ్ఞా ని ఎంతటి కర్మ తనద్వార తనద్వార జరుగుతున్న నిశ్చలంగా ఉంటాడు తాను
కర్తను
కాను అనే జ్ఞా నం కలవాడే నిజమైన సన్యాసి కర్మ ఫలితాలు అతనిని తాకనైనా తాకలేవు.
'నేను' అనే సృహా ఆత్మ . నేను అనే సృహాలేకుండా ఉన్న వారెవ్వరు లేరు కాబట్టి అందరిలో ఆత్మ
వ్యాపించి ఉంది. కాకపోతే అజ్ఞా ని ఈ శరీరమే నేను అనుకోంటాడు ఈ శరీరం ఆత్మకంటే భిన్నం కాదని జ్ఞా ని
తెలుసుకోంటాడు. జ్ఞా ని అయినవారికి ఆగామి, సంచిత కర్మలే (భవిష్యత్తు లో అనుభవించేజమ ఐన
కర్మలు) కాదు ప్రారబ్ధ కర్మ కూడ మిగలదు.
హృదయం(ఆత్మ స్థా నం) నుండి శిరస్సులో ఉండే సహస్రారానికి (మనస్సు) అమృత నాడి ఉంది.
ఆత్మశక్తి హృదయం నుండి అమృతనాడి ద్వార సహస్రారానికి చేరి అక్కడినుండి నాడులద్వార
శరీరమంతా దశేంద్రియాల ద్వార బయటకు రావడం ద్వారనే నిత్యం వ్యవహరించే లోకానుభవాలు
ఏర్పడుతున్నాయి.
ఈ అనుభవాలు ఆత్మ శక్తి తప్ప మరొకటి కాదని గ్రహించడమే జ్ఞా నం సుఖం అనేది కూడ ఆత్మకు
మారు రూపమే. మనస్సు బయటి ప్రపంచంలోని భౌతిక సంపదలతో లయం చెందినపుడు భౌతిక
సుఖాన్ని అనుభవిస్తు ందిమనస్సు లోనికి వెళ్ళి ఆత్మవైపు తిరిగినప్పుడు అది ఆత్మ సుఖాన్ని
అనుభవిస్తు ందిఆత్మ సుఖం శాశ్వతం. బయటి ప్రపంచ సుఖాలు శరీరం నిలబడి ఉన్నంతవరకు మాత్రమే
ఉండే తాత్కాలిక మిథ్యాసుఖాలు. మనసును బయటికి రానివ్వక ఆత్మలో నిలకడగా ఉండేటట్లు
చేయడమే అన్ని సాధనల అంతిమ ధ్యేయం. హృదయమే శక్తి కేంద్రం. ఇది అజ్ఞా నిలో మూతపడి
ఉంటుంది. జ్ఞా నిలో తెరుచుకుని ఉంటుంది ఇది తెరుచుకోవడమే జ్ఞా నం, మోక్షం.
మౌనం నాలుగు రకాలు. అందరు అనుకునేట్లు మాట్లా డకపోవడం మౌనం కాదుమౌనంలో
వాక్ (నోటి)మౌనం, నేత్ర(కంటి) మౌనం, కర్ణ(చెవి)మౌనం, మానసిక మౌనం. మానసిక మౌనమే
శుద్ధమౌనం.
మౌనమే ఆత్మకు మారుపేరు. కొన్నివందల ఉపన్యాసాలు, గ్రంథాలు చేయలేని పనిని జ్ఞా ని కొన్ని క్షణాల
మౌనం ద్వార సాధకునిలో వివేకాన్ని నింపగలడు. ఎన్ని శాస్త్రా లభ్యసించినా ఎన్ని సాధనలు
, పుణ్యకర్మలు ఆచరించినా ఒక మహాజ్ఞా ని చూపుకు సాటిరావు. జ్ఞా నితో సాహచర్యం సాధనలోకెల్లా
గొప్పసాధన.

ఆత్మసాక్షాత్కారం కలిగినపుడు ప్రపంచంలో మీరుండే బదులు, మీలో ప్రపంచం ఉంటుంది.

మాయ అసత్యం కాదు. ఇది ఆత్మయొక్క క్రియారూపం.ఈ మాయే నామ రూప బేధాలను కల్పిస్తు ంది.మయాను విచ్చిన్నం చేసి తనను తాను తెలుసుకోవడమే జీవితాశయం, ఈ విషయం మర్చిపోవడమే మాయ. ఆత్మ జ్ఞానానికి అవరోధాలు మనసులో ఉండే వాసనలు. ఇవి నిరంతర ప్రయత్నపూర్వకంగా, దైవానుగ్రహంతోను దూరమవుతాయి.దైవానుగ్రహం వలనే ఎవరికైనా నేనును తెలుసుకోవాలనే వాంచ పుడుతుంది. భగవంతునికి, అనుగ్రహానికి ఆత్మకు తేడాలేదు. అంతా ఒకటే.
అగ్నినుండి
నిప్పుకణం బయటకు వచ్చినట్లు ఆత్మనుండి అహంకారం బయటకు వచ్చి శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది. దేహమనే అలంబన లేకుండా అహంకారం నిలువదు. అహంకారం, జన్మాంతరాలుగా ఏర్పడ్డ మనో సంస్కారాలు ఒక్కసారిగా అరికట్టలేము. మనం శరణు చెంది స్వప్రయత్నంగా సాధన చేస్తు ండగా తగిన సమయం వచ్చినప్పుడు ఈశ్వరుని కటాక్షం లబిస్తు ంది.ఈశ్వరుని కృపకై ఎదురుచూస్తు సాధన అశ్రద్ద చేయవద్దు. అది ఆయనకు జ్ఞాపకం చేయనవరంలేదు. అయన మనం చేసేదంతా చూస్తూ నే ఉంటాడు.
వేదాంత సారమంతా ఒక్కమాటలో చెప్పాలంటే భగవంతుడు మనిషితో అంటున్నాడు. ''ఓ మానవుడా నేను నీ హృదయంలోనే వున్నాను. నీవెవరివో తెలుసుకో''.
మనస్సు చంద్రుని లాంటిది , ఆత్మ సూర్యుని లాంటిది. ఆత్మనుండి వచ్చిన వెలుగుతో మనసు ప్రపంచాన్ని చూస్తు ంది.వ్యవహరిస్తు ంది.జీవితంలో సాధన చేయాల్సిందంతా మనస్సును స్వాధీనం చేసుకోవడంలోనే ఉంది. మనసు ఆడించి నట్లు మనిషి ఆడకుండా దానిని ఆధీనం చేసుకోవడంలోనే మనిషి లక్ష్యం. దురభ్యాసాలు, పూర్వజన్మ వాసనలు, మధ్యలో వచ్చే ఆటంకాలు ...వీటిని ఎదుర్కోవడానికి పురుష ప్రయత్నం అవసరం. అసలు ప్రయత్నం లేకుండా ఈశ్వర కటాక్షం దొరకదు. .''నేను'' అనే అహంకారం ఉన్నంతవరకు జ్యోతిష్యంతోపాటు అన్ని నిజమే. ఆ అహం నశించినప్పుడు ఏదీ నిజంకాదు. చూచేవాడుంటేనే చూడడం ఉంటుంది.

శ్రీ రమణ మహర్షి జీవితం
తమిళనాడులోని మధురైకు దగ్గరలో తిరుచ్చలి గ్రామంలో సుందరమయ్యరు అలగమ్మ దంపతులకు క్రీ. శ. 1879 డిసెంబర్ 30 వతేథి తెల్లవారు జామున ఒంటి గంటకు శ్రీరమణులు జన్మించారు. పుట్టినపుడు అతనికి వేంకటేశ్వరన్ నామం ఉండేది. చిన్నతనంలో అతనిని బడిలో చేర్చినపుడు అతని పేరు వెంటట్ రామన్ గా మారింది. ముద్దు గా రమణ పేరు వాడుకలోకి వచ్చి అదే పేరు నిలబడింది.రమణుల పెదనాన్న కూడ అతని 18వ ఏటనే సన్యసించి దేశాటనం పట్టా డు.రమణుల తండ్రి సుందరమయ్యరు తన 48వఏట చనిపోయారు. అప్పుడ రమణులకు 12 సంవత్సరాలు. రమణునితో పాటు మొత్తం నలుగురు సంతానం. అతని కంటే పెద్దఅన్ననాగస్వామికి 16 సం. లు. మూడవ కుమారుడు నాగసుందరానికి 6 సం. లు. నాలుగవ సంతానం పసిబిడ్డ. తన పెదనాన్న సుబ్బయ్యరు ఇంట రమణులు పెరిగాడు. రమణునికి 16 ఏడు వచ్చిన తరువాత 1896 జులైలో ఎటువంటి గురపదేశం లేకుండానే ఆత్మానుభూతి పొందాడు. అప్పుడు రమణులు మెట్రికులేషన్ చదువుతున్నాడు. అతనికి తిరువాణ్ణమాలైలోని అరుణాచల గిరి అంటే చిన్నప్పటి నుండి ఎడతెగని ఆకర్షణ. ఎప్పుడైతే అతనికి ఒకసారి ఆత్మానుభూతి అనుభవించాడో ఆపై చదువులు, జీవితం వ్యర్థంగా తోచి 1896 ఆగష్టు లోనే ఇంట్లో ఎవరికి చెప్పపెట్టకుండా అరుణాచలం చేరుకున్నాడు. రమణులు అరుచాచలంలో 11 సంలు మౌనదీక్షలో ధ్యానం చేసారు. (1896-1907) రమణులు 1896-1922ల మద్య కొండపైనున్న విరుపాక్షగుహ, స్కందాశ్రమంలో గడిపాడు. 1923 నుండి కొండకింద ప్రస్తు త ఆశ్రమంలో నిర్యాణం అయ్యే వరకు అనగా 1950 ఎప్రిల్ 14వతేధి శుక్రవారం రాత్రి 8.47 నిముషముల వరకు అక్కడే జీవించారు.
Posted by అడపా రవిందర్ at 1:44 సా
Labels: రమణ మహర్షి బోధనలు

1 comments:

Sridhar చెప్పారు...

Nice Article.
U can check this blog once

http://bhagavanmemories.blogspot.com

16 జులై 2009 8:38 ఉ

వ్యాఖ్యను పోస్ట్ చెయ్యండి

Links to this post

లింక్‌ను సృష్టించు

కొత్త పోస్ట్ హోమ్

దీనికి సబ్‌స్క్రయిబ్ చెయ్యి: వ్యాఖ్యలను పోస్ట్ చెయ్యి (Atom)

జాలము

జల్లెడతో బ్లాగులను జల్లించండి.

శోధన :

-- This Category --

లేక మరియు పద బంధము వెళ్ళు !

జల్లించు | కొత్త సంగతులు | చల్లచల్లనివి | ప్రాచుర్యమైనవి | ఒక సైటు కలుపు | గురించి

పైపైకి >> భక్తి

srustichakr http://www.srustichakr.blogspot.com [మార్చు] సైటు రివ్యూలు (0)
...srusti chakr oka aadhyatmika prayanam. para mano vaignanika veekshanam atindriya sukha parichayam. lakshyam....
కలపబడినది : May 7, 2010 చివరసారిగా ఆధునీకరించినది : May 7, 2010 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 15 వెలుపలి నొక్కులు : 48

geetadeeksha.com http://www.geetadeeksha.com [మార్చు] సైటు రివ్యూలు (0)
...Eee site commercial kaadu Andariki Vijnanamu mariyu Mana Devatalu Mana Sampradayamu Andariki TeliyaCheyalani Nenu Deenini Andistunnanu - Amaravaadi Deekshitulu ...
కలపబడినది : Nov 2, 2007 చివరసారిగా ఆధునీకరించినది : Nov 2, 2007 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 1 వెలుపలి నొక్కులు : 526

నీరాజనం http://ramyageethika.blogspot.com [మార్చు] సైటు రివ్యూలు (0)
...నిత్య పూజలు ...
కలపబడినది : Dec 4, 2007 చివరసారిగా ఆధునీకరించినది : Dec 4, 2007 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 1 వెలుపలి నొక్కులు : 571

ఆత్మలోకం http://atmalokam.blogspot.com/ [మార్చు] సైటు రివ్యూలు (0)
...ఈ బ్లాగు ప్రత్యేకించి ఆధ్యాత్మిక విషయాల్నుప్రపంచ వ్యాప్త యోగులు ఇప్పటి వరకు ఆత్మజ్ఞానం గురించి బోధించిన విషయాలన్నింటిని వివరిస్తు౦ధిఆత్మ జ్ఞానం కోసం అన్వేషించే వారికోసం ఈ బ్లాగు అన్ని రకాల సమాచారం అందిస్తు౦ధి..
కలపబడినది : Apr 6, 2009 చివరసారిగా ఆధునీకరించినది : Apr 6, 2009 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 1 వెలుపలి నొక్కులు : 156

శ్రీ సిద్ధి బుద్ధి సహిత చింతామణి గణప http://srichintamaniganapathi.wordpress.com/ [మార్చు] సైటు రివ్యూలు (0)
...నా పేరు భవాని మల్లాది ప్రస్తుతము నేను సిద్ధి బుద్ధి సహిత చింతామణి గణపతి గురించి అందరికి తెలియజేయాలని అనుకుంటున్నాను. ఈ దేవాలయము తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట తాలూకా, గన్నవరం మండలం, నరేంద్రపురము అను గ్రామమున 1911 నుండి పూజలను అందుకొనుచున్నారు. ఆ గుడి యొక్క అభివృద్ధి కోసము వారు విరాళాల కోసము కోరుతున్నారు. దీని ప్రచారం కోసం నా వంతు నేను కూడా ప్రయత్నిస్తూ, దీనిలో ఒక భాగముగ బ్లాగు తాయారు చేసి అందరికి పరిచయము చేయదలచాను. నా బ్లాగు మీకు నచ్చిన యెడల మీ జల్లెడ లో చేర్చుకోండి...
కలపబడినది : Sep 5, 2010 చివరసారిగా ఆధునీకరించినది : Sep 5, 2010 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 1 వెలుపలి నొక్కులు : 29

Deviganasudha http://www.esnips.com/web/deviganasudha [మార్చు] సైటు రివ్యూలు (0)
...Deviganasudha is a set of 86 kritis on Sri Devigayatri in traditional Carnatic music, composed by Ogirala Veera Raghava sarma and rendered by his daughter and desciple, Smt Bulusu Vimala...
కలపబడినది : Aug 18, 2008 చివరసారిగా ఆధునీకరించినది : Aug 18, 2008 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 0 వెలుపలి నొక్కులు : 284

Temples http://ancient-temples-ap.blogspot.com [మార్చు] సైటు రివ్యూలు (1)
...acient temples in Andhra Pradesh...
కలపబడినది : Nov 1, 2008 చివరసారిగా ఆధునీకరించినది : Nov 1, 2008 వర్గము: భక్తి లోపలి నొక్కులు : 0 వెలుపలి నొక్కులు : 238

[జల్లించు | కొత్త సంగతులు | చల్లచల్లనివి | ప్రాచుర్యమైనవి | ఒక సైటు కలుపు | గురించి]

మొత్తం వర్గములు : 50 మొత్తం లింకులు : 2574 చేసిన అన్వేషణలు : 11886 లోపలి నొక్కులు : 17379 వెలుపలి నొక్కులు : 198925 ఆన్లైనులోని సందర్శకులు: 4

జాలము - తెలుగు సైట్ల, బ్లాగుల డైరక్టరీశక్తివంతము చేసిన వారు phpLinks

తెలుగు పద్యాలు

దాశరధీ శతకం

శ్రీ రఘురామ! చారుతుల-సీతాదళధామ శమక్షమాది శృం

గార గుణాభిరామ! త్రిజ-గన్నుత శౌర్య రమాలలామ దు

ర్వార కబంధరాక్షస వి-రామ! జగజ్జన కల్మషార్నవో

త్తా రకనామ! భద్రగిరి-దాశరధీ కరుణాపయోనిధీ

భావం: రఘువంశమున బుట్టినవాడవు నొంపైన తులసీదండలు గలవాడవు, శాంతి, ఓరిమి మొదలు గుణములచే నొప్పువాడవు, ముల్లో కముల బొగడదగిన పరాక్రమలక్ష్మి కి ఆభరణమైనవాడా! వారింపనలవికాని కబంధుడను రాక్షసుని సంహరించినవాడా, జనుల పాపములను సముద్రమును దాటించు నామము గలవాడా! దయకు సముద్రమువంటివాడా! భద్రాచలమందుండు శ్రీరామా!

రామవిశాల విక్రమ పరాజిత భార్గవరామ సద్గు ణ

స్తో మ పరాంగనావిముఖ సువ్రత కామ వినీల నీరద

శ్యామ కకుత్థ్సవంశ కలశాంభుధిసోమ సురారిదోర్బలో

ద్ధా మ విరామ భద్రగిరి- దాశరధీ కరుణాపయోనిధీ!

భావం: జనులను సంతోషింపజేయువాడవు, పరశురాముని జయించినవాడవు, పరస్త్రీలయందాసక్తి లేనివాడవు నల్లని మేఘమువంటి శరీర కాంతిగలవాడవు, కాకుత్ స్థ వంశమును సముద్రమునకు చంద్రు నివంటి వాడవు, రాక్షసుల సంహరించిన వాడవునైన భద్రాచల రామా!

అగణిత సత్యభాష, శరణాగతపోష, దయాలసజ్జరీ

విగత సమస్తదోష, పృథివీసురతోష, త్రిలోక పూతకృ

ద్గగ నధునీమరంద పదకంజ విశేష మణిప్రభా ధగ

ద్ధగిత విభూష భద్రగిరి దాశరధీ కరుణాపయోనిధీ.

భావం: సత్యము మాట్లా డువాఁడవు శరణన్న వారిని రక్షించువాడవు, దయచేతఁ బాపములఁ బోగొట్టు వాడవు బ్రాహ్మణుల సంతోషింపజేయువాడవు, గంగానది పుట్టిన పాదపద్మములు గలవాడవు, మణులచే నిగ నిగ మెఱయు సొమ్ములు గలవాడవు, భద్రాచల రామా!

రంగదరాతిభంగ, ఖగ రాజతురంగ, విపత్పరంపరో



త్తు ంగ తమఃపతంగ పరి తోషితరంగ, దయాంతరంగ స

త్సంగ ధరాత్మ జా హృదయ సారసభృంగ నిశాచరాబ్జమా

తంగ, శుభాంగ, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: శత్రువుల సంహరించినవాడవు, గరుత్మంతుడు వాహనముగ గలవాడవు, ఆపదల బోగొట్టు వాడవు, రంగనాధునిచే సేవింపబడిన వాడవు, దయతో నొప్పు మనస్సుగలవాడవు, సత్సంగుడవు, సీతాహృదయమును పద్మమునకు తుమ్మెదవంటివాడవు, రాక్షసులకు బీభత్స కరుడవు, శుభాంగుడవునైన భద్రాచల రామా!

శ్రీద సనందనాది మునిసేవిత పాద దిగంతకీర్తి సం

పాద సమస్తభూత పరిపాల వినోద విషాద వల్లి కా

చ్ఛేద ధరాధినాథకుల సింధుసుధామయపాద నృత్తగీ

తాది వినోద భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: సంపదల నిచ్చువాడవు, మునులచే బూజింపబడినవాడవు, కీర్తి మంతుడవు అన్ని భూతములను పాలించువాడవు, దుఃఖముల బోగొట్టు వాడవు, క్షత్రియ కులమును సముద్రమునకు జంద్రుడవు, నృత్యము, గానము వేడుకగా గలవాడవు, భద్ర - నిధీ!

ఆర్యుల కెల్ల మ్రొక్కివిన తాంగుడనై రఘునాధ భట్టరా

రార్యుల కంజలెత్తి కవి సత్తములన్ వినుతించి కార్య సా

కర్య మెలర్పనొక్క శతకంబొన గూర్చి రచింతునేడుతా

త్పర్యమునన్ గ్రహింపుమిది దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: పెద్దల కందఱికి మ్రొక్కి, వంచిన శరీరము గలవాడనై గురువైన రఘునాధభట్టు నకు నమస్కరించి, కవిశ్రేష్ఠు లను పొగడికార్య లాభమునకై యొక శతకంబును వ్రాసెదను. దీని నిష్టముతో గైకొనుము దాశ - నిధీ!

మసకొని రేంగుబండ్లు కును మౌక్తికముల్ వెలవోసినట్లు దు

ర్వ్యసనముజెంది కావ్యము దురాత్ము లకిచ్చితిమోస మయ్యె నా

రసనకుఁ బూతవృత్తిసుక రంబుగ జేకురునట్లు వాక్సుధా

రసములుచిల్క బద్యముఖ రంగమునందునటింప వయ్యసం

తసము జెంది భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: రేగుపండ్లను ముత్తెములుపోసి కొనినట్లు దురాశతో మోసపోయి నా కావ్యములను దుర్మార్గు ల కిచ్చితిని నా నాల్కకు పవిత్రత సులభముగ గల్గు నట్లు సుధలుకుదేనియలు చిల్కునట్లు నా పద్యము ముఖమును నాట్యరంగమునందు సంతోషముతో నీవు నటింపుము. భద్ర - నిధీ!

శ్రీరమణీయహార యతసీ కుసుమాభశరీర, భక్త మం

దార, వికారదూర, పరతత్వవిహార త్రిలోక చేతనో

నాపై బ్రహ్మానందం కస్సేసాడు , నాతో కూడా అసభ్యంగా ప్రవర్తించాడ...
2 జి స్పెక్ట్రమ్ కేసులో మరో మలుపు. అరుణ్ శౌరీకి సమన్లు.......
YSసమాధి సాక్షిగా.. పేదల కోసం పార్టీ - వై ఎస్ జగన్
పీజు బకాయిలపై సర్కారుకు సుప్రీం కోర్టు మొటిక్కాయ్......
క్రికెట్ ప్రపంచకప్ గ్రూపులు మరియూ షెడ్యూల్ వివరాలు.
వైయస్ జగన్ ఆస్తు లే అందరి టార్గెట్.!! ఢిల్లీ కి YS జగన్ డబ్...
దేశంలో జోరందుకున్న క్రికెట్ ఫీవర్...!!
భాను కిరణ్ లీలలు సామాన్యమైనవి కాదు ... మీకోసం మరిన్ని లీలలు...
ఎన్టీఆర్ శక్తి స్టో రీ లైన్ లీక్..!!
సర్కార్ కి K.C.R మెగా షాక .....!! అంబుల పొదిలో మరో అస్త్...
వార్మప్ మ్యాచ్‌లో అదరగొట్టిన భారత్
ముమ్మరంగా టీమిండియా వరల్డ్‌కప్ ప్రిపరేషన్...!!
స్విస్ బ్యాంకుల్లో భారీగా బ్లా క్ మ
మార్చిలోనే పార్టీని ప్రకటిస్తా: వైయస్ జగన్
ధోని షాక .... ప్రపంచ కప్ కు ఇంకా ఫ్రిపేర్ కాలేదు ......!!
జగపతిబాబు (BLACK MONEY) బ్లా క్మనీ పూర్తి డీటేల్స్........
వైయస్ జగన్ టీమ్ READY : అంబటి రాంబాబు, భూమనలకు పెద్ద పీట.
Tolly wood actress * kajal agarwal * has stricked a jack...
నోట్లో మడతకాజ పెట్టనున్న అల్లరి నరేష్..!!
ఈడెన్ గార్డెన్ పై వీడిన సస్పెన్స్...!! కోల్‌కత "ఈడెన్ గార్డె...
తెలంగాణ విషయంలో K.C.R ఎందుకు చతికిలబడ్డా డు
పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అద్భుతం కుర్చీలో పావురం ఆకారం...
కోడిపందానికి రాం చరణ్ తేజ సరిపోతాడా....!!
జగన్ కారణంగా కేంద్ర ప్రభుత్వం కూలే పరిస్థి తి..!!
నోరు తెరిస్తే చాలు పచ్చి బూతులు మాట్లా డుతున్న" మంచు లక్ష్మి...
Powered By : Blogger Plugins

దార, దురంత పాతక వితాన విదూర, ఖరాది దైత్యకాం

తార కుఠార భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: హారములు గలవాడవు, అవిసెపూవువంటి శరీరకాంతి గలవాడవు, భక్తు లకు కల్పవృక్షమవు, వికారములు లేనివాడవు, దేవతాతత్త్వమందు విహరించువాడవు, మూడులోకముల గల ప్రాణులను బోషించువాడవు, పాపముల బోగొట్టు వాడవు ఖరాది రాక్షసారణ్యమునకు గొడ్డలివంటి వాడవు, భద్ర - నిధీ!

దురితలతాలవిత్ర, ఖర దూషణకాననవీతిహోత్ర, భూ

భరణకళావిచిత్ర, భవ బంధవిమోచనసూత్ర, చారువి

స్ఫురదరవిందనేత్ర, ఘన పుణ్యచరిత్ర, వినీలభూరికం

ధరసమగాత్ర, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: పాపమను తీగలకు కొడవలివంటివాడవు, ఖరదూషణాదుల నెడి యడవికి యగ్నివంటివాడవు, భూమిని రక్షించుటయందు విచిత్రుడవు, పుట్టు కయను ముడిని విడదీయుటయే విధిగాగలవాడవు, ప్రకాశించు పద్మములవంటి నేత్రములు గలవాడవు, పుణ్యచరిత్రుడవు, మేఘకాంతి వంటి శరీరకాంతి గలవాడవు.

కనకవిశాలచేల భవకానన శాతకుఠారధార స

జ్జనపరిపాలశీల దివిజస్తు త సద్గు ణ కాండకాండ సం

జనిత పరాక్రమక్రమ విశారద శారద కందకుంద చం

దన ఘనసార సారయశ దాశరథీ కరుణాపయోనిధీ. 10

భావం: బంగారు మయమైన వస్త్రములు గలవాడవు, సంసారమను నడవికి గొడ్డలి మొనవంటివాడవు, సజ్జనుల పరిపాలించెడివాడవు, దేవతలచే బొగడబడినవాడవు, మంచి గుణములు గలవాడవు, బాణవిద్యలో బండితుండవు, శరత్కాలపు మేఘము, మొల్లలు, గంధము పచ్చ కర్పూరము వంటి నిగ్గైన కీర్తిగలవాడవు

శ్రీ రఘువంశ తోయధికి శీతమయూఖుడవైన నీ పవి

త్రో రుపదాబ్జముల్ వికసితోత్పల చంపక వృత్తమాధురీ

పూరితవాక్ప్రసూనముల బూజలొనర్చెద జిత్తగింపుమీ

తారకనామ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ

భావం: రఘువంశమునకు జంద్రునివంటివాడవు, అట్టి నీ చరణముల నుత్పలము, చంపకము మొదలగు పద్యవృత్తములను పూలచే బూజించును. నా పూజలను గైకొనుము.

గురుతరమైన కావ్యరస గుంభనకబ్బుర మందిముష్కరుల్

సరసులమాడ్కి సంతసిల జాలుదురోటుశశాంక చంద్రికాం

కురముల కిందు కాంతమణి కోటిస్రవించిన భంగివింధ్యభూ

ధరమున జాఱునే శిలలు దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: మూఢులు గ్రంధములలోని రసముయొక్క కూర్పునకు రసికుల వలె సంతోషింపజాలరు. ఎట్లన చంద్రుని వెన్నెలకు చంద్రకాంత శిలలు కఱిగి జాఱునట్లు వింధ్యపర్వతమున నుండు ఱాళ్ళు జాఱవు.

తరణికులేశ నానుడుల దప్పులు గల్గిన నీదునామ స

ద్విరచితమైన కావ్యము పవిత్రముగాదె వియన్నదీజలం

బరగుచువంకయైన మలినాకృతి బాఱిన దన్మహత్వముం

దరమె గణింప నెవ్వరికి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: నా మాటలలో దప్పులున్నను నీ పేరుతో వ్రాయబడు కావ్యము పవిత్రమైనదే, ఎట్లన గంగానది నీరు వంకరగ బాఱినను, మురికిగ మాఱినను దాని గొప్పతన మెక్కడ పోవును?

దారుణపాత కాబ్ధికి సదా బడబాగ్ని భవాకులార్తివి

స్తా రదవానలార్చికి సుధారసవృష్టి దురంత దుర్మతా

చారభయంక రాటవికి జండకఠోరకుఠారధార నీ

తారకనామ మెన్నుకొన దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: నీ పేరు పాపమను సముద్రమునకు బడబాగ్ని వంటిది, సంసారమను కార్చిచ్చునకు నమృతపు వాన, దుర్మతాచారములకు గొడ్డలి మొన వంటిది.

హరునకు నవ్విభీషణునక ద్రిజకుం దిరుమంత్ర రాజమై

కరికి సహల్యకుం ద్రుపదకన్యకు నార్తిహరించుచుట్టమై

పరగినయట్టి నీపతిత పావననామము జిహ్వపై నిరం

తరము నటింపజేయుమిక దాశరథీ కరుణాపయోనిధీ

భావం: నీ నామ మీశ్వరునకు, విభీషణునకు, పార్వతికిని శ్రేష్ఠమగు మంత్రమైనది. అట్టి పరమ పవిత్రమైన నీ నామము నా నాల్కయం దెప్పుడు నాడునట్లు చేయుము

ముప్పున గాలకింకరులు ముంగిటవచ్చిన వేళ, రోగముల్

గొప్పరమైనచో గఫము కుత్తుక నిండినవేళ బాంధవుల్

గప్పినవేళ, మీస్మరణ గల్గు నొ గల్గదొ నాటి కిప్పుడే

తప్పకచేతు మీభజన దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: ముసలితనమున యమభటులు వాకిట ముందునకు వచ్చి యుండగా, రోగ మెక్కువై కఫము గొంతులో నిండినప్పుడు, బంధువులు చుట్టు కొన్నప్పుడు మిమ్ము తలతునో తలపలేనో, భజింతునో భజింపలేనో కాబట్టి యిప్పుడే యా పని నెరవేర్చెదను.

పరమదయానిధే పతితపావననామ హరే యటంచు సు

స్థిరమతులై సదాభజన సేయు మహాత్ముల పాదధూళి నా

శిరమునదాల్తు మీరటకు జేరకుడంచు యముండు కింకరో

త్కరముల కాన బెట్టు నట దాశరధీ కరుణాపయోనిధీ

భావం: దయకు సముద్రమువంటివాడవు, పాపులనుద్ధరించు పేరుగలవాడవు. హరీ యని నిలుకడగల బుద్ధితో గొలుచు మహాత్ముల కాళ్ళ దుమ్ము నా నెత్తిపై దాల్తు నుఅప్పుడు యముడు తన భటులను నా జోలికి పోవద్దని యాజ్ఞా పించును.

అజునకు తండ్రివయ్యు సనకాదులకుం బరతత్త్వమయ్యుస

ద్ద్విజమునికోటికెల్లబర దేతవయ్యు దినేశవంశ భూ

భుజులకు మేటివయ్యుబరి పూర్ణు డవై వెలిగొందుపక్షిరా

డ్ధ్వజమిము బ్రస్తు తించెదను దాశరథీ కరుణాపయోనిధీ

భావం: బ్రహ్మకు దండ్రివి, సనకాదులకున్ బరతత్త్వమవు, బ్రాహ్మణులకు, ఋషులకు ముఖ్య దేవుడవు, సూర్యవంశపు రాజులలో నధికుడవు, అట్టి నిన్ను పొగడెదను.

పండిత రక్షకుం డఖిల పాపవిమొచను డబ్జసంభవా

ఖండల పూజితుండు దశకంఠ విలుంఠన చండకాండకో

దండకళా ప్రవీణుడవు తావక కీర్తి వధూటి కిత్తు పూ

దండలు గాగ నా కవిత దాశరథీ కరుణాపయోనిధీ!

భావం: పండిత రక్షకుఁడు, పాపములఁ బోఁగొట్టు వాఁడు, బ్రహ్మేంద్రాదులచే బూజింపఁబడినవాఁడు, రావణాసురిని సంహరించినవాడను నీ కీర్తి కన్యకు నా కవిత్వమును బూదండవలెనిత్తు ను

శ్రీరమ సీతగాగ నిజసేవక బృందము వీరవైష్ణవా

చార జవంబుగాగ విరజానది గౌతమిగా వికుంఠ ము

న్నారయభద్ర శైలశిఖరాగ్రముగాగ వసించు చేతనో

ద్ధా రకుడైన విష్ణు డవు దాశరథీ కరుణాపయోనిధీ20

భావం: లక్ష్మీదేవి సీత, సేవకులు వైష్ణవజనులు, విరజానది, గోదావరి, వైకుంఠము, భద్రాచలము కాగా ప్రాణుల నుద్ధరించునట్టి విష్ణు వుడ నీవు దానిధీ!

కంటి నదీతటంబుబొడగంటిని భద్రనగాధివాసమున్

గంటి నిలాతనూజనురు కార్ముక మార్గణశంఖచక్రముల్

గంటిని మిమ్ము లక్ష్మణుని గంటి కృతార్థు డ నైతి నో జగ

త్కంటక దైత్యనిర్ధళన దాశరథీ కరుణాపయోనిధీ!

భావం: ఏటిదరిని భద్రాచలమునం దుండుట జూచితిని, సీతను జూచితిని, గొప్పవైన ధనువును, బాణములను, శంఖచక్రముల జూచితిని, మిమ్ము, లక్ష్మణుని జూచి కృతార్థు డనైతి

హలికునకున్ హలాగ్రమున నర్థము సేకురుభంగి దప్పిచే

నలమట జెందువానికి సురాపగలో జల మబ్బినట్లు దు

ర్మలిన మనోవికారియగు మర్త్యుని నన్నొడగూర్చి నీపయిన్

దలవు ఘటింపజేసితివె దాశరధీ కరుణాపయోనిధీ!

భావం: రైతునకు నాగేటి చివర ధనమిచ్చినట్లు ను దప్పితో బాధ పడువానికి గంగానదీజల మబ్బినట్లు ను చెడు మనస్సు గల నాకు నీపై భక్తి కలుగునట్లు చేసితివి

కొంజకతర్క వాదమను గుద్దలిచే బరతత్త్వభూస్థలిన్

రంజిలద్రవ్వి కన్గొ నని రామనిధానము నేడు భక్తిసి

ద్ధాంజనమందుహస్తగత మయ్యెబళీ యనగా మదీయహృ

త్కంజమునన్ వసింపుమిక దాశరధీ కరుణాపయోనిధీ.

భావం: తర్కవాదముచేనైన గన్గొ నరాని రాముడను నిధి భక్తియను బైరాగుల కాటుకతో నందఱు సెబాసనగా జేజిక్కిన దయ్యెను. ఇంక నా మనస్సునందు స్థా వరముగా నిలువుము.

రాముఁడు ఘోర పాతక విరాముడు సద్గు ణకల్పవల్లికా

రాముడుషడ్వికారజయ రాముడు సాధుజనావనవ్రతో

ద్దా ముఁడు రాముడే పరమ దైవము మాకని మీ యడుంగు గెం

దామరలే భుజించెదను దాశరధీ కరుణాపయోనిధీ.

భావం: పాపములను పోగొట్టు వాడు, మంచిగుణములను కల్పవృక్షపు తీగెలకు దోటవంటివాడు, వికారములను జయించినవాడు, మంచివారిని రక్షించువాడు నైన రాముడే ముఖ్య దేవుడుగా నీ యడుగు లను పద్మముల గొలుతును.

చక్కెరమానివేముదిన జాలినకైవడి మానవాధముల్

పెక్కురు ఒక్క దైవముల వేమఱుగొల్చెదరట్ల కాదయా

మ్రొక్కిననీకు మ్రొక్కవలె మోక్ష మొసంగిన నీవయీవలెం

దక్కినమాట లేమిటికి దాశరధీ కరుణాపయోనిధీ.

భావం: హీనులనేకులు నిన్ను విడిచి ఇంకొకరిని గొలిచెదరు. అనగా తియ్యని చక్కెరను తినలేక వేప వస్తు వగు చేదును తినుటకు నేర్చినట్లు న్నమ్రొక్క దగినవాడవు నీవే , మోక్షదాయకుడవు నీవే !

'రా' కలుషంబులెల్ల బయలంబడద్రోచిన 'మా'క వాటమై

డీకొనిప్రోవుచునిక్క మనిధీయుతులెన్న ఁదదీయ వర్ణముల్

గైకొని భక్తి చే నుడువఁగానరు గాక విపత్పరంపరల్

దాకొనునే జగజ్జనుల దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: 'రా' యను నక్షరము పాపముల బారద్రోలగా, 'మా' యను నక్షరము వాకిలియై పాపముల జొరనీయకుండును అని పెద్దలైనవారు పై 'రామ' యను నక్షరముల బుద్ధి మంతులు భక్తితో బలుకకుందురే గానిపలికినట్లైన యాపదలు ప్రపంచ జనుల గ్రమ్ముకొనవు.

రామహరే కకుత్థ్సకుల రామహరే రఘురామరామశ్రీ

రామహరేయటంచు మది రంజిల భేకగళంబులీల నీ

నామము సంస్మరించిన జనంబు భవంబెడబాసి తత్పరం

ధామ నివాసులౌదురట దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: రామ హరే యని నీ పేరును గప్ప గొంతుకవలె దలఁచిన జనులు జన్మరహితులై మోక్షము జెందుదురట.

చక్కెర లప్పకున్ మిగుల జవ్వని కెంజిగురాకు మోవికిం

జొక్కపుజుంటి తేనియకు జొక్కులుచుంగన లేరు గాక నే

డక్కట రామనామమధు రామృతమానుటకంటె సౌఖ్యామా

తక్కినమాధురీ మహిమ దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: అయ్యో! ఈ కాలమువారు చక్కెరరాశికిని, యువతి యొక్క పెదవికిని, తేనెటీగలు పెట్టిన తేనెకు నాసపడుచున్నారు. రాముని పేరులో గల తీపిని నెఱుంగలేరు. రాముని పేరులో గల తీయదనము కంటే వానిలో గల తీయదన మంత సుఖమా!

అండజవాహ నిన్ను హృదయంబుననమ్మిన వారి పాపముల్

కొండలవంటివైన వెసగూలి నశింపక యున్నె సంత తా

ఖండలవైభవోన్న తులు గల్గకమానునె మోక్ష లక్ష్మికై

దండయొసంగకున్నె తుద దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: నిన్ను నమ్మి కొలిచినవారి పాపములు కొండలంతటివైనను నశించిపోవును. ఇంద్రవైభవములు కల్గు నుమోక్షలక్ష్మి చేయూతనొసంగును.

చిక్కనిపాలపై మిసిమి జెందిన మీగడ పంచదారతో

మెక్కినభంగి మీవిమల మేచకరూప సుధారసంబు నా

మక్కువ పళ్లేరంబున సమాహిత దాస్యము నేటిదో యిటన్

దక్కెనటంచు జుట్టి దను దాశరథీ కరుణాపయోనిధీ **30**

భావం: చిక్కని పాలిమీద నిగనిగలాడు మీగడతో జక్కెర గలిపికొని తిన్నట్లు గ నీ రూప మనియెడు నమృతము నా ప్రేమ పాత్రలో దగిన దాస్యమును దోసిలియందు లభించిందని చెప్పి జుఱ్ఱు కొందును

సిరులిడసీత పీడలెగ జిమ్ముటకున్ హనుమంతుడార్తినో

దరుడు సుమిత్రసూతి దురితంబులుమానుప రామ నామముం

గరుణదలిర్ప మానవులగావగ బన్నిన వజ్రపంజరో

త్కరముగదా భవన్మహిమ దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: సంపద లిచ్చుటకు సీత, పీడల వోగొట్టు టకు హనుమంతుడు, ధుఃఖముబాప లక్ష్మణుడు పాపము హరించుటకు రామనామములను గరుణతో మానవుల రక్షిచుటకై యేర్పరుపబడినవి.

హలికులిశాంకుశధ్వజ శరాసన శంఖరథాంగ కల్పకో

జ్వలజలజాత రేఖలను సాంశములై కనుపట్టు చున్న మీ

కలితపదాంబుజ ద్వయము గౌతమపత్ని కొసంగినట్లు నా

తలపున జేర్చికావగదె దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: శంకచక్రాదులతో బ్రకాశించు పద్మరేఖల వలె చిహ్నములు గలవైన మీ పాదముల నహల్య కొసగినట్లు నా భామునందు గూడ నిలుచునట్లు చేయును

జలనిధిలోనదూఱి కుల శైలముమీటి ధరిత్రిగొమ్మునం

దలవడమాటిరక్కసుని యంగముగీటిబలీంద్రు నిన్ రసా

తలమునమాటి పార్ధివక దంబముగూల్చిన మేటిరామ నా

తలపుననాటి రాగదవె దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పరశురామాద్యవతారముల నెత్తినట్టి రామా! నా భావమునందు నిలువగా రమ్ము.

భండన భీముడా ర్తజన బాంధవుడుజ్జ్వల బాణతూణకో

దండకళాప్రచండ భుజ తాండవకీర్తికి రామమూర్తికిన్

రెండవ సాటిదైవమిక లేడనుచున్ గడగట్టి భేరికా

దాండద దాండ దాండ నిన దంబులజాండము నిండమత్తవే

దండము నెక్కి చాటెదను దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: యుద్ధమునందు భయంకరుడు, దుఃఖితులకు జుట్టము, ధనుర్విద్యయందును, భుజబలము నందును పేరు గన్న రాముని వంటి దేవుడింకొకడు లేడు. ఈ విషయము నేను లోకమునకు జాటెదను.

అవనిజ కన్నుదోయి తొగలందు వెలింగెడు సోమ, జానకీ

కువలయనేత్ర గబ్బిచనుకొండల నుండు ఘనంబ మైధిలీ

నవనవ యౌవనంబను వనంబుకున్ మదదంతి వీవెకా

దవిలి భజింతు నెల్లపుడు దాశరథీ కరుణాపయోనిధీ!

భావం: సీత కన్నులను కలువలకు జంద్రుడవు, సీత యొక్క యుబ్బిన స్తనములను కొండల నుండెడి మేఘమవు. సీత యొక్క క్రొంగ్రొత్త యౌవన మను వనమునకు మదించిన యేనుగువంటివాడవు నీవని యిష్టముతో గొలుతును.

ఖరకరవంశజా విను ముఖండిత భూతపిశాచఢాకినీ

జ్వర పరితాపసర్పభయ వారకమైన భవత్పదాబ్జ ని

స్ఫుర దురువజ్రపంజరముజొచ్చితి, నీయెడ దీన మానవో

ద్ధర బిరుదంక మేమఱుకు దాశరథీ కరుణాపయోనిధీ!

భావం: భూత పిశాచాది భయముల బోగొట్టు నవైన నీ పాదముల బ్రవేశించితిని ఇపుడు దీనుల నుద్ధరించువాడవను నీ బిరుదు యొక్క చిహ్నము మఱవకుము.

జుఱ్ఱెద మీక థామృతము జుఱ్ఱెద మీపదకంజతో యమున్

జుఱ్ఱెద రామనామమున జొబ్బిలుచున్న సుధారసంబ నే

జుఱ్ఱెద జుఱ్ఱు జుఱ్ఱు ॱగ రుచుల్ గనువారిపదంబు గూర్పవే

తుఱ్ఱు లతోడి పొత్తిడక దాశరథీ కరుణాపయోనిధీ

భావం: మీ కథామృతమును మీ పాదపద్మములను జుఱ్ఱు కొందును రామనామములో గారుచున్న యమృతరసమును జుఱ్ఱెదను అందలి రుచుల నెఱిగినవారి స్థానమిమ్ము. దుర్మార్గు ల స్నేహ మొసగకుము

ఘోరకృతాంత వీరభట కోటికి గుండెదిగుల్ దరిద్రతా

కారపిశాచ సంహరణ కార్యవినోది వికుంఠ మందిర

ద్వార కవాట భేది నిజదాస జనావళికెల్ల ప్రొద్దు నీ

తారకనామ మెన్నుకొన దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: నీ నామము యమభటులకు గుండె దిగులు కలిగించునది, దరిద్ర పిశాచమును నాశనము చేయునది. నీ భక్తు ల కెప్పటికిని వైకుంఠ ద్వారమున గల తలుపులను బ్రద్దలు గొట్టు నటువంటిది

విన్నపమాలకించు రఘువీర నహిప్రతిలోకమందు నా

కన్నదురాత్ముడుం బరమ కారుణికోత్తమ వేల్పులందు నీ

కన్న మహాత్ముడుం బతిత కల్మషదూరుడు లేడునాకువి

ద్వన్నుత నీవెనాకు గతి దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: నాకన్న దురాత్ముడు ప్రపంచమున లేడు. నీకన్న మహాత్ముడు దేవతలలో లేడు. కావున నాకు నీవె దిక్కు. మరియొకరు కాదు.

పెంపునఁదల్లివై కలుష బృందసమాగమ మొందుకుండు ర

క్షింపనుదండ్రివై మెయు వసించుదు శేంద్రియ రోగముల్ నివా

రింపను వెజ్జువై కృప గుఱించి పరంబు దిరబుగాఁగ స

త్సంపదలీయ నీవెగతి దాశరథీ కరుణాపయోనిధీ. 40

భావం: పోషించుటలో దల్లివి, పాపముల బొందకుండ రక్షించుటలో దండ్రివి, రోగమును వారించుటలో వైద్యుడవై, దయతో శాశ్వతమోక్ష మొసగి రక్షింపుము.

కుక్షినజాండపం క్తు లొన గూర్చి చరాచరజంతుకోటి సం

రక్షణసేయు తండ్రివి పరంపర నీ తనయుండనైన నా

పక్షము నీవుగావలదె పాపము లెన్ని యొనర్చినన్ జగ

ద్రక్షక కర్తవీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: కడుపులో బ్రహ్మాండముల నుంచుకొని చేతనా చేతన జంతువుల బాలించు నీవే నాకు దిక్కు. పాపములెన్ని చేసినను రక్షించు వాడవు నీవే సుమా!

గద్దరియో గిహృత్కమల గంధర సానుభవంబుఁజెంద పె

న్నిద్దవు గండుఁ దేఁటి ధరణీసుత కౌఁగిలిపంజరంబునన్

ముద్దు లుగుల్కు రాచిలుక ముక్తినిధానమురామరాఁగదే

తద్దయు నేఁడు నాకడకు దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: మహాత్ముల హృదయ పద్మములనుండు మకరందమును గ్రోలుదుమ్మెదవంటివాడవు, ముక్తికి నిక్షేపమువంటివాడవు నైన, రామ! నేడు దయతో నా కడకు రమ్ము.

కలియుగ మర్త్యకోటినిను గన్గొ న రానివిధంబో భక్తవ

త్సలతవహింపవో చటుల సాంద్రవిపద్దశ వార్ధి గ్రుంకుచో

బిలిచిన బల్క వింతమఱపీ నరులిట్లనరాదు గాక నీ

తలపున లేదె సీత చెఱ దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: ఈ కలియుగములోని మనుష్యులు నిన్ను గనలేకున్నారో లేక నీకు భక్తు లపై దయలేదో యెఱుంగను. మిక్కిలి విశేషమైన యాపద లను సముద్రములో బడుచు బిలిచినను బలుకకున్నావు. మే మిట్లనగూడదు, సీత పడిన బాధ నప్పుడే మఱచితివా? (మమ్ములను మఱువకు మనుట.)

జనవర మీక థాళి వినసైఁపక కర్ణములందు ఘంటికా

నినద వినోదముల్ సులుపునీచునకున్ వరమిచ్చినావు ని

న్ననయమునమ్మి కొల్చిన మహాత్మునకేమి యొసంగు దోసనం

దననుత మాకొసంగుమయ దాశరథీ కరుణాపయోనిధీ.

భావం: నీ కథలు చెవులతో విన నిష్టపడక గంటలమ్రోఁతల నానందపడు ఘంటాకర్ణా దులకు వరము లిచ్చితివి. నిన్నెప్పుడుఁ గొల్చువారి కే మొసంగితివి. మాకు మోక్ష మిమ్ము.

పాపము లొందువేళ రణపన్నగ భూత భయజ్వారాదులన్

దాపద నొందువేళ భరతాగ్రజ మిమ్ము భజించువారికిన్

బ్రాపుగ నీవుదమ్ము డిరుపక్కియలన్ జని తద్విత్తి సం

తాపము మాంపి కాతురట దాశరథీ కరుణాపయోనిధి!

అగణిత జన్మకర్మదురి తాంబుధిలో బహుదుఃఖవీచికల్

దెగిపడవీడలేక జగతీధర నీపదభక్తి నావచే

దగిలి తరింపగోరితి బదంపబడి నదు భయంభు మాన్పవే

తగదని చిత్తమం దిడక దాశరథీ కరుణాపయోనిధీ!

నేనొనరించు పాపముల నేకములైనను నాదుజిహ్వకుం

బానకమయ్యెమీపరమ పావననామముదొంటి చిల్కరా

మానను గావుమన్న తుది మాటకు సద్గతి జెందెగావునన్

దాని ధరింపగోరెదను దాశరథీ కరుణాపయోనిధీ.

పరధనముల్ హరించి పరభామలనంటి పరాన్న మబ్బినన్

మురిపమ కానిమీఁదనగు మోసమెఱుంగదు మానసంబు

స్తరమదికాలకింకర గదాహతి పాల్పడనీక మమ్ము నేదు

తఱిదరిజేర్చి కాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ.

చేసితి ఘోరకృత్యములు చేసితి భాగవతాపచారముల్

చేసితి నన్యదైవములఁ జేరి భజించిన వారిపొందు నేఁ

జేసిన నేరముల్ దలఁచి చిక్కులఁబెట్టకుమయ్యయయ్య నీ

దాసుఁడనయ్య భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

పరుల ధనంబుఁజూచిపర భామలజూచి హరింపగోరు మ

ద్గు రుతరమానసం బనెడు దొంగనుబట్టి నిరూఢదాస్య ః

స్ఫురితవివేక పాశములఁ జుట్టి భవచ్చరణంబనే మరు

త్తరువునగట్టివేయగ దె దాశరథీ కరుణాపయోనిధీ 50

సలలిత రామనామ జపసార మెఱుంగను గాశికాపురీ

నిలయుడగానుమీచరణ నీరజరేణు మహాప్రభావముం

దెలియనహల్యగాను జగతీవర నీదగు సత్యవాక్యముం

దలపగ రావణాసురుని తమ్ముడగాను భవద్విలాసముల్

దలచినుతింప నాతరమె దాశరథీ కరుణాపయోనిధీ.

పాతకులైన మీకృపకు బాత్రులు కారెతలంచిచూడ జ

ట్రాతికిగల్గె బావన మరాతికి రాజ్యసుఖంబుగల్గె దు

ర్జాతికి బుణ్యమబ్బెగపి జాతిమహత్త్వమునొందెగావునం

దాతవ యెట్టివారలకు దాశరథీ కరుణాపయోనిధీ

మామక పాతక వజ్రము వ్రాన్పనగణ్యము చిత్రగుప్తు లే

యేమని వ్రాతురో? శమనుడేమి విధించునొ? కాలకింకర

స్తోమ మొనర్చెటేమొ? వినజొప్పడ దింతకమున్నె దీనచిం

తామణి యెట్లు గాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ

దాసిన చుట్టూ మా శబరి? దాని దయామతి నేలినావు; నీ

దాసుని దాసుడా? గుహుడు తావకదాస్య మొసంగినావు నే

జేసిన పాపమో! వినుతి చేసినగావవు గావుమయ్య! నీ

దాసులలోన నేనొకఁడ దాశరథీ కరుణాపయోనిధీ!

దీక్షవహించి నాకొలది దీనుల నెందఱి గాచితో జగ

ద్రక్షక తొల్లియా ద్రుపద రాజతనూజ తలంచినంతనే

యక్షయమైన వల్వలిడి తక్కట నామొఱజిత్తగించి

ప్రత్యక్షము గావవేమిటికి దాశరథీ కరుణాపయోనిధీ.

నీలఘనాభమూర్తివగు నిన్ను గనుంగొనికోరి వేడినన్

జాలముసేసి డాగెదవు సంస్తుతి కెక్కిన రామనామ మే

మూలను దాచుకోగలవు ముక్తికి బ్రాపది పాపమూలకు

ద్ధా లముగాదె మాయెడల దాశరథీ కరుణాపయోనిధీ

వలదు పరాకు భక్తజనవత్సల నీ చరితంబు వమ్ముగా

వలదు పరాకు నీబిరుదు వజ్రమువంటిది గాన కూరకే

వలదు పరాకు నాదురిత వార్ధి కి దెప్పవుగా మనంబులో

దలతుమెకా నిరంతరము దాశరథీ కరునాపయోనిధీ.

తప్పులెఱుంగ లేక దురితంబులు సేసితినంటి నీవుమా

యప్పవుగావు మంటి నికనన్యులకున్ నుదురంటనంటినీ

కొప్పిదమైన దాసజను లొప్పిన బంటుకు బటవంటి నా

తప్పుల కెల్ల నీవెగతి దాశరథీ కరుణాపయోనిధీ.

ఇతడు దురాత్ముఁడంచుజను లెన్నఁగ నాఅడిఁగొంటినేనెపో

పతితుఁడ నంటినో పతిత పావనమూర్తివి నీవుగల్ల నే

నితిరుల వేఁడనంటి నిహ మిచ్చిననిమ్ముపరంబొసంగుమీ

యతులిత రామనామ మధు రాక్షర పాళినిరంతరం బహ్వా

ద్గతమని నమ్మికొల్చెదను దాశరథీ కరుణాపయోనిధీ.

అంచితమైననీదు కరుణామృతసారము నాదుపైని బ్రో

క్షించిన జాలుదాననిర సించెదనాదురితంబు లెల్లదూ

లించెద వైరివర్గ మెడలించెద గోర్కులనీదుబంటనై

దంచెద, గాలకింకరుల దాశరథీ కరుణాపయోనిధీ. 60

జలనిధు లేడునొక్క మొగిఁ జక్కికిదెచ్చెశరంబు, ఊతినిం

పలరఁగ జేసెనాతిగఁబ దాబ్జపరాగము, నీ చరిత్రముం

జలజభవాది నిర్జరులు సన్నుతి సేయఁగ లేరు గావునం

దలపనగణ్యమయ్యి యిది దాశరథీ కరుణాపయోనిధీ.

కోతికిశక్యమా యసురకోటుల గెల్వను గాల్చెబో నిజం

బాతనిమేన శీతకరుడౌట దవానలు డెట్టివింత? మా

సీతపతివ్రతా మహిమసేవకు భాగ్యముమీకటాక్షము

ధాతకు శక్యమా పొగడ దాశరథీ కరుణాపయోనిధీ.

భూపలలామ రామరఘుపుంగవరామ త్రిలోక రాజ్య సం

స్థా పనరామ మోక్షఫల దాయక రామ మదీయ పాపముల్

పాపగదయ్యరామ నిను బ్రస్తు తి చేసెదనయ్యరామ సీ

తాపతిరామ భద్రగిరి దాసరథీ కరుణాపయోనిధీ.

నీసహజంబు సాత్వికము నీవిడిపట్టు సుధాపయోధి ప

ద్మాసనుడాత్మజుండు, గమలాలయనీ ప్రియురాలు నీకు సిం

హాసనమిద్ధరిత్రి; గొడుగాక సమక్షులు చంద్రబాస్కరుల్

నీసుమతల్పమాదిఫణి నీవె సమస్తము గొల్చినట్టి నీ

దాసుల భాగ్యమెట్టిదయ దాశరథీ కరుణాపయోనిధీ

చరణము సోకినట్టి శిలజవ్వనిరూపగు టొక్కవింత సు

స్థి రముగ నీటిపైగిరులు దేలిన దొక్కటి వింతగాని మీ

స్మరణ దనర్చుమానవులు సద్గతి జెందిన దెంతవింత? యీ

ధరను ధరాత్మజారమణ దాశరథీ కరుణాపయోనిధీ.

దైవము తల్లిదండ్రితగు దాత గురుండు సఖుండు నిన్నె కా

భావన సేయుచున్నతఱి పాపములెల్ల మనోవికార దు

ర్భావితుజేయుచున్నవికృపామతివైనను కావుమీ జగ

త్పావనమూర్తి భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ

వాసవ రాజ్యభోగ సుఖ వార్ధి ని దేలు ప్రభుత్వమబ్బినా

యాసకుమేర లేదు కనకాద్రిసమాన ధనంబుగూర్చినం

గాసును వెంటరాదు కని కానక చేసిన పుణ్యపాపముల్

వీసరబోవ నీవు పదివేలకు జాలు భవంబునొల్ల నీ

దాసునిగాగ నేలుకొను దాశరథీ కరుణాపయోనిధీ.

సూరిజనుల్ దయాపరులు సూనృతవాదు లలుబ్ధమానవుల్

పేరపతివ్రతాంగనలు విప్రు లు గోవులు వేదముల్ మహా

భారముదాల్పగా జనులు పావనమైన పరోపకార స

త్కార మెఱుంగులే రకట దాశరథీ కరుణాపయోనిధీ!

వారిచరావతారము వారిధిలో జొఱబాఱి క్రో ధ వి

స్త్రా రగుడైన యా నిగమతస్కరవీర నిశాచరేంద్రు నిం

జేరి వధించి వేదముల చిక్కెడలించి విరించికి మహో

దారతనిచ్చితీవెగద దాశరథీ కరుణాపయోనిధీ.

కరమనుర క్తిమందరము గవ్వముగా నహిరాజుద్రాడుగా

దొరకొన దేవదానవులు దుగ్ధపయోధిమథించుచున్నచో

ధరణిచలింపలోకములు తల్లడమందగ గూర్మమై ధరా

ధరము ధరించితీవెకద దాశరథీ కరుణాపయోనిధీ. 70

ధారుణి జాపజుట్టిన విధంబునగైకొని హేమనేత్రుడ

వ్వారిధిలోనదాగినను వానివధించి వరాహమూర్తివై

ధారుణిదొంటికై వడిని దక్షిణశృంగమున ధరించి వి

స్త్రా ర మొనర్చితీవే కద దాశరథీ కరుణాపయోనిధీ

పెటపెటనుక్కు కంబమున భీకరదంత నఖాంతర ప్రభా

పటలము గప్ప నుప్పతిలి భండనవీధి నృసింహభీకర

స్ఫుటపటుశక్తి హేమకశిపు విదళించి సురారిపట్టి నం

తటగృపజూచితీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

పదయుగళంబు భూగగన భాగముల వెసనూని విక్రమా

స్పదమగునట్టిబలీంద్రు నొక పాదమునందల క్రిందనొత్తిమే

లొదవజగత్త్రయంబు బురు హూతునికియ్యవటుండవైనచి

త్పదమలమూర్తి వీవెకద దాశరథీ కరుణాపయోనిధీ

ఇరువదియొక్కమాఱు ధరణీశుల నెల్లవధించి తత్కళే

బర రుధిర ప్రవాహమున బైతృకతర్పణ మొప్పజేసి భూ

సురవరకోటికి ముదము నొప్పడ భార్గవరామమూర్తివై

ధరణినొసంగితీ వెకద దాశరథీ కరుణాపయోనిధీ.

దురమున దాటకందునిమి ధూర్జటివిల్ దునుమాడిసీతనుం

బరిణయమంది తండ్రిపనుప ఘన కాననభూమి కేగి దు

స్తరపటుచండ కాండకులిశాహతి రావణకుంభకర్ణ భూ

ధరముల గూల్చితీ వెకద దాశరథీ కరుణాపయోనిధీ.

అనుపమయాదవాన్వయసు ధాబ్ధిసుధానిధి కృష్ణమూర్తినీ

కనుజుడుగాజనించి కుజనావళినెల్ల నడంచి రోహిణీ

తనయుడనంగ బాహుబల దర్పమున బలరామ మూర్తివై

తనరిన వేల్పువీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

సురలునుతింపగా త్రిపుర సుందరుల వరియింపబుద్ధరూ

పరయగ దాల్చితీవు త్రిపురాసురకోటి దహించునప్పుడా

హరునకుదోడుగా వరశ రాసన బాణముఖో గ్రసాధనో

త్కర మొనరించితీవుకద దాశరథీ కరుణాపయోనిధీ.

సంకరదుర్గమై దురిత సంకులమైన జగంబుజూచి స

ర్వంకషలీల ను త్తమ తురంగమునెక్కి కరాసిబూని వీ

రాంకవిలాస మొప్ప గలి కాకృత సజ్జనకోటికి నిరా

తంక మొనర్చితీవుకద దాశరథీ కరుణాపయోనిధీ.

మనముననూహపోషణలు మర్వకమున్నె కఫాదిరోగముల్

దనువుననంటి మేనిబిగి దప్పకమున్నెనరుండు మోక్ష సా

ధన మొనరింపఁగావలయుఁ దత్త్వవిచారము మానియుండుట

ల్తనువునకు విరోధమిది దాశరథీ కరుణాపయోనిధీ.

ముదమున కాటపట్టు భవ మోహమద్వ దిరదాంకుశంబు సం

పదల కొటారు కోరికల పంట పరంబున కాది వైరుల

న్నదన జయించుత్రో వ విపదబ్ధికినావగదా సదాభవ

త్పదమలనామసంస్మరణ దాశరథీ కరుణాపయోనిధీ. 80

దురిత లతానుసార భయ దుఃఖ కదంబము రామనామభీ

కరతల హేతిచేఁ దెగి వకావకలై చనకుండ నేర్చునే

దరికొని మండుచుండు శిఖ దార్కొనిన శలబాదికీటకో

త్కరము విలీనమైచనవె దాశరథీ కరుణాపయోనిధీ.

హరిపదభక్తినింద్రియజ యాన్వితుడుత్తముఁడింద్రిమంబులన్

మరుగక నిల్పనూదినను మధ్యముఁడింద్రియపారశ్యుడై

పరగినచో నికృష్టు డని పల్కగ దుర్మతినైన నన్ను నా

దరమున నెట్లు కాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ

వనకరిచిక్కు మైనసకు పాచవికిం జెడిపోయె మీనుతా

వినికికిఁజిక్కెఁజిల్వగను వేఁదుఱుఁ జెందెను లేళ్ళు తావిలో

మనికినశించె దేటితర మాయిరుమూఁటిని గెల్వనై దుసా

ధనములనీ వె కావనగు దాశరథీ కరుణాపయోనిధీ.

కరములుమీకుమ్రొక్కులిడ కన్నులు మిమ్మునె చూడ జిహ్వ మీ

స్మరణదనర్పవీనులుభ వత్కథలన్ వినుచుండనాస మీ

యఱుతును బెట్టు పూసరుల కాసగొనం బరమార్థ సాధనో

త్కరమిది చేయవేకృపను దాశరథీ కరుణాపయోనిధీ.

చిరతరభక్తి నొక్కతులసీదళ మర్పణ చేయువాడు ఖే

చరగరు డోరగ ప్రముఖ సంఘములో వెలుగన్ సధా భవత్

సురుచిర ధీంద పాదముల బూజలొనర్చిన వారికెల్లద

త్పర మరచేతిధాత్రిగద దాశరథీ కరుణాపయోనిధీ!

భానుడు తూర్పునందుగను పుట్టినఁ బావక చంద్ర తేజముల్

హీనత జెందినట్లు జగదేక విరాజితమైన నీ పద

ధ్యానము చేయుచున్నఁ బర దైవమరీచులడంగకుండు నే

దానవ గర్వ నిర్దళన దాశరథీ కరుణాపయోనిధీ.

నీమహనీయతత్త్వ రస నిర్ణ యబోధ కథామృతాబ్ధిలో

దామునుగ్రు ంకులాడకవృ థాతనుకష్టముజెంది మానవుం

డీ మహిలోకతీర్థముల నెల్ల మునింగిన దుర్వికార హృ

తామసపంకముల్ విదునె దాశరథీ కరుణాపయోనిధీ.

నీమహనీయతత్త్వ రస నిర్ణ యబోధ కథామృతాబ్ధిలో

దామునుగ్రు ంకులాడకవృ థాతనుకష్టముజెంది మానవుం

డీ మహిలోకతీర్థముల నెల్ల మునింగిన దుర్వికార హృ

తామసపంకముల్ విదునె దాశరథీ కరుణాపయోనిధీ.

కాంచన వస్తు సంకలిత కల్మష మగ్ని పుటంబు బెట్టి వా

రించినరీతి నాత్మ నిగిడించిన దుష్కర దుర్మలత్రయం

బంచిత భక్తియోగ దహ నార్చిఁదగుల్పక పాయునే కన

త్కాంచనకుండలాభరణ దాశరథీ కరుణాపయోనిధీ.

నీసతి పెక్కు గల్మ లిడనేర్చిరి, లోక మకల్మ షంబుగా

నీసుత సేయు పావనము నిర్మిత కార్యధురీణ దక్షుడై

నీసుతుడిచ్చు నాయువులు నిన్న భుజించినఁ గల్గకుండునే

దాసులకీప్సి తార్థముల దాశరథీ కరుణాపయోనిధీ. 90

వారిజపత్రమందిడిన వారివిధంబున వర్తనీయమం

దారయ రొంపిలోన దను వంటని కుమ్మరపుర్వురీతి సం

సారమున మెలంగుచు విచారడైపరమొందుగాదెస

త్కార మెఱింగి మానవుడు దాశరథీ కరుణాపయోనిధీ.

ఎక్కడి తల్లిదండ్రి సుతులెక్కడి వారు కళత్ర బాంధవం

బెక్కడ జీవుఁడెట్టి తను వెత్తిన బుట్టు ను బోవుచున్న వా

డొక్కడెపాప పుణయ ఫల మొందిన నొక్కడె కానరాడువే

ఱొక్కడు వెంటనంటిభవ మొల్లనయాకృప జూడువయ్యనీ

టక్కరి మాయలందిడక దాశరథీ కరుణా పయోనిధీ.

దొరసినకాయముల్కు దిమి తోచినఁజూచిప్రభుత్వముల్సిరు

ల్మెఱపులుగాగజూచిమఱి మేదినిలోఁదమతోడివారుముం

దరుగుటజూచిచూచి తెగు నాయువెఱుంగక మోహపాశము

ల్దరుగనివారికేమిగతి దాశరథీ కరుణాపయోనిధీ.

సిరిగలనాఁడు మైమఱచి చిక్కిననాఁడుదలంచి పుణ్యముల్

పొరిఁబొరి సేయనైతినని పొక్కినఁ గల్గ నెగాలిచిచ్చుపైఁ

గెరలిన వేళఁదప్పికొని కీడ్పడు వేళ జలంబు గోరి త

త్తరమునఁ ద్రవ్వినం గలదె దాశరథీ కరుణాపయోనిధీ.

జీవనమింకఁ బంకమున జిక్కిన మీను చలింపకెంతయు

దావుననిల్చి జీవనమె దద్దయుఁ గోరువిధంబు చొప్పడం

దావలమైనఁగాని గుఱి తప్పనివాఁడు తరించువాఁడయా

తావకభక్తియో గమున దాశరథీ కరుణాపయోనిధీ

సరసునిమానసంబు సర సజ్ఞుడెరుంగును ముష్కరాధముం

డెఱిఁగిగ్రహించువాడె కొల నేకనిసముఁ గాగదుర్దు రం

బరయఁగ నేర్చునెట్లు వికచాబ్దమరంద రసైక సౌరభో

త్కరముమిళింద మొందుక్రియ దాశరథీ కరుణాపయోనిధీ.

నోఁచినతల్లిదండ్రికిఁ దనూభవుఁడొక్కడెచాలు మేటిచే

చాఁచనివాడు వేఱొకఁడు చాచిన లేదన కిచ్చువాఁడునో

రాఁచినిజంబకాని పలు కాడనివాఁడు రణంబులోన మేన్

దాచనివాఁడు భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

శ్రీయుతజానకీరమణ చిన్మయరూప రమేశరామ నా

రాయణ పాహిపాహియని బ్రస్తు తిఁ జేసితి నామనంబునం

బాయక కిల్బిషవ్రజ వి పాటనమందఁగ జేసి సత్కళా

దాయి ఫలంబునాకియవె దాశరథీ కరుణాపయోనిధీ.

ఎంతటిపుణ్యమో శబరి యెంగిలిగొంటివి వింతగాదె నీ

మంతన మెట్టిదో యుడుత మైనిక రాగ్ర నఖాంకురంబులన్

సంతసమందఁ జేసితివి సత్కులజన్మము లేమి లెక్క వే

దాంతముగాదె నీ మహిమ దాశరథీ కరుణాపయోనిధీ.

బొంకనివాఁడెయోగ్యుడరి బృందము లెత్తిన చోటజివ్వకుం

జంకనివాఁడెజోదు రభసంబున నర్థి కరంబుసాఁచినం

గొంకనివాఁడెదాత మిముఁ గొల్చిభజించిన వాఁడె పోనిరా

తంక మనస్కుఁ డెన్న గను దాశరథీ కరుణాపయోనిధీ. 100

భ్రమరముగీటకంబుఁ గొని పాల్పడి ఝూంకరణో కారియై

భ్రమరముగానొనర్చునని పల్కుటఁ జేసి భవాది దుఃఖసం

తమసమెడల్చి భక్తిసహి తంబుగ జీవుని విశ్వరూప త

త్త్వమునధరించు టేమరుదు దాశరథీ కరుణాపయోనిధీ.

తరువులు పూచికాయలగు దక్కుసుమంబులు పూజగాభవ

చ్చరణము సోకిదాసులకు సారములో ధనధాన్యరాశులై

కరిభట ఘోటకాంబర నకాయములై విరజా సము

త్తరణ మొనర్చుజిత్రమిది దాశరధీ కరుణాపయోనిధీ!

పట్టితిభట్టరార్యగురు పాదములిమ్మెయినూర్ధ్వ పుండ్రముల్

వెట్టితిమంత్రరాజ మొడి బెట్టితి నయ్యమకింక రాలికిం

గట్టితిబొమ్మమీచరణ కంజలందుఁ దలంపుపెట్టి బో

దట్టితిఁ బాపపుంజముల దాశరధీ కరుణాపయోనిధీ

అల్లన లింగమంత్రి సుతుడత్రిజ గోత్రజుడాదిశాఖ కం

చెర్ల కులోద్భవుం దంబ్రసిద్ధ డనై భవదంకితంబుగా

నెల్లకవుల్ నుతింప రచియించితి గోపకవీంద్రు డన్ జగ

ద్వల్లభ నీకు దాసుడను దాశరధీ కరుణాపయోనిధీ! 104

Home

Subscribe to: Posts (Atom)

Awesome Inc. template. Powered by Blogger.

తెలుగు పద్యాలు

వేమన శతకం

చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచమైన నదియు గొదవుగాదు
విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: మంచి మనసుతో చేసిన చిన్న పనియైన మంచి ఫలితాన్నిస్తు ంది పెద్ద మర్రిచెట్టుకి కూడ విత్తనము చిన్నదేకదా!

ఆత్మ శుద్ధి లేని యాచారమది యేల
భాండశుద్ధి లేని పాకమేల?
చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మనసు నిర్మలముగా లేనట్లయితే ఆచారములు పాటించతంవల్ల ప్రయోజనం లేదు. పాత్రలు శుభ్రముగాలేని వంట, మనసు స్థిరముగా లేని శివ పూజ వ్యర్ధములే అవుతాయి ఏమీ ప్రయోజనముండదు.

గంగిగోవుపాలు గరిటెడైనను చాలు

కడివెడైన నేమి ఖరము పాలు

భక్తిగలుగు కూడు పట్టెడైననుచాలు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: కడివెడు గాడిదపాలకంటె గరిటెడు ఆవుపాలు మేలును కలిగించును. భక్తితో పెట్టిన కూడు పట్టెడు అయినప్పటికి తృప్తిని కలిగిస్తు ంది

నిక్క మైన మంచినీల మొక్కటి చాల

తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల?

చాటుపద్యములను చాలదా ఒక్కటి

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: తట్టెడు గులకరాళ్ళ కంటె ఒకమంచి నీలము శ్రేష్ఠము. అదే విధముగ వ్యర్ధమైన పద్యముల

తెలుగు కవితలు

Followers

Follow
with Google Friend Connect

There are no followers yet.
Be the first!

Already a member? Sign in

About Me



1092
View my complete profile

తెలుగులో వార్తలు

వంటి ఒక చక్కని చాటు పద్యము శ్రేష్ఠమవుతుంది.

మిరపగింజచూడ మీద నల్లగనుండు

కొరికిచూడు లోనచురుకు మనును

సజ్జను లగునారి సారమిట్లు ండురా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: మిరియపుగింజ మీద నల్లగానుప్పటికి దానిని కొరికిన వెంటనే చురుక్కుమంటుంది. మంచి వారు పైకి ఏవిధముగా కనిపించినప్పటికీ అతనిని జాగ్రత్తగా గమనించినచో అసలు విషయము బయటపడుతుంది.

మృగమదంబు చూడ మీఁద నల్లగనుండు

బరిఢవిల్లు దాని పరిమళంబు

గురువులైన వారి గుణము లీలాగురా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: కస్తూ రి చూడటానికి నల్లగా ఉన్నప్పతికి దాని సువాసన నాలుగు దిక్కులకుపెదజల్లు నట్లు పెద్దలైన వారు బయటికి ఆడంబరముగ కనపడక గొప్ప గుణములు కలవారై ఉండురు.

మేడిపండు చూడ మేలిమై యుండు

పొట్టవిప్పి చూడ పురుగులుండు

బిరికి వాని మదిని బింకమీలాగురా

విశ్వ దాభిరామ! వినుర వేమ!

భావం: అత్తిపండు పైకందముగా కనపడుతుంది. దానిలోపల పురుగులుంటాయి. అదే విధముగ పిరికి వాని ధైర్యము కూడ పైన పటారము లోన లొటారముగ ఉంటుంది.

సేర నన్నవాఁడు సెరజాణ మహిలోన

సేర్తునన్న వాఁడు నింద జెందు

ఊరుకున్న వాఁడె యుత్తమయోగిరా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: తనను ఏమీ రాదు అని చెప్పుకొనే వాడు నిజముగా తేలివైనవాడు. అన్నీ వచ్చుటకు చెప్పువాడు గౌరవాన్ని పొందలేడు. మౌనముగానున్నవాడే ఉత్తమ యోగి అనిపించుకొంటాడు.

నాపై బ్రహ్మానందం కస్సేసాడు , నాతో కూడా అసభ్యంగా ప్రవర్తించాడ...

2 జి స్పెక్ట్రమ్ కేసులో మరో మలుపు. అరుణ్ శౌరీకి సమన్లు.......

YSసమాధి సాక్షిగా.. పేదల కోసం పార్టీ - వై ఎస్ జగన్

ఫీజు బకాయిలపై సర్కారుకు సుప్రీం కోర్టు మొటిక్కాయ్......

క్రికెట్ ప్రపంచకప్ గ్రూపులు మరియూ షెడ్యుల్ వివరాలు.

దేశంలో జోరందుకున్న క్రికెట్ ఫీవర్...!!

భాను కిరణ్ లీలలు సామాన్యమైనవి కాదు ... మీకోసం మరిన్ని లీలలు...

ఎన్టీఆర్ శక్తి స్టోరీ లైన్ లీక్..!!

సర్కార్ కి K.C.R మెగా షాక్ .....!! అంబుల పొదిలో మరో అస్త్ర...

వార్మప్ మ్యాచ్‌లో అదరగొట్టిన భారత్

ముమ్మరంగా టీమిండియా వరల్డ్‌కప్ ప్రిపరేషన్...!!

స్విస్ బ్యాంకుల్లో భారీగా బ్లాక్ మ...

మార్చిలోనే పార్టీని ప్రకటిస్తా: వైయస్ జగన్

ధోని షాక్ .... ప్రపంచ కప్ కు ఇంకా ప్రిపేర్ కాలేదు ......!!

జగపతిబాబు (BLACK MONEY) బ్లాక్మనీ పూర్తి డీటేల్స్........

వైయస్ జగన్ టీమ్ READY : అంబటి రాంబాబు, భూమనలకు పెద్ద పీట.

Tolly wood actress * kajal agarwal * has stricked a jack...

నేట్లో మడతకాజ పెట్టనున్న అల్లరి నరేష్..!!

ఈడెన్ గార్డెన్ పై వీడిన సస్పెన్స్...!! కోల్‌కత "ఈడెన్ గార్డె...

తెలంగాణ విషయంలో K.C.R ఎందుకు చతికిలబడ్డా డు

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అద్భుతం కుర్చీలో పావురం ఆకారం...

కోడిపందానికి రాం చరణ్ తేజ సరిపోతాడా....!!

జగన్ కారణంగా కేంద్ర ప్రభుత్వం కూలే పరిస్థి తి..!!

నోరు తెరిస్తే చాలు పచ్చి బూతులు మాట్లా డుతున్న" మంచు లక్ష్మి...

జగనే నిజమైన హీరో.....!!

గంగ పాఱు నెపుడు కదలని గతితోడ

ముఱికి వాగు పాఱు మ్రోఁతతోడ

పెద్ద పిన్నతనము పేరిమి యీలాగు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: గొప్పదైన గంగానది కూడ ప్రశాంతంగా ప్రవహిస్తు ంది చిన్నదైన మురికి కాలువ పెద్ద శబ్ధం చేస్తూ ప్రవహిస్తు ందిగొప్పవారికి, నీచునికి ఈ రకమైన భేదమే ఉన్నది.

నిండునదులు పారు నిల్చి గంభీరమై

వెఱ్ఱివాగు పాఱు వేగబొర్లి

అల్పుడాడు రీతి నధికుండు నాడునా

విశ్వదాభిరామ! వినుర వేమ! 10

భావం: ఓ వేమా ! నీటితో నిండియున్న నదులు గంభీరముగ నిల్లిచి ప్రవహించుచుండును. చిన్న సెలయేరులు పైకి పొర్లి వేగముగ ప్రవహించుచుండును. చెడ్డగుణములు గలవారు మాటలాడినంతటి తొందరగా, మంచిగుణములు గలవారు మాట్లా డరు

అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను

సజ్జనుండు బల్కు చల్లగాను

కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా

విశ్వ దాభిరామ! వినుర వేమ!

భావం: ప్రపంచములొ ఉన్న జనులకు ప్రియమైన పలుకులతో ఆనందము కలిగించు వేమనా! అల్పుడు శాంతముతో మాట్లా డతాడు కంఘు ధ్వని చేసినట్లు గా బంగాము ధ్వని చేయదుకదా? అల్పుడు కంచుతోనూ, సజ్జనుడు బంగారముతోనూ సమానము.

కులము లోన నొకడు గుణవంతుడుండిన

కులము వెలయు వాని గుణము చేత

వెలయు వనములోన మలయజంబున్నట్లు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: కులములో ఒక వ్యక్తి గుణవంతుడన్నట్లయితే ఆ కులమంతా అతనివలన గౌరవాన్ని పొందుతుంది. వనములో ఒక్క మంచి గంధపు చెట్టు ఉన్నప్పటికీ ఆ వనమంతా వాసన

పెదజల్లు తుంది

పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు

మాటకన్న నెంచ మనసు దృఢము

కులముకన్న మిగుల గుణము ప్రధానంబు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: పూజపునస్కారముల కంటె బుద్ధి ప్రధానము మాటకంటె మనసు ప్రధానము. కులముకంటె గుణము ప్రధానము.

ఉత్తముని కడుపున నోగు జన్మించిన

వాఁడె చెఱకు వాని వంశమెల్లఁ

జెఱకు వెన్నుపుట్టి చెరపదా! తీపెల్ల

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: చెరకు మొక్క చివర కంకిపుట్టి చెరకు యొక్క తీపిని చెరచునట్లు గా! ఉత్తమ వంశములో దుష్టుడు పుట్టిన ఆ వంశము యొక్క గౌరవము నశించును

కులములోన నొకఁడు గుణహీనుఁడుండిన

కులము చెడును కాని గుణము వలన

వెలయు జెఱకునందు వెన్ను వెడలి నట్లు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: చెరకు గడకు చివర వెన్నులడితే చప్పబారినట్లు గా గుణహీనుడైనవ్యక్తి వలన ఆ కులమంతా చెడిపోవును.

రాముఁడొకఁడు పుట్టి రవికుల మీడేర్చె

కురుపతి జనియించి కులముఁ జెఱచె

ఇలనుఁ బుణ్యపాప మీలాగు గాదొకో

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: రాముని పుట్టుకతో రఘువంశము ఉద్ధరింపబడింది దుర్యోధనుని పుట్టుకతో కురువంశము నశించింది. ప్రపంచములో పుణ్య పాపములు విధముగానే ఉంటాయి.

హీనగుణమువాని నిలుజేరనిచ్చిన

నెంతవానికైన నిడుము గలుగు

ఈఁగ కడుఁపు జొచ్చి యిట్టట్టు సేయదా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: నీచుణ్ణి ఇంటిలో పెట్టిన ఎటువంటి వానికైన కష్టము కలుగుతుంది ఈగ కడుపులోకి వెళితె వికారమును కలిగిస్తు ంది

వేరుపురుగుచేరి వృక్షంబుజెఱచుఁను

చీడ పురుగు జేరి చెట్టుఁజెఱచుఁ

కుత్సితుండు చేరి గుణవంతుఁజెఱచురా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: వేరువురుగు పెద్ద వృక్షాన్ని పాడుచేస్తు ంది చీడ పురుగు చిన్న చెట్టు ని నశింపజేస్తు ంది చెడ్డవాడు గుణవంతుని చేరి అతన్ని నాశనము చేస్తా డు

హీనుఁడెన్ని విద్యలు నేర్చినఁగాని

ఘనుఁడుఁగాడు హీనజనుఁడె కాని

పరిమళములు మోయ ఖరము తా గజమౌనె

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: నీచుడైన వ్యక్తి ఎంత చదువు చదివినా అతడు గొప్పవాడుకాలేడు. సుగంధ ద్రవ్యములు మోసినంత మాత్రాన గాడిద ఏనుగు కాలేదు.

విద్యలేనివాడు విద్వాంసు చేరువ

నుండగానె పండితుండు గాడు

కొలని హంసలకడ గొక్కెర లున్నట్లు

విశ్వదాభిరామ! వినుర వేమ! 20

భావం: హంసలతో కలిసినంత మాత్రమున కొంగమారనట్లు గా పండితులతో కలిసినప్పటికి మూర్ఖుడు మారడు.

అల్పజాతి వాని కధికార మిచ్చిన

దొడ్డవారినెల్ల తొలగగొట్టు

చెప్పు తినెడు కుక్క చెరకు తీపెరుగునా?

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: దుష్టునకు అధికారము నిచ్చిన యెడల మంచి వారందరినీ వెడల కొట్టును చెప్పుతినెడి కుక్క, చెరకుతీపియేరుగదు.

అల్పుఁ డైన వాని కధిక భాగ్యము గల్గ

దొడ్డవారి దిట్టి తొలగఁ గొట్టు

అల్పబుద్ధి వా డధికుల నెఱఁగునా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మూర్ఖునికి సంపదగలిగినట్లయితే పెద్ద వారినందరిని తిరస్కరించి తిరుగుతాడు. అల్పుడైన వానికి గొప్ప వారి యొక్క శక్తి గురించి ఏమి తెలుస్తుంది

ఎద్దు కైనఁగాని యేడాది తెల్పిన

మాట దెలసి నడచు మర్మ మెఱిఁగి

మొప్పె తెలియలేడు ముప్పదేండ్లకునైన

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఒక సంవత్సరముపాటు బోధించినట్లైతే ఎద్దు కూడ మర్మములను తెలిసికొని నడుచుకుంటుంది. కాని ముప్పై సంవత్సరాల నేర్పినప్పటికీ మూర్ఖుడు తెలిసికొనలేడు.

ఎలుకతోలుఁదెచ్చి యేడాది యుతికిన

నలుపు నలుపేగాని తెలుపురాదు

కొయ్యబొమ్మను దెచ్చి కొట్టినఁ బలుకునా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఎలుక తోలు ఎంతసేపు ఉతికినప్పటికీ అది తెలుపుగా మారదు. కర్రతో చేసిన బొమ్మ ఎంత కొట్టినప్పటికీ మాట్లడదు.

పాము కన్న లేదు పాపిష్టి జీవంబు

అట్టి పాము చెప్పినట్లు వినును

ఖలుని గుణము మాన్పు ఘను లెవ్వరును లేరు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: పాములవంటి పాపిష్టి జీవికూడ ఏదైన చెపితే వింటుంది కాని మూర్ఖునికి ఎంత చెప్పిన అతని గుణము మారదు.

వేము పాలుపోసి ప్రేమతో బెంచిన

చేదువిరిగి తీపజెందబోదు

ఓగు నోగెగాక యుచితజ్ఞు డెటులౌను

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: వేప చెట్టు కి పాలు పోసి పెంచినప్పటికి చేస్దు విరిగి తీపెక్కదు అదే విధంగా చెడ్డవాడు చెడ్డవాడే కాని మంచివాడు కాలేడు.

ముష్టి వేపచెట్లు మొదలంట ప్రజలకు

పరగ మూలికకుఁ బనికివచ్చు

నిర్దయాత్మకుండు నీచుఁడెందునకౌను

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఎంత పంచదార పోసి వండినప్పటికి పాపరపండ్లలో తీపి ఎక్కదు. అదే విధముగ దోష్టులకు మంచి గుణము అలవడదు.

పాలు పంచదార పాపర పండ్లలోఁ

జాలఁబోసి వండఁ జవికిరావు

కుటిల మానవులకు గుణమేల కల్గు రా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఎంత పంచదార పోసి వండినప్పటికి పాపరపండ్లలో తీపి ఎక్కదు. అదే విధముగ దోప్పులకు మంచి గుణము అలవడదు.

పాల నీడిగింట గ్రోలుచునుండెనా

మనుజులెల్లఁగూడి మద్యమండ్రు

నిలువఁదగని చోట నిలువ నిందలు వచ్చు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఈడిగవాని ఇంటిలో పాలు తగినా అవి మద్యమని లోకులు భావిస్తా రు నిలువ గూడని స్థలములో నిలిస్తే అపకీర్తి కలుగుతుంది

కానివాతోడఁ గలసి మెలఁగుచున్నఁ

గానివానిగానె కాంతు రవని

తాటి క్రింద పాలు ద్రాగిన చందమౌ

విశ్వదాభిరామ! వినుర వేమ! 30

భావం: పనికిరానివానితో తిరిగిన వారిని అందరూ పనికిరానివానిగానే చూస్తా రు తాటిచెట్టు కింద పాలు త్రాగినప్పటికి కల్లు త్రాగినట్లు గానే అందరూభావిస్తా రు

తామసించి చేయఁదగ దెట్టికార్యంబు

వేగిరింప నదియు విషమెయగును

పచ్చికాయదెచ్చి బడవేయ ఫలమౌన ?

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: కోపముతో ఏపనీ చేయకూడదు. అలా చేసినట్లై ఆపని జరగదు వ్యతిరేకంగా కూడ జరుగుతుంది. పచ్చికాయనుతెచ్చి మూసలో వేసినంత మాత్రాన అది పండు కాదుగదా!

కోపముననను ఘనత కొంచమైపోవును

కోపమును మిగులఁగోడు గలుగుఁ

గోపమడచెనేని గోర్కెలునీడేరు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: కోపము వలన గొప్పతనము నశించటమే గాక దుఃఖము కలుగుతుంది. కోపమును తగ్గించుకొన్న యెడల అన్ని కోరికలు ఫలిస్తా యి

నీళ్ళలోన మొసలి నిగిడి యేనుఁగు దీయు

బయట కుక్కచేత భంగపడును

స్థా నబలిమిగాని తన బలిమి కాదయా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: నీటిలో నున్నపుడు మొసలి ఏనుగును కూడ జయింస్తుంది కాని బయట కుక్కను కూడ ఏమి చేయలేదు. అది స్థానమహిమేకాని తనమహిమకాదు

నీళ్ళలోన మీను నిగిడి దూరముపారు

బైట మూరుడైన బారలేదు

స్థానబల్మిగాని తనబల్మి కాదయా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: నీటిలో స్వేచ్చగ సంచరించే చేప భూమి మీదకు రాగానే చనిపోతుంది. అదిస్థాన మహిమకాని తనమహిమ మాత్రం కాదుకదా!

నీళ్ళమీదనోడ తిన్నగఁబ్రాకు

బైట మూరుడై బారలేదు

నెలవు దప్పుచోట నేర్పరి కొఱగాడు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: నీటిమీద ఏ ఆటంకము లేకుండ తిరిగి ఓడ భూమి పై ఒక మూరెడు కూడ వెళ్ళలేదు. ఎంత నేర్పరి అయినప్పటికీ తన స్థానము మారిన పనికి రాని వాడవుతాడు

కులము లేని వాడు కలిమిచే వెలయును

కలిమిలేనివాని కులము దిగును

కులముకన్న భువిని కలిమి ఎక్కువ సుమీ

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: తక్కువ కులము వాడైనప్పటికి ధనమున్నట్లయితే అతడు గౌరవాన్ని పొందును. ధనము లేనట్లయితే ఉన్నత కులస్థుడు కూడ రాణింపదు కాబట్టి కాలముకంటే ధనము ఎక్కువ

కులము గలుగువాఁడు గోత్రంబు గలవాఁడు

విద్యచేత విఱ్ఱవీగువాఁడు

పసిడి గలుగువాని బానిస కొడుకులు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మంచి కులము గలవాడు , మంచి గోత్రముకలవాడు, చదువు కలిగిన వాడు బంగారము గలవానికి బానిసలవు అవుతారు. లోకములో ధనమే ప్రధానము.

కనియు గానలేఁడు కదలింపఁడా నోరు

వినియు వినగలేడు విస్మయమున

సంపద గలవాని సన్నిపాతంబిది

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ధనమున్నవాడు సన్నిపాత రోగం వచ్చిన వచ్చినవలె ఎవరైన తనని చూచిన చూడనట్లు గా , వినినప్పటికీ విననట్లు గా నటిస్తా డు

ఏమి గొంచువచ్చె నేమితాఁ గొనిపోవుఁ

బుట్టువేళ నరుడు గిట్టువేళ

ధనము లెచటికేగు దానెచ్చటికినేగు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: మనిషి పుట్టింపుడు తన కూడ తీసికొని రాలేదు. చనిపోయినప్పుదు కూద ఏమి తీసికొని వెళ్ళలేడు తానెక్కదికిపోతడో, సంపదలు ఎక్కడికి పోతాయో తెలియక లోభియై గర్వించటం వ్యర్థము.

తనువ దెవరి సొమ్ము తనదని పోషించి

ద్రవ్య మెవరిసొమ్ము దాచుకొనఁగ

ప్రాణ మెవరిసొమ్ము పారిపోవక నిల్వ

విశ్వదాభిరామ! వినుర వేమ! 40

భావం: తనస్వంతమని పోషించుటకు ఈ సరీరము ఎవరిదీకాదు. దాచినపెట్టుటకు ధనము ఎవరిదీకాదు. పారిపోకుండ నిలుచుటకు ఈ ప్రాణము ఎవరిదీకాదు. ఇవి ఏమియు శాశ్వతములు కావు.

గొడ్డు టావు బదుక గుండ గొంపోయిన

పాలనీక తన్ను పండ్లు రాల

లోభివాని నడుగ లాభంబు లేదయా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: గొడ్డు బోతైన ఆవు దగ్గరకి పాలుపితకటానికి కుండను తీసికొనివెళ్తే పండ్లురాలేటట్టు తన్నుతుంది కాని పాలు ఇవ్వదు అదే విధముగా లోభిని యాచించటం కూడ వ్యర్థము.

మేక కుతికబట్టి మెడచన్ను గుడవంగ

ఆఁకలేల మాను ఆశగాక

లోభివాని నడుగ లాభంబు లేదయా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మేక మెడకిందనున్న చన్నులను కుడిచిన పాలు దొరకవు. ఇదే రీతిగాలోభిని యాచించిన ప్రయోజనముండదు.

పెట్టిపోయలేని వట్టి నరులు భూమిఁ

పుట్టనేమి వారు గిట్టనేమి

పుట్టలోనఁ జెదలు పుట్టవా గిట్టవా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఎదుటి వారికి సహాయము చేయనివాడు పుట్టినా చచ్చినా ఒకటే పుట్టలో చెదలు పుట్టినా, చచ్చినా ఒకటే కదా!

ఆశచేత మనుజు లాయువు గలనాళ్ళు

తిరుగుచుండ్రు భ్రమను ద్రిప్పలేక

మురికి భాండమందు ముసుగు నీగల భంగి

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఆయువు ఉన్నంత కాలము మనుష్యులు ఆశ వదలలేక కాలము గడుపుచుందురు. మురికి కుండలో ఈగలు ముసిరినట్లే వారు సంచరించుదురు

నీళ్ళలోని చేప నెరి మాంస మాశకు

గాల మందు చిక్కి గూలినట్లు

ఆశ బుట్టి మనుజు డారీతి చెడిపోవు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం:

ఆశ పాపజాతి యన్నింటికంటెను

ఆశచేత యతులు మోసపోరె

చూచి విడుచువారె శుద్ధా త్ములెందైన

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఆశ చాలా పాపమయినది. అశచే మునులు సహితము చెడిపోయిరి. ఆ ఆశను విడిచినవారే నిష్కల్మషమయిన మనసు గలవారు.

అన్నిదానములను నన్నదానమె గొప్ప

కన్నతల్లికంటె ఘనములేదు

ఎన్న గురునికన్న నెక్కుడులేదయా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: అన్ని దానములకంటె అన్నదానము గొప్పది. కన్నతల్లి కంటె మించినదిలేదు. గురువుకంటె గొప్పదిలేదు.

ఆశకోసి వేసి యనలంబు చలార్చి

గోఁచి బిగియగట్టి గుట్టు దెలసి

నిలిచి నట్టివాఁడె నెఱయోగి యెందైన

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఆశ వదలి , ఆశలను అగ్ని చల్లా ర్చుకొని కామమువదలి గోచిబిగించి కట్టి, జ్ఞానము తెలుసుకొనువాడే నేర్పరియైన యోగి.

కనకమృగము భువిని గద్దు లేదనకను

తరుణి విడిచి చనియె దాశరధియు

తెలివిలేనివాడు దేవుడెట్లా యెరా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: భూమిపై బంగారులేళ్ళు వున్నవో లేవో అని ఆలోచింపకయే శ్రీరాముడు భార్యను విడచి ఆ లేడి వెంటబడెను. ఆ మాత్రము తెలుసుకొన లేనివాడు దేవుడెట్లయ్యెను?

చచ్చిపడిన పశువు చర్మంబు కండలు

పట్టి పుఱికి తినును పరగ గ్రద్ద

గ్రద్ద వంటివాడు జగపతి కాడొకో

విశ్వదాభిరామ! వినురవేమ! 50

భావం: గ్రద్ద చనిపోయిన పశువుయొక్క చర్మమును , కండలను ఊడబెరికి తినును, ఈ రాజులును ఆ గ్రద్దవంటివారే కదా.

ఆలను బుగ్గ పుట్టినప్పుడే క్షయమౌను

గలలఁ గాంచులక్ష్మి గనుటలేదు

ఇలను భోగభాగ్య మీతీరు గాదొకో

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: కెరటములో బుట్టిన బుడగలు అప్పుడే నిశించును. కలలోకనబడులక్ష్మిని పొందలేము. ఈభూమిలో భోగభాగ్యములుకూడా ఇట్టివేకదా!

కోతి నొనరదెచ్చి కొత్త పుట్టము గట్టి

కొండముచ్చులెల్ల గొలిచినట్లు

నీతిహీనునొద్ద నిర్భాగ్యుడుండుట

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: కొండముచ్చులు కోతిని తెచ్చి , క్రొత్తవస్త్రమునట్టి పూజించినట్లే నిర్భాగ్యులు గుణము లేనివారిని కొలుచుచుందురు.

కల్లలాడువాని గ్రామకర్త యరుగు

సత్యమాడువాని స్వామి యరుగు

బెక్కుతిండపోతుఁబెండ్లా మెరుంగురా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: అబద్ధమాడు వానిని గ్రామపెద్ద తెలుసుకొనును. సత్యవంతుని భగవంతుడు తెలుసుకొనును. తిండిపోతుని భార్య యెరుగును.

కల్ల నిజమెల్ల గరకంఠు డెరుగును ,

నీరు పల్లమెరుగు నిజముగాను

తల్లితానెరుగు తనయుని జన్మంబు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: నీరు పల్లమెరుగును , సత్యము అసత్యము భగవంతుడు తెలుసుకొనును. కుమారుని పెట్టు క తల్లికే తెలుసును

మైలకోకతోడ మాసినతలతోడ

ఒడలు మురికితోడ నుండెనేమి

అగ్రకులజుడైన నట్టిట్టు పిల్వరు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మాసిన చీరతోను , మాసినతలతోను, మురికిగాయున్న శరీరముతోనువున్నచో గొప్పకులమునందు బుట్టినవారినయినను హినముగాచూతురు.

ఉప్పులేనికూర హీనంబు రుచులకు

పప్పులేని తిండి ఫలములేదు

యప్పులేనివాడె యధిక సంపన్నుండు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఉప్పులేని కూర రుచిగావుండదు. పప్పులేని భోజనము బలవర్ధకముకాదు. అప్పులేనివాడే ధనవంతుడు.

చెట్టు పాలు జనులు చేదందు రిలలోన

ఎనుపగొడ్డు పాలదెంత హితవు

పదుగురాడుమాట పాటియై ధరజెల్లు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఈ ప్రపంచములో జనులు చెట్లపాలు మంచివి గావందురు. గేదెపాలు వారికి హితముగా నుండును. ఈ ప్రపంచములో పదిమందీ ఆడుమాటయే చెల్లు ను

పట్టు పట్టరాదు పట్టి విడువరాదు

పట్టేనేని బిగియ బట్టవలయు

బట్టివిడుచుకన్న బరగ జచ్చుటమేలు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: పట్టుదలయే వహింపరాదు. వహించినచో ఆ పట్టు వదలరాదు. పట్టినపట్టు నడిమిలోనే విడచుటకంటే మరణము మేలు.

తప్పులెన్నువారు తండోపతండంబు

లుర్విజనులకెల్ల నుండు తప్పు

తప్పులెన్నువారు తనతప్పులెరుగరు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఇతరుల తప్పులను పట్టుకొనువారు, అనేకులు గలరు. కాని తమ తప్పులను తాము తెలుసుకొనలేరు.

అనగ ననగ రాగ మతిశయిల్లుచునుండు

తినగ తినగ వేము తియ్యనుండు

సాధనమున పనులు సమకూరు ధరలోన

విశ్వధాభిరామ! వినుర వేమ! 60

భావం: తరచుగ పాడుచుండిన కంఠధ్వని మాధుర్యముగ నుండును. ప్రతిదినము తినుచుండిన వేపవేరైనను తియ్యగ నుండును. ప్రయత్నము చేయచుండిన పనులు నేరవేరును. ఈ ప్రపంచమున పద్ధతులు యీ విధముగ ఉండును.

తమకుగల్గు పెక్కు తప్పులునుండగా

ఓగు నేరమెంచు నొరులగాంచి

చక్కిలంబుగాంచి జంతిక నగినట్లు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: తనయందు అనేక్ తప్పులు పెట్టుకొని, దుర్మార్గు లు ఇతరుల తప్పులను యెన్నుచుదురు చక్కిలమునుచూచి జంతిక నవ్వినట్లు వుండును కదా!

ఇనుము విరిగె నేని యిరుమారు ముమ్మారు

కాచి యతుకవచ్చు క్రమముగాను

మనసు విరిగెనేని మరియంట నేర్చునా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఇనుము విరిగిన కాల్చి , అతుకవచ్చును, మనసు విరిగినచో మరల అంటించుట ఎవరితనము కాదు.

ఒరుని చెరచదమని యుల్లమం దెంతురు

తమకుచే టెరుగని ధరణి నరులు

తమ్ము జెఱచువాడు దేవుడు లేడొకో

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఇతరులను పాడుచేయవలెయునని కొందరు ఆలోచనచేయుదురు. కాని, తమకు కలుగు ఆపదలను గ్రహింపలేరు. ఒకరిని పాదుచేయ వలయుననిన, భగవంతుడు వారినే పాడుచేయును.

కానివాని చేతగాసు వీసంబిచ్చి

వెంటదిరుగువాడె వెఱ్ఱివాడు

పిల్లి తిన్న కోడి పిలిచిన పలుకునా

విశ్వదాభిరామ! వినురవేమ.

భావం: దుర్మార్గు ని చేతికి ధనముయిచ్చి, దానికై మరల అతని వెంట తిరుగుట తెలివితక్కువతనము. పిల్లిమ్రింగినకోడి పిలిచిననూ పలుకదుకదా.

మాటలాడనేర్చి మనసు రాజిలజేసి

పరగఁ బ్రియము చెప్పి బడలకున్న

నొకరి చేత సొమ్ము లూరక వచ్చువా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఇతరులకు సంతోషము కలుగునట్లు మాటలాడు విధానము నేర్చుకొని వారి మనస్సు ఆనందపరచి, శ్రమపడకుండ వారి నుండి చేతిలో సొమ్ము తేరగనే రాదు.

చంపదగినయట్టి శత్రువు తనచేత

జిక్కెనేని కీడు సేయరాదు

పొసగ మేలు చేసి పొమ్మనుటె చాలు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: చంపదగినట్టి శత్రువు తన చేతిలో చిక్కిననూ, అపకారము చేయక, దగిన ఉపకారమునే చేసి విడిచిపెట్టుట మంచిది

వాన గురియకున్న వచ్చును క్షామంబు

వాన గురిసెనేని వరదపారు

వరద కరవు రెండు వలసతో సెరుగుడీ

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: వానగురియనచో కరువు వచ్చును , వానకురిసిన వరద వచ్చును. వరదా కరువూ రెండునూ కదాని వెంటా మరియొకటి వచ్చునని తెలుసుకొనవలెను.

పుట్టిన జనులెల్ల భూమిలో నుండిన

పట్టునా జగంబు వట్టిదెపుడు

యముని లెక్క రీతి అరుగుచు నుందురు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: పుట్టిన వారందరూ మరణించనిచో యీ భూగోళము పట్టదు. యమునిలెక్క ప్రకారము ఒకరి తరువాత ఒకరుచనిపొవుచునే యుందురు.

వాన రాకడయును బ్రాణాంబు వోకడ

కానబడ దదెంత ఘనునికైన

కానపడిన మీద కలియెట్లు నడచురా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఈ కలియుగములో వానరాకడ , ప్రాణము వోకడ ముందుగా యెవరునూ తెలుసుకొనలేరు. ఇది కలియుగ ధర్మము.

చిప్పబడ్డ స్వాతిచినుకు ముత్యంబాయె

నీటిబడ్డ చినుకు నీటఁగలిసె

బ్రాప్తిగల్గు చోట ఫలమేల తప్పురా

విశ్వదాభిరామ! వినురవేమ! 70

భావం: స్వాతికార్తిలో ముత్యపు చిప్పలో పదినచినుకు ముత్యమగును నీటబదినది నీటిలో కలిసిపోవును. ప్రాప్తించుచోట ఫలము తప్పదు

ఎన్నిచోట్లు తిరిగి యేపాట్లు పడినను

అంటనియ్యక శని వెంటదిరుగు

భూమి క్రొత్తలైన భుక్తులు క్రొత్తలా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఎన్నిచోట్ల తిరిగి ఎన్ని కష్టములు పడినను, లాభము కలుగునీయక శని వెంటాడి తిరుగుచుండును. తమ ప్రదేశము క్రొత్తదైననూ, తినువారు క్రొత్తవారు కాదుగదా.

కర్మ మధికమై గడచి పోవగరాదు

ధర్మరాజు దెచ్చి తగని చోట

గంకుబటుఁ జేసిఁ గటకటా దైవంబు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: పూర్వజన్మమున చేసిన కర్మ అనుభవింపక తప్పదు. ధర్మరాజు వంటివాడు. ఒక సామాన్యమైన చిన్నరాజు దగ్గర కొంతకాలము కంకుభట్టుగా వుండెను.

అనువుగాని చోట అధికుల మనరాదు ,

కొంచెముండుటెల్ల కొదువ కాదు

కొండ అద్దమందు కొంచమై యుండదా ?

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: విలుగానిచోట అధికుదనని సంచరించరాదు. సామాన్యముగనుండుట నీచముగాదు. అద్దములో కొంత చిన్నదిగ కంపించిననూ అసలు చిన్నది కాదుగకా.

ఇమ్ము దప్పువేళ నెమ్మెలన్ని యుమాని

కాలమొక్కరీతి గదపవలయు

విజయ డిమ్ము దప్పి విరటుని గొల్వడా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: చెడ్డకాలము వచ్చినపుడు భోగములన్నియు వదులుకొని సామాన్యముగ కాలము గడుపవలయును. అర్జునుడు రాజ్యము పోగొట్టుకొని విరాటరాజు కొలువులో చేరెనుగదా.

చిక్కియున్నవేళ సింహాబునైనను

బక్కకుక్క కరచి బాధచేయు

కలిమిలేనివేళఁ బంతంబు చెల్లదు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: బలము బలము లేనప్పుడు సింహమునైనను బక్కకుక్క కరచి బాధపెట్టును సక్తిలేనప్పుడుపంతంములకుపోకతలవంచుకొని తిరుగుటమంచిది

లక్ష్మి యేలినట్టి లంకాధిపతి పురి

పిల్ల కోతి పౌజు కొల్ల పెట్టెఁ

జేటు కాలమయిన జెఱుప నల్పులె జాలు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: గొప్ప ధనవంతుడైన రావణుని లంకను సామాన్యమైన కోతులు నాసనము చేసెను. చెడ్డకాలము వచ్చినప్పుదు సామాన్యులైనను అపకారము చేయుదురు.

మొదట ఆశపెట్టి తుదిలేదుపొమ్మను

పరలోభులైన పాపులకును

ఉసురు తప్పకంటు నుండేలు దెబ్బగా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: మొదట ఉపకారము చేసెదననిచెప్పి , త్రిప్పిత్రిప్పి తరువాత పొమ్మను లోభులకు, అపకారము వుండేలు దెబ్బవలె తప్పక తగులును.

ఇచ్చువానియొద్ద నీయని వాడున్న

ఇచ్చుగాని యీవి సాగనీడు

కల్పతరువు క్రింద గచ్చ చెట్టున్నట్లు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: దాతదగ్గర లోభిచేరినచో, చచ్చినను ధర్మము, పరోపకారము చేయనీయుడు. సకల కోరికలనిచ్చు కల్పవృక్షము క్రింద ముండ్లపొదవుండినచో కల్పవృషము దగ్గరకు పోనీయదుగదా.

అరయ నాస్తియనక యడ్డు మాటాడక

పట్టుపడక మదిని దన్ను కొనక

తనది గాదనుకోని తాబెట్టునదె పెట్టు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఆలోచింపగా , లేదనక అడ్డు చెప్పక తట్టుపడక మనస్సులో"యీయనా ? వద్దా ! అని ఆలోచింపక తనది కాదని ఇతరులకు పెట్టుటే మంచిదే

ధనము కూడబెట్టి దానంబు చేయక

తాను దినక లెస్స దాచుకొనగ

తేనె టీగ గూర్చి తెరువరి కియ్యదా

విశ్వదాభిరామ! వినురవేమ! 80

భావం: ధనము సంపాదించి , దానమీయక, తాను తినక, దాచుకొనుట, తేనెటీగ తేనెను ప్రోగుచేసి బాటసారికి యిచ్చునట్లు గనే ఇతరుల పాలు చేయుట అగును

కొంకణంబు పోవఁ గుక్క సింహము కాదు

కాశి కరుగఁ బంది గజము కాదు

వేరుజాతి వాడు విప్రుండు కాలేడు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: కేరళ దేశము పోయిననూ కుక్క సింహము కాలేదు. కాశీకి పోయినను పంది యేనుగు కాలేదు. ఇతర కులము వారు బ్రహ్మణులు కాలేరు.

తవిటి కరయ వోయ దండులంబులగంప

శ్వాన మాక్రమించు సామ్యమగును

వైశ్వవరుని సొమ్ము వసుధ నీచుల కబ్బు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: తవుడును చూచుటకు బోవగా బియ్యము గంప కుక్క తినివేసినట్లు గ, వైశ్యునిసొమ్ము నీచుల పాలగు చుండును.

దాత కాని వాని దరచుగా వేఁడిన

వాఁడు దాత యౌనె వసుధలోన

ఆరు దర్భయౌనె యబ్ధిలో ముంచినా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: దాతృత్వము లేనివానిని యెన్ని సార్లు అడిగినను యేమియు లాభములేదు. సముద్రములో ముంచిననూ అవురుగడ్డి దర్భగాదు

పరగ రాతి గుండు పగుల గొట్ట వచ్చు

కొండలన్ని పిండి కొట్టవచ్చు

కఠినచిత్తు మనసు కరిగింపగారాదు

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: రాతి గుండు పగులగొట్టవచ్చును. కొండలన్నియు డండిగొట్ట వచ్చును. కఠిన హృదయుని మనసు మాత్రము మార్చలేము.

వంపుకర్రగాల్చి వంపు దీర్చగవచ్చు

కొండలన్ని పిండి గొట్టవచ్చు

కఠినచిత్తు మనసు కరిగింపగరాదు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: వంకరగా నున్న కర్రను కాల్చి దాని వంపు తీయవచ్చును. కొండ లన్నిటినీ పిండిగొట్ట వచ్చును. కాని కఠిన హృదయము మనసు మాత్రము మార్చలేము.

విత్తముగలవాని వీపు పుండైనను

వసుధలోన జాల వార్తకెక్కు

బేద వానియింట బెండ్లయిననెరుగరు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ధనవంతుని వీపుపై పుండు పుట్టినను , ఆ విషయమును లోకములో అందరును చెప్పుకొందురు. పేదవాని యింటిలో పెండ్లి అయినను చెప్పుకొనరు

ఆపదల వేళ బంధులరసిజూడు

భయమువేళ జూడు బంటుతనము

పేదవేళ జూడు పెండ్లా ము గుణమును

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: కష్టములు కలిగినప్పుడు బంధువులు దగ్గరకు పోయిపరిశీలిపపుము, భయము కలిగినప్పుడు, ధైర్యమును పరీక్షింపుము. దరిద్రముగా వున్నప్పుడు భార్యగుణము పరీక్షింపుము.

ఆలిమాటలు విని అన్నదమ్ములబాసి

వేఱె పోవువాడు వెఱ్ఱివాడు

కుక్క తోకబట్టి గోదావ రీదునా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: భార్యమాటలు విని అన్నదమ్ములను వదలిపోవుట అజ్ఞానము కుక్కతోక పట్టుకొని గోదవరి ఈదుట అసాధ్యము అనితెలుసుకొనుము.

మగని కాలమందు మగువ కష్టించిన

సుతుల కాలమందు సుఖమునందు

కలిమి లేమి రెండు గల వెంతవారికి

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: భర్తకాలములో కష్టపడి గృహమును కాపాడినచో, కొడుకులు పెద్దవారైనప్పుడు సుఖపడ వచ్చును. ఎంతవారికైననూ కలిమి, లేమి రెండునూ జీవితములో వచ్చుచుండును.

చెప్పులోని రాయి చెవిలోని జోరీగ

కంటిలోని నలుసు కాలిముల్లు

ఇంటిలోనిపోరు నింతింత గాదయా

విశ్వదాభిరామ! వినురవేమ! 90

భావం: చెప్పులో ఉన్నరాయి , చెవిలో దూరిన జోరీగ, కంటొలోపడిన నలసు కాలిముల్లు, ఇంటిలోని జగడం వెంటనే తగ్గక చాలా బాధిస్తాయి

తల్లిదండ్రి మీద దయ లేని పుత్రుండు

పుట్టనేమి ? వాడు గిట్టనేమి?

పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: తల్లిదండ్రులపై ప్రేమ లేని పుత్రుడు పుట్టినా చనిపోయినా నష్టములేదు. పుట్టలో చెదలు పుడుతూ ఉంటాయి. నశిస్తూ ఉంటాయి

తనకు లేనినాడు దైవంబు దూరును

తనకు గల్గె నేమి దైవమేల?

తనకు దైవమునకు దగులాట మెట్టిదో

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మనిషి తనకు లేనప్పుడు దేవుని దూషిస్తా డు ఉన్నప్పుడు దేవుని మరచిపోతాడు. ఇదే మనిషికి దేవునికి సంబంధమై ఉంటుందేమోకదా!

మాటలాడు నొకటి మనసులోన నొకటి

ఒడలి గుణము వేరె యోచన వేరె

ఎట్లు గల్గు ముక్తి యీలాగు తానుండ

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మనసులో ఉన్నది ఒకటి , పైకి మాటాదేది మరొకటి. తన గుణము ఒకటి, అలోచన వేరొకటి ఉన్నవానికి మోక్షము దొరకదు.

మ్రుచ్చు గుడికి పోయి ముడివిప్పునే కాని

పొసగ స్వామిజూచి మ్రొక్కడతడు

కుక్క యిల్లు సొచ్చి కుండలు వెదుకదా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఇంటిలో ప్రవేశించిన కుక్క కుండలు వెదనుకునట్లు గ గదిలోకి వచ్చిన దొంగ ధనము కొరకు వెదుకునుగాని దేవునికిమ్రొక్కడు.

అంతరంగమందు సపరాధములు చేసి

మంచివానివలెను మనుజు డుండు

ఇతరు లెరుగకున్న నీశ్వరుఁ డెరుంగడా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మనిషి చాటు మాటూగ అనేక తప్పుచేసి ఇతరుల ఎదుట మంచివాడుగా నటించవచ్చును. కాని సర్వము తెలిసిన భగవంతుడు మనిషి చేసిన తప్పులనుగుర్తిస్తా డు

వేషభాష లెరిగి కాషాయవస్త్రముల్

గట్టగానె ముక్తి గలుగబోదు

తలలు బోడులైన తలుపులు బోడులా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: వేష భాషలు నేర్చుకొని కాషాయ బట్టలు కట్టినంత మాత్రాన మోక్షమురాదు. తలలు చేసినంత మాత్రాన అతని మనసు బోడిది కాదుకదా!

ఓగు నోగు మెచ్చు నొనరంగ నజ్ఞాని

భావమిచ్చి మెచ్చు బరమలుబ్ధు

పంది బురద మెచ్చు బన్నీరు మెచ్చునా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: మూర్ఖుణ్ని మూర్ఖుడే మెచ్చుకొంటాడు. అజ్ఞానియైన వాడు లోభివానినే మెచ్చుకుంటాడు. పంది బురదనే కోరుకుంటుంది. కాని పన్నీరును కోరుకోదు.

గాజుకుప్పెలోన గడఁగుచు దీపంబ

దెట్టు లుండు జ్ఞాన మట్టులుండు

దెలిసినట్టి వారి దేహంబులందును

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: గాజు బుడ్డి లో ఏవిధముగా దీపము నిలకడతో వెలుగుతుందో అదే విధముగ తెలివిగల వారియందు జ్ఞాన దీపము ప్రవేశిస్తు ండి

అన్న మిడుటకన్న అధిక దానంబుల

నెన్ని చేయనేమి యెన్నఁబోరు

అన్న మెన్న జీవనాధార మగునయా

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: ఇతర దానములు ఎన్ని చేసిననూ అన్నదానముతో సాటిగావు. లేలోచించినచో అన్నమే యీ లోకములో జీవనాధారము.

ఇహారంబులకును నిది సాధనంబని

వ్రాసి చదివిన విన్నవారికెల్ల

మంగళంబు లొనరు మహిలోన నిది నిజము

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: ఈ లోక మందును, పరలోక మందును గూడసుఖపడుటకు మార్గముగ, నుందునని ఈ శతకము వ్రాసితిని. దీనిని చదివిన వారికిని విన్నవారికిని శుభములు కలుగును. ఇది నిజము.

Home

Subscribe to: Posts (Atom)

తెలుగు పద్యాలు

సుమతీ శతకం

కరణము సాదై యున్నను

గరి మద ముడిఁగినను బాము గఱవకయున్నన్

ధరఁ దేలు మీటకున్నను

గరమరుదుగ లెక్కఁగొనరు గదరా సుమతీ!

భావం: కరణము మెత్తనితనము గలిగియుండినను, ఏనుగు మదము విడిచినను, పాముకరవకున్నను, తేలుకుట్టకుండినను జనులు లక్ష్యముచేయరు.

ఇచ్చునదె విద్య, రణమునఁ

జొచ్చునదే మగతనంబు, సుకవీశ్వరులు

మెచ్చునదె నేర్పు, వాదుకు

వచ్చునదే కీడుసుమ్ము! వసుధను సుమతీ!

భావం: ధనము నిచ్చునదే విద్య, యుద్ధభూమిలో చొరబడునదే పౌరషము. గొప్ప కవులు గూడ మెచ్చు నట్టిదే నేర్పరి తనము, తగువునకు వచ్చుటయే చెరవు.

కడు బలవంతుండైనను

బుడమినిఁబ్రాయంపుటాలిఁ పుట్టిన యింటన్

దడ వుండనిచ్చె నేనియుఁ

బడుపుగ నంగడికిఁదానె బంపుట సుమతీ!

భావం: ఎంత బలవంతుడైనను, పడుచు పెండ్లా మును ఆమె పుట్టింటి దగ్గర యెక్కువ కాల ముండనిచ్చిన యెడల, తానే యామెను వ్యభిచారిణీగా దుకాణమునకు పంపినట్లగును.

కసుగాయఁగఱచి చూచిన

మసలక తన యొగరు గాక మధురంబగునా?

పస గలుగు యువతు లుండఁగఁ

బసిబాలలఁబొందువాఁడు పశువుర సుమతీ!

భావం: పండిన పండు తినక, పచ్చికాయకొరికినచో వెంటనే వగరు రుచి తోచునుగాని, మధురమెట్లు గలుగున్; అట్లే యౌవనము గల స్త్రీ లుండగా పసి బలికలతో కూడినఁ

తెలుగు కవితలు

Followers

About Me



1092

View my complete profile

తెలుగులో వార్తలు

వికటముగా నుండును. చిన్న బాలికల పొందు గూడిన వాడు పశువుతో సమానుడు.

ధనపతి సఖుఁడై యుండియు

నెనయంగా శివుఁడు భిక్షమెత్తఁగవలసెన్

దనవారి కెంత గలిగిన

తన భాగ్యమె తనఁకుగాక తధ్యము సుమతీ!

భావం: ధన వంతుడైన కుబేరుడు స్నేహితుడై నప్పటికినీ ఈశ్వరుడు బిచ్చమెత్తు ట సంభవించెను. కాబట్టి, తన వారికెంత సంపద యున్నను, తనకుపయోగపడదు. తన భాగ్యమే తనకు ఉపయోగించును.

తనవారు లేని చోటను

జన వించుక లేనిచోట జగడము చోటన్,

అనుమానమైన చోటను,

మనుజును ట నిలువఁదగదు మహిలో సుమతీ!

భావం: తన బంధువులు లేని తావునను, తనకు మచ్చికలేని తావునను, తనపై ననుమాన మయిన తావునను మనుష్యుడు నిలువ కూడదు.

తములము వేయని నోరును

వినుతులతో జెలిమి సేసి వెతఁబడు తెలివిన్

గమలములు లేని కొలకుఁను

హిమధాముఁడు లేని రాత్రి హీనము సుమతీ!

భావం: తాంబూలము వేసుకొనని నోరును, విరుద్ధమైన మతము గల వారితో స్నేహముచేసి విచారించు వివేకమును, తామరలు లేని సరస్సును, చంద్రు డు లేని రాత్రియును నీచ మయినవి.

తలపొడుగు ధనముఁబోసిన

వెలయాలికి నిజములేదు వివరింపంగాఁ

దల దడివి బాస జేఁసిన

వెలయాలిని నమ్మరాదు వినరా సుమతీ!

భావం: తల పొడుగు, ధనము పోసినప్పటికినీ వేశా స్త్రీకి సత్యమాడుట లేదు తల మిద చేయి వేసుకొని ప్రమాణము చేసినను వార కాంతను నమ్మరాదు.

తలమాసిన వొలుమాసిన

వలువలు మాసినను బ్రా ణ వల్లభునైనన్

కులకాంతలైన రోఁతురు

నాపై బ్రహ్మానందం కన్నేసాడు , నాతో కూడా అసభ్యంగా ప్రవర్తించాడ...

2 జి స్పెక్ట్రమ్ కేసులో మరో మలుపు. అరుణ్ శౌరీకి సమన్లు.......

YSసమాధి సాక్షిగా.. పేదల కోసం పార్టీ - వై ఎస్ జగన్

పీజు బకాయిలపై సర్కారుకు సుప్రీం కోర్టు మొటిక్కాయ్......

క్రికెట్ ప్రపంచకప్ గ్రూపులు మరియూ షెడ్యూల్ వివరాలు.

వైయస్ జగన్ ఆస్తు లే అందరి టార్గెట్.!! డిల్లి కి YS జగన్ డబ్...

దేశంలో జోరందుకున్న క్రికెట్ ఫీవర్...!!

భాను కిరణ్ లీలలు సామాన్యమైనవి కాదు ... మీకోసం మరిన్ని లీలలు...

ఎన్టీఆర్ శక్తి స్టో రీ లైన్ లీక్..!!

సర్కార్ కి K.C.R మెగా షాక్ .....!! అంబుల పొదిలో మరో అస్త్ర...

వార్మప్ మ్యాచ్‌లో అదరగొట్టి న భారత్

ముమ్మరంగా టీమిండియా వరల్డ్‌కప్ ప్రిపరేషన్...!!

స్విస్ బ్యాంకుల్లో భారీగా బ్లా క్ మ

మార్చిలోనే పార్టీని ప్రకటిస్తా: వైయస్ జగన్

ధోని షాక్ .... ప్రపంచ కప్ కు ఇంకా ప్రిపేర్ కాలేదు ......!!

జగపతిబాబు (BLACK MONEY) బ్లా క్మనీ పూర్తి డిటేల్స్........

వైయస్ జగన్ టీమ్ READY : అంబటి రాంబాబు, భూమనలకు పెద్ద పీట.

Tolly wood actress * kajal agarwal * has stricked a jack...

నోట్లో మడతకాజ పెట్టనున్న అల్లరి నరేష్.!!

ఈడెన్ గార్డెన్ పై వీడిన సస్పెన్స్...!! కోల్‌కత "ఈడెన్ గార్డె...

తెలంగాణ విషయంలో K.C.R ఎందుకు చతికిలబడ్డా డు

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అద్భుతం కుర్చీలో పావురం ఆకారం...

కోడిపందానికి రాం చరణ్ తేజ సరిపోతాడా....!!

జగన్ కారణంగా కేంద్ర ప్రభుత్వం కూలే పరిస్థి తి..!!

నోరు తెరిస్తే చాలు పచ్చి బూతులు మాట్లా డుతున్న" మంచు లక్ష్మి...

తిలకింపఁగ భూమిలోన దిరముగ సుమతీ! 10

భావం: ఆలోచింపగా, భూమియందు, తలయు, శరీరము, బట్టలుమాసినచో పెనిమిటినైననూ (నుంచి స్త్రీలైనప్పటికినీ) అసహ్యపడుట నిజము.

దగ్గర కొండెము సెప్పెడు

ప్రెగ్గడపలుకులకు రాజు ప్రియుఁడై మఱి తా

నెగ్గుఁ బ్రజ్ఞ కాచరించుట

బొగ్గు లకై కల్పతరువుఁబొడచుట సుమతీ

భావం: దగ్గర నున్న మంత్రి చెప్పు చాడీలను విని; రాజు యిష్టపడి; ప్రజలకు కీడు చేయుట అనునది; కోరిన కోరికల నిచ్చు చెట్టు ను బొగ్గు లకై నరకుటతో సమానముగానుండును.

కాదుసుమీ దుస్సంగతి

పోదుసుమీ కీర్తికాంత పొందిన పిదపన్

వాదుసుమీ యప్పిచ్చుట

లేదుసుమీ సతులవలపు లేశము సుమతీ!

భావం: దుర్జన స్నేహము కూడదు. కీర్తి సంపాదించిన తరువాత తొలగిపోదు. అప్పునిచ్చుట కలహమునకు మూలము. స్త్రీలకు కొంచెమైనను ప్రేమ ఉండును

నరపతులు మేరఁదప్పిన

దిర మొప్పగ విధవ యింటఁ దీర్పరియైనన్

గరణము వైదికుఁడయినను

మరణాంతక మౌనుగాని మానదు సుమతీ!

భావం: రాజులు ధర్మము యొక్క హద్దు తప్పినను; విధవాస్త్రీ ఇంటి యం ఏల్లకాలము పెత్తనము చేసినను, గ్రామకరణము వైదికవృత్తి గల వాడైనను ప్రానము పోవునంతటికష్టము తప్పకుండా సంభవించును.

పగవల దెవ్వరితోడను,

వగవంగా వలదు లేమి వచ్చిన పిదపన్,

దెగనాడవలదు సభలను

మగువకు మన సియ్యవలదు మహిలో సుమతీ!

భావం: ఎటువంటి వారితోనూ పగపెట్టు కొనరాదు బీదతనము సంభవించిన తరువాత విచారింపరాదు. సభలలో మొమాటములేకుండ మాట్లా డరాదు స్త్రీ కి మనసులోని వలపు తెలుపరాదు.

పలుదోమి సేయు విడియము

తలగడిగిన నాఁటి నిద్ర, తరుణులతోడన్

వొలయలుక నాఁటి కూటమి,

వెల యింతని చెప్పరాదు వినురా సుమతీ!

భావం: దంతములు తోముకొనినవెంటనే వేసుకొను తాంబూలమును, తలంటుకొని స్నానముచేసిననాటి నిద్రయును, స్త్రీలతో ప్రనయకలహమునాడు కూడిన పొందును వీటి విలువ ఇంతయని చెపలేము సుమా.

పులిపాలు దెచ్చియిచ్చిన

నలవడఁగా గుండెగోసి యరచే నిడినన్

దలపొడుగు ధనముఁబోసిన

వెలయాలికిఁగూర్మిలేదు వినరా సుమతీ!

భావం: పులి పాలు తెచ్చినను, గుండెకాయను కోసి అరచేతిలో బెట్టినప్పటికినీ, తలేత్తు ధనముపోసినప్పటికినీ, వేశ్యాస్త్రీ కి ప్రేమ ఉండుదు

మానధనుఁడాత్మదృతిఁచెడి

హీనుండగువాని నాశ్రయించుట యెల్లన్

మానెండు జలము లోపల

నేనుఁగు మెయిదాఁచినట్టు లెరుగుము సుమతీ!

భావం: అభిమానసంతుడు ధైర్యము తొలగి నీచుని సేవించుత కొంచెను నీళ్ళలొ ఏనుగు శరీరమును దాసుకొను విధముగా నుండును.

'రా, పొ'మ్మని పిలువని యా

భూపాలునిఁగొల్వ భుక్తి ముక్తు లు గలవే?

దీపంబు లేని యింటను

జే పుణికిళ్ళాడినట్లు సిద్ధము సుమతీ 20

భావం: దీపములేని ఇంటిలోచేతిపట్టు లాడిన పట్టు దొరకనియట్లేరమ్ము పొమ్ము 'అని ఆదరింపని రాజును సేవించుటవలన భూక్తిముక్తు లుగల్గవు

వెలయాలి వలనఁగూరిమి

గలుగదు మఱిఁగలిగెనేని కడతేరదుగా

బలువురు నడిచెడు తెరువునఁ

బులు మొలవదు మొలచెనేని బొదలదు సుమతీ!

భావం: పదుగురు నడిచే మార్గము నందు గడ్డి మొలవనే మొలవదు ఒకవేళ కలిగినా, కడవరకు స్థిరముగనుండదు. అట్లే వేశ్య ప్రేమించదు ప్రేమించిననూ తుదివరకూ నిలువదు.

వెలయాలు సేయు బాసలు

వెలయఁగ నగసాలి పొందు, వెలమల చెలిమిన్.

గలలోఁన గన్న కలిమియు,

విలసితముగ నమ్మరాదు వినరా సుమతీ!

భావం: వేశ్యా ప్రమాణములును, విశ్వ బ్రాహ్మణుని స్నేహమును, వెలమ దొరల జతము, కలలో చూచిన సంపదయు, స్పష్టముగానమ్మరాదు.

పొరుగునఁ బగవాఁడుండిన

నిర నొందఁగ వ్రాఁతకాడె యేలికయైనన్

ధరఁగాఁపు గొండెయైనను

గరణులకు బ్రతుకులేదు గదరా సుమతీ!

భావం: ఇంటి పొరుగున విరోధి కాపురమున్ననూ, వ్రాతలో నేర్పరియైనవాడు పాలకుడైననూ, రైతు చాడీలు చెప్పెడివాడైననూ కరణములకు బ్రతుకుతెరు ఉండదు.

వురికిని బ్రాణము కోమటి

వరికిని బ్రాణంబు నీరు వసుమతిలోనన్

గరికిని బ్రాణము తొండము

సిరికిని బ్రాణంబు మగువ, సిద్ధము సుమతీ!

భావం: పట్టణమునకు కోమటియు, వరిపైరునకు నీరును, ఏనుగునకు తొండమును, సిరి సంపదలకు స్త్రీయును ప్రానము వంటివి

వరిపంట లేని యూరును

దొరలుండని యూరు, తోడు దొరకని తెరువున్,

ధరను బతిలేని గృహమును,

నరయంగా రుద్రభూమి యనదగు సుమతీ!

భావం: వరిపంటలేని యూరును, అధికారియుండని గ్రామమును, తోడు దొరకని మార్గమును, యజమానుడులేని ఇల్లు ను వల్లకాడుతో సమానము

వీడెము సేయని నోరును

చేడెల యధరామృతంబుఁజేయని నోరున్

బాడంగరాని నోరును

బూడిద కిరవైన పాడు బొందర సుమతీ!

భావం: తాంబూలము వేసికొననట్టియు, చెప్పిన మాట మరలాలేదని పల్కునట్టియు, పాటపాడుట తెదియనట్టిదియు అగునోరు, బూడిదమన్ను పోయునట్టి గుంటతో సమానము (1 చేడెల సుగుణములు మెచ్చి చెప్పనినోరున్ పా|| 2. "బొంద" గుంటూరు కృష్ణా మండలములదూష్యార్థం)

లావుగలవాని కంటెను

భావింపఁగ నీతిపరుఁడు బలవంతుండౌ

గ్రావంబంత గజంబును

మావటివాఁడెక్కినట్లు మహిలో సుమతీ

భావం: కొండ అంతటి ఏనుగును మావటివాడెక్కి లోబరుచుకొనునట్లే లావు కలిగిన వాడికంటెను, నీతిగల్గినవాడు బలవంతుడగును.

పెట్టిన దినముల లోపల

నట్టడవులకైన వచ్చు నానార్థములున్

బెట్టని దినముల గనకఁపు

గట్టెక్కిన నేమిలేదు గదరా సుమతీ 30

భావం: పూర్వజన్మమున తాను దాన మిచ్చిన ఫలకాలమం దరణ్య మధ్య నున్నప్పటికినీ సకల పదార్థములు కలుగును. పూర్వ జన్మమున దానమియ్యకున్నచో తాను బంగారుకొండ నెక్కినను ఏమియు లభించదు. ("యద్ధా తా నిజ పాలపిట్ట లిఖితమ్' అనుశ్లోకమునునకనుకరనము)

వఱదైన చేనుదున్నకు

కఱవైనను బంధుజనుల కడ కేఁగకుమీ,

పరులకు మర్మము సెప్పకు,

పిఱికికి దళవాయితనముఁబెట్టకు సుమతీ!

భావం: వరద వచ్చే పొలమును వ్యవసాయము చేయకుము, కరువు వచ్చినచొ చుట్టముల కరుగకుము. ఇతరులకు రహస్యము చెప్పకుము. భయము గలవాడికి సేనా నాయకత్వము నీయకుము.

బంగారు కుదువఁబెట్టకు

నంగడి వెచ్చము లాడకు,

సంగరమునఁ బాఱిపోకు, సరసుడవైతే

వెంగలితోఁ జెలిమివలదు వినురా సుమతీ!

భావం: బంగారము తాకట్టు పెట్తకుము యుద్ధమునందు పారిపోకుము దుకాణము నందు వెచ్చములు అప్పు తీయకుము. అవివేకితో స్నేహము చేయకుము.

తలనుండు విషము ఫణికిని

వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్

తలతోక యనక యుండును

ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

భావం: తల యందు పామునకు, తోక నందు తేలునకును విషముండును, కాని, దుర్మార్గు లకు తల తోక యను నియమము లేక, శరీరమందంతటను విషముండును.

కనకపు సింహాసనమున

శునకము కూర్చుండబెట్టి శుభలగ్నమునం

దొనరగ బట్టము కట్టిన

వెనుకటి గుణమేల మాను వినురాసుమతీ!

భావం: కుక్కను బంగారపు గద్దె మీద కూర్చుండజేసి మంచి ముహూర్తమున పట్టా భిషేకముచేసిననూ, దానికి సహజమయిన యల్పగుణముమానదు అట్లే, నీచుడగువానిని యెంత గౌరవించినను, వాని నీచగుణము వదలడు.

శ్రీ రాముని దయచేతను

నారూఢిగ సకల జనుల నౌరాయనగా

ధారాళమైన నీతులు

నోరూరగ జవులుబుట్ట నుడివెద సుమతీ!

భావం: సుమతీశతక కారుడు 'సుమతీ' అని సంబోధన చేసి బుద్ధి మంతులకు మాత్రమే నీతులను చెప్పెదనని తెలిపినాడు. లోకములోనీతి మార్గమును ఆచరించి బోధించిన శ్రీరాముని అనుగ్రహము పొందిన వాడనై లోకులు మెచ్చుకొను నట్టి మరలమరల చదువ వలెను అనే ఆశకలుగునట్లు గా వచించుచున్నాను

అప్పుగొని చేయు విభవము

ముప్పున బ్రాయంపుటాలు, మూర్ఖు ని తపమున్

ద ప్పరయని నృపురాజ్యము

దెప్పరమై మీద గీడు దెచ్చుర సుమతీ!

భావం: అప్పులు చేసి ఆడంబరములు చేయడం ముసలితనములో వయసులొనున్న భార్య ఉండటం మూర్ఖు ని తపస్సు. తప్పొప్పులను గుర్తించని రాజ్య పరిపాలన ముందు ముందు భయం కరమైన కష్టమును కలిగించును.

ఆకలి యుడుగని కడుపును

వేకటియగు లంజపడుపు విడువని బ్రతుకున్,

బ్రా కొన్న నూతి యుదకము

మేకల పాడియును రోత మేదిని సుమతీ!

భావం: కడుపునిండని తిండి, గర్భము దాల్చికూడ అంజరికము మానని భోగము దాని జీవితము, పాచిపట్టి పాడయిన బావినీరు, మేక కలిచ్చేపాడి రోతకలిగిస్తా యి

ఉత్తమగుణములు నీచున

కెత్తె ఱుగున గలుగనేర్చు నెయ్యడలన్ దా

నెత్తిచ్చి కఱగబోసిన

నిత్తడి బంగార మగునె యిలలో సుమతీ!

భావం: బంగారముతో సమానముగా తూచి కరగించి కడ్డీ లుగ వోసినప్పటికీ ఇత్తడి బంగారముతో సమానముకాదు. అదేవిధముగా నీచుడెంత ప్రయత్నించిన ఉత్తమ గుణములను వొందలేడు.

ఉపకారికి నుపకారము

విపరీతముగాదుసేయ వివరింపంగా

నపకారికి నుపకారము

నెపమెన్నక జేయువాడె నేర్పరి సుమతీ!

భావం: ఊపకారము చేసిన వానికి తిరిగి ఉపకారము చేయడం గొప్పవిషయం కాదు. కీడు చేసిన వాని తప్పులు లెక్కపెట్టకుండ ఉపకారము చేయుటే తెలివైనపని.

ఎప్పుడు దప్పులు వెదకెడు

నప్పురుషుని గొల్వగూడ దదియెట్లన్నన్

సర్పంబు పడగనీడను

గప్పవసించు విధంబు గదరా సుమతీ! 40

భావం: ఎప్పుడు కూడ తన తప్పులను వెదకే అధికారిని కొలువ రాదు. తనను చంపటానికి ప్రయత్నించు పాము పడగ నీడన కప్ప నిలబడటానికి ప్రయత్నించకూడదు. ఈ రెండుకార్యములు కష్టమును కలిగించును.

ఒక యూరికి నొక కరణము

నొక తీర్పరియైనదక నొగి దఱుచైననొ

గకవికలు గాకయుండునె

సకలంబును గొట్టు పడక సహజము సుమతీ!

భావం: ఒక గ్రామమునకు ఒక కరణమును, ఒక న్యాయాధికారియునుగాక, క్రమముగా యెక్కువ మంది యున్నచో నన్ని పనులు చెడిపోయి చెల్లా చెదురు గాక యుండునా?

(ఉండవు.)

వినదగు నెవ్వరు చెప్పిన

వినినంతనె వేగపడక వివరింపదగున్

గని కల్ల నిజము దెలిసిన

మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!

భావం: ఎవ్వరు చెప్పిననూ వినవచ్చును. వినగానే తొందర పడక నిజమో అబద్ధమో వివరించి తెలిసికొనినవాడే న్యాయము తెలిసినవాడ.

తన కోపము తన శత్రువు

తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ

తన సంతోషమె స్వర్గము

తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

భావం: తన యొక్క కోపము శత్రువువలె బాధయును, నెమ్మది తనము రక్షకునివలె రక్షనయును, కరున చుట్టమువలె ఆదరమును, సంతోషము స్వర్గమువలె సుఖమును, దుఃఖము నరకమువలె వేదనను కగించునని చెప్పుదురు.

మాటకు ప్రాణము సత్యము

కోటకు ప్రాణంబు సుభటకోటి ధరిత్రిన

బోటికి ప్రాణము మానము

చీటికి ప్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ

భావం: మాతకు సత్యమును; కొటకు మంచి భటుల సమూహమును, స్త్రీకిసిగ్గు ను ఉత్తరమునకు చేవ్రాలు(సంతకము) జీవములు(ప్రాణమువలె ముఖ్యమైనవి)

సిరి తా వచ్చిన వచ్చును

సలలితముగ నారికేళ సలిలము భంగిన్

సిరి తా పోయిన పోవును

కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!

భావం: సంపద కలుగునపుడు కొబ్బరి కాయలోనికి నీరువచ్చు విధముగానే రమ్యముగా కలుగును. సంపదపోవునపుడు ఏనుగు మ్రింగిన వేలగపండులోని గుంజు మాయమగు విధముసనే మాయమయిపోవును.

కరణముల ననుసరింపక

విరసంబున దిన్న తిండి వికటించు జుమీ

యిరుసున గందెన బెట్టక

పరమేశ్వరుబండియైన బాఋుదు సుమతీ!

భావం: కందెన లేనట్లయితే ఏ విధముగా దేవుని బండియైన కదలదో అదే విధముగా కరణానికి ధనమిచ్చి అతనికి నచ్చినట్లు నడవకున్నట్లయితె తన స్వంత ఆస్తికే మోసమువస్తు ంది

అక్కరకు రాని చుట్టము,

మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమునcదా

నెక్కిన బాఱని గుఱ్ఱము,

గ్రక్కున విడువcగవలయcగదరా! సుమతీ.

భావం: సమయమునకు సహాయముచేయని చుట్టమును, నమస్కరించి ననూ వరములీయని దైవమును, యుద్ధములో తానెక్కగా పరుగెత్తని గుర్రమును వెంటనే విడువ వలయును.

అడిగిన జీతం బియ్యని

మిడిమేలపు దొరనుcగొల్చి మిడుకుట కంటెన్.

వడిగల యెద్దు లcగట్టు క

మడి దున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ.

భావం: అడిగిన జీతమీయని ప్రభువును సేవించి కష్టపడుట కన్న, వడిగల యెద్దు లను గట్టు కొని పొలము దున్నుకొని జీవించుటయే మేలు

అడియాస కొలువుcగొలువకువ,

గుడిమణియము సేయcబోకు, కుజనుల తోడన్

విడువక కూరిమి సేయకు

మడవినిడిcదో డరయ కొంటి నరుగకు సుమతీ. 50

భావం: వ్యర్థమైన యాశగల కొలువును, దేవాలయము నందలి యధికారము, విడువకుండా చెడ్డవారితో స్నేహమును, అడవిలో తోడులేకుండక ఓంటరిగా పోవుటయును తగినవికావు. (కనక, వాటిని మానివేయవలెను.)

అప్పిచ్చువాడు, వైద్యుడు,

నెప్పుడు నెడతెగక బాఋ నేఋను, ద్విజుcడున్,

జొప్పడిన యూర నుండుము

చొప్పడకున్నట్టి యూరు సొరకుము సుమతీ

భావం: అప్పులిచ్చు వాడను, వైద్యుడును, యెడతెగక కుండా నీరు పారచుండెడి నదియును, బ్రాహ్మణుడును ఇవియున్న వూరిలో నివసింపుము. ఇవిలేని వూరును ప్రవేశింపకుము.

అల్లు ని మంచితనంబును

గొల్లని సాహిత్యవిద్య, కోమలి నిజమున్,

బొల్లు న దంచి బియ్యము

దెల్లని కాకులును లేవు తెలియుము సుమతీ.

భావం: అల్లు డు మంచిగా నుండుట గొల్ల విద్వాంసుడౌట, ఆడుది నిజము చెప్పుట, పొల్లు న దంచిన బియ్యము, తెల్లనికాకులును లొకములోలేవని తెలియవలయును.

ఆcకొన్న కూడె యమృతము,

తాcగొంకక నిచ్చువాcడె దాత ధరిత్రిన్,

సో కోర్చువాcడె మనుజుcడు,

తేcకువగలవాడె వంశ తిలకుcడు సుమతీ.

భావం: ఆకలిగా నున్నప్పుడు తిన్న యన్నమే అమృతము వంటిది. వెనుక ముందు లాడక నిచ్చువాడే దాత, కష్టములు సహించువాడే మనుష్యుడు, ధైర్యము గలవాదే కులమునందు శ్రేష్టు డు

ఇమ్ముగcజదువని నోరును,

'అమ్మా' యని పిలిచి యన్న మడుగని నోరున్,

దమ్ములcమబ్బుని నోరును

గుమ్మరి మను ద్రవ్వినట్టి గుంటర సుమతీ

భావం: ఇంపుగా చదువని నోరును, 'అమ్మా'యని పిలిచి అన్నమడుగని నోరును, ఎన్నడునూ తాంబూలము వేసుకొనని నోరును, కుమ్మరిమన్నుకై త్రవ్విన గుంటతో సమానము.

ఉడుముండదె నూఱేండ్లు నూc

బడియుండదె పేర్మిcబాము పదినూఱేండ్లు న్

మడుపునcగొక్కెర యుండదె

కడునిలcబురుషార్ధపరుcడు గావలె సుమతీ.

భావం: ఉడుము నూఱేండ్లు ను పాము వెయ్యేండ్లు ను కొంగ మడుగులో బహు కాలమును జీవించును. కాని, వాటివలన ప్రయోజన మేమి? మంచి పనులయంద అసక్తిగలవాడుండిన ప్రయోజనమగును.

ఉపమింప మొదలు తియ్యన

కపటంబెడ నెడను, జెఱకు కైవతినే వో

నెపములు వెదకునుcగడపటc

గపటపు దుర్వార్తి పొందు గదరా సుమతీ

భావం: పోల్చికొని చూడగా, చెఱకు గడ మొదలు తియ్యగా నుండి నడుమ తీపితగ్గి చివరకు చప్పబడునట్లే, చెడు స్నేహము మొదట యింపుగాను, నడుమ వికటముగానూ చివరకు చెరువు గలిగించునదిగనూ యుండును.

ఎప్పటి కెయ్యది ప్రస్తు త

మప్పటి కా మాటలాడి యన్యుల మనముల్

నొప్పింపక తా నొవ్వక

తప్పించుక తిరుcగువాcడు ధన్యుcడు సుమతీ.

భావం: ఏ సమయమునకు ఏది తగినదో, అప్పటికి ఆ మాటలడి, ఇతరుల మనస్సులు నొప్పింపక, తాను బాధపదక, తప్పించుకొని నడచుకొనువాడే కృతార్థు డు

ఎప్పుడు సంపద గలిగిన

నప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్

దెప్పలుగc జెఱువు నిండినc

గప్పలు పదివేలుచేరుcగదరా సుమతీ.

భావం: చెఱువులో తెప్ప లాడునట్లు నీరు నిండుగా నున్నచో కప్ప అనేకములు చేరును. అట్లే భాగ్యము గలిగినప్పుడే చుట్టములు వత్తు రు

ఒల్లని సతి నొల్లని పతి

నొల్లని చెలికాని విడువ నొల్లనివాడే

గొల్లండుcగాక ధరలో

గొల్లడును దొల్లడౌనె చుణమున సుమతీ.

భావం: ఇష్టపడని భార్యను, విశ్వాసములేని యజమానుని, ఇష్టపడని స్నేహితుని, విడచుత, కిష్టపడనివాడే గొల్లవాని, గొల్ల కులము నందు పుట్టిన మాత్రమున గొల్లకాడు

ఓడలcబండ్లు ను వచ్చును

ఓడలు నా బండ్లమీcద నొప్పుగ వచ్చున్

ఓడలు బండ్లు ను వలెనే

వాడగబడుcగలిమిలేమి వసుధను సుమతీ. 60

భావం: ఓడలమీద బండ్లు ను బండ్లమీద ఓడలును వచ్చును. అట్లే ఐశ్వర్యము వెంట దారిద్ర్యమును, దారిద్ర్యము వెంట ఐశ్వర్యమును వచ్చుచుండును.

కమలములు నీరు బాసినc

గమలాప్తు రశ్మిసోకి కమలిన భంగిన్

దమతమ నెలవులు దప్పినc

దమ మిత్రులే శత్రులౌట తథ్యము సుమతీ

భావం: కమలములు తమ స్థానమగు నీటిని వదలిన యెడల తమకు మిత్రుడగు సూర్యని వేడి చేతనే వాదిపోవును. అట్లే ఎవరుగాని తమ తమ యునికినట్లు విదిచినచో తమ స్నేహితులే విరోధు లగుట తప్పదు.

కారణములేని నగవునుc

బేరణమునులేని లేమ పృథివీ స్థలిలోc

బూరణములేని బూరెయు

వీరణములులేని పెండ్లి, వృథరా సుమతీ.

భావం: కారనములేని నవ్వును, రవికలేక స్త్రీయును పూరణములేని బూరెయును, వాయిద్యములు లేని పెండ్లియును గౌరవములేక యుండును

కులకాంతతోcడ నెప్పుడుc

గలహింపకు, వట్టితప్పు ఘటియింపకుమీ

కలకంఠకంఠి కన్నీ

రొలికిన సిరి యింటనుండ నొల్లరు సుమతీ.

భావం: భార్యతో ఎప్పుడూ జగడమాడరాదు, లేనితప్పులు మొపరాదు. పతివ్రతయైన స్త్రీ యొక్క కంటినీరు ఇంట పడినచో, ఆ ఇంటి యందు సంపద వుండబోదు.

కూరిమిగల దినములలో

నేరము లెన్నcడునుc గలుగనేరవు, మఱి యా

కూరిమి విరసంబైనను,

నేరములే తోచుచుండు నిక్కము సుమతీ.

భావం: స్నేహము గల దినములలో ఎన్నడునూ తప్పులు కనబడవు. ఆ స్నేహము విరోధమైనచో ఒప్పులే తప్పులుగా నగపడుచుండును.

కొంచెపు నరు సంగతిచే

నంచితముcగ గీడువచ్చునది యెట్లన్నన్

గించిత్తు నల్లి కఱచిన

మంచమునకుc బెట్లు వచ్చు మహిలో సుమతీ

భావం: చిన్న నల్లి కరిచినచో మంచమునకే విధముగా దెబ్బలు కలుగునో, అట్లే నీచునితో

స్నేహము చేసినచో కీడు కలుగును.

చింతింపకు కడచిన పని

కింతులు వలతురని నమ్మ కెంతయుమదిలో

నంతఃపుర కాంతులతో

మంతనముల మానుమిదియె మతముర సుమతీ.

భావం: జరిగిపోయిన పనికి విచారింపకుము. స్త్రీలు ప్రేమింతురని నమ్మకము రాణి వాస స్త్రీలతో రహస్యా అలొచనములు చేయకుము ఇదియే మంచి నడవడి సుమా.

చీమలు పెట్టినా పుట్టలు

పాముల కిరువైన యట్లు పామరుఁడుదగన్

హేమంబుcగూడcబెట్టిన

భూమీశుల పాలcజేరు భువిలో సుమతీ.

భావం: చీమలు పెట్టిన పుట్టలు పాములకు నివాసమయిన విధముగానే లోభి దాచి ధనము రాజుల పాలగును.

చేతులకు తొడవు దానము,

భూతలనాథులకుc దొడవు బొంకమి ధరలో

నీతియె తోడ వెవ్వారికి

నాతికి మాలంబు తొడవు నయముగ సుమతీ.

భావం: చేతులకు దానము; రాజుల కబద్ధ మాడకుండుటయును; ధరణిలో నెవ్వరికైనను న్యాయము; స్త్రీకి పాతివ్రత్యమును అలంకారము

ననుభవింప నర్థము

మానవపతి జేరు గొంత మఱి భూగతమౌ

గానల నీగలుగూర్చిన

తెనియ యొరు జేరునట్లు తిరముగ సుమతీ

భావం: నిజముగా తేనెటీగలు అడవులలో చేర్చి ఉంచిన తేనె ఇతరలకు యెట్లు చేరునో అట్లే తాము భోగింపక దాచియుంచిన ధనముకొంత రాజులకు చేరును. మరికొంత భూమి పాలగును.

ధీరులకుc జేయు మేలది

సారంబగు నారికేళ సలిలము భంగిన్

గౌరవమును మఱి మీcదట

భూరిసుఖావహము నగును భువిలో సుమతీ. 70

భావం: కొబ్బరిచెట్టు కు నీరుపోసినచో శ్రేష్ఠమైన నీరుగల కాయలను యిచ్చును అట్లే బుద్ధి మంతులకు జేసిన ఉపకారము మర్యాదయును తరువాత మిక్కిలి సుఖములను గల్గించును.

నడువకుమీ తెరువొక్కటc

గుడువకుమీ శత్రునింట గూరిమితోడన్,

ముడువకుమీ పరధనముల

నుడువకుమీ యొరుల మనసు నొవ్వగ సుమతీ.

భావం: మార్గము నందు ఒంటరిగా నడవకుము, పగవాని ఇంటి యందు స్నేహముతో భూజింపకుము. ఇతరుల ధనమును మూట గట్టకము ఇతరుల మనస్సు నొచ్చునట్లు మాటలాడకుము.

నయమున బాలుం ద్రావరు

భయముననను విషమ్ము నైన భక్షింతురుగా

నయమెంత దోసకారియొ

భయమే చూపంగవలయు బాగుగ సుమతీ.

భావం: మంచితనమువల్ల పాలను సహితము త్రాగరు. భయపెట్టు ట చేత విషము నైనను తిందురు. కావున భయమును చక్కగా చూపించ వలయును.

నమ్మకు సుంకరి, జూదరి,

నమ్మకు మగసాలి వాని, నటు వెలయాలిన్,

నమ్మకు మంగడివానిని,

నమ్మకుమీ వామహస్తు నవనిని సుమతీ

భావం: పన్నులు వసూలు చేయువానిని, జూదమాడు వానిని, కంసాలిని, భోగము స్త్రీని సరుకులమ్ము వారిని, ఎడమచేతితో పనిచేయువానిని, నమ్మకుము.

నవ్వకుమీ సభలోపల

నవ్వకుమీ తల్లిదండ్రి నాథులతోడన్,

నవ్వకుమీ పరసతులతో

నవ్వకుమీ విప్రవరుల నయమిది సుమతీ.

భావం: సభలోపలను, తల్లిదండ్రులతోడను, అధికారుల తోడను, పరస్త్రీ తోడను బ్రాహ్మణా శ్రేష్టు లతోడను పరిహాసము లాదకుము

పతికడకుc, తనుc గూర్చిన

సతికడకును, వెల్పుcకడకు, సద్గు రు కడకున్

సుతుకడకును రిత్తచేతుల

మతిమంతులు చనరు, నీతి మార్గము సుమతీ.

భావం: నీతి ప్రవర్తన గలవారు, రాజు దగ్గరకును, తనను ప్రేమించిన భార్య దగ్గరకును, దేవుని సముఖమునకును, గురువు కడకును, కుమారుని దగ్గరకును వట్టి చేతులతో వెళ్ళరు.

పరసతి కూటమిc గోరకు,

పరధనముల కాసపడకు, పరునెంచకుమీ,

సరిగాని గోష్టి చేయకు,

సిరిచెడి చుట్టంబుకడకు జేరకు సుమతీ.

భావం: పరసతుల పొందు గోరకుము. ఇతరిఉల భాగ్యమున కాసపడకుము. పరుల తప్పు లెంచకుము. తగనటువంటి ప్రసంగము చేయకుము. ఐశ్వర్యము కొల్పోయిన కారణముగా బంధువుల వద్దరు వెళ్ళకుము.

పరుల కనిష్టము సెప్పకు

పొరుగిండ్లకుc బనులు లేక పోవకు మెపుడున్

బరుc గలిసిన సతి గవయకు

మెరcగియు బిరుసైన హయము నెక్కకు సుమతీ.

భావం: ఇతరులకు యిష్టముగానిదానిని మాట్లా డబొకుము పనిలేక ఇతరుల ఇండ్ల కెన్నడుగా వెళ్ళకుము. ఈతరులు పొందిన స్త్రీని పొందకుము పెంకితనము గలిగిన గుఱ్ఱము నెక్కకుము.

పర్వముల సతుల గవయకు,

ముర్వీశ్వరు కరుణ నమ్మి యుబ్బకు మదిలో,

గర్వింపc నాలి బెంపకు,

నిర్వాహము లేనిచోట నిలువకు, సుమతీ.

భావం: పుణ్య దినము లందు స్త్రీలను పొందకుము రాజు యొక్క దయను నమ్మి పొంగకుము. గర్వించు నట్లు గా భార్యను పోషింపకుము బాగుపడలేనిచోట యుండకుము.

పాలను గలసిన జలమును

బాలవిధంబుననె యుండు బరికింపంగా,

బాలచవిc జెరుచు, గావున

తాలసుcడగువానిపొందు వలదుర సుమతీ.

భావం: పాలతో గలిపిన నీరు పాల విధముగానే యుండును. కాని శోధించిచూడగా

పాలయొక్క రుచిని పోగొట్టు ను అట్లే చెడ్డవారితోస్నహము చెసిన మంచి గుణములు పోవును. కావున, చెడ్డా వారితో స్నేహము వద్దు

పాలసునకైన యాపద

జాలింపబడి తీర్చదగదు సర్వజ్ఞువకున్

దే లగ్ని బడగ బట్టిన

మేలెరుగునె మీటుగాక మేదిని సుమతీ. 80

భావం: అన్నియును తెలిసిన వాడయినను; తేలు నిప్పులొ బడినపుడు విచారమునొంది, దానిని రక్షించుటకై పట్టు కొన్నచొ, అది మేలు నెంచక కుట్టు ను అట్లే, దుర్జనునకు కీడు వచ్చినప్పుడు జాలితో రక్షించినచో వాడు తిరిగి కీడు చేయును.

పుత్రోత్సాహము తండ్రికి

పుత్రుడు జన్మించినపుడె పుట్టదు, జనులా

పుత్రుని గనుకొని పొగడగ

పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ.

భావం: తండ్రికి కుమారుడు పుట్టగానే పుత్రుడు గల్గు ట వలన వచ్చు సంతోషము గలుగదు ప్రజలు ఆ కుమారుని జూచి మెచ్చిన రోజుననే ఆ సంతోషము కలుగును.

పెట్టిన దినముల లోపల

నట్టడవులకైన వచ్చు నానార్థములున్

బెట్టని దినములc గనకపు

గట్టెక్కిన నేమిలేదు గదరా సుమతీ

భావం: పూర్వ జన్మమున తాను దాన మిచ్చిన ఫలకాలమం దరణ్య మధ్య నున్నప్పటికినీ సకల పదార్ధములు కలుగును. పూర్వ జన్మమున దానమియ్యకున్నచొ తాను బంగారుకొండ నెక్కినను ఏమియు లభించదు. ("యద్ధా తా నిజ ఫాలపట్ట లిఖితమ్" అనుశ్లో కమునుకనుకరణము)

పొరుగునc బగవాడుండిన

నిరనొందcగ వ్రాcతకాcడె యేలికయైనన

ధరగాcపు గొండెయైనను

గరణులకు బ్రతుకులేదు గదరా సుమతీ.

భావం: ఇంటి పొరుగున విరోధి కాపురమున్ననూ, వ్రాతలొ నేర్పరియైనవాడు పాలకుడైననూ, రైతు చాడీలు చెప్పెడి వాడైననూ కరణములకు బ్రతుకుతెరు వుండదు.

బంగారు కుదవc బెట్టకు

నంగడి వెచ్చము లాడకు,

సంగరమునC బాఱిపోకు, సరకుడవైతే

వెంగలితోC జెలిమివలదు వినరా సుమతీ.

భావం: బంగారము తాకట్టు పెట్టకుము యుద్ధమునందు పారిపోకుము దుకాణము నందు వెచ్చములు అప్పు తీయకుము. అవివేకితో స్నేహము చేయకుము.

బలవంతుCడ నాకేమని

బలువురతో నిగ్రహించి పలుకుటమేలా

బలవంతమైన సర్పము

చలిచీమల చేతCజిక్కి చావదె సుమతీ.

భావం: బలము కలిగిన పాము ఐనప్పటికినీ చలి చీమలచేత్ బట్టు బడిచచ్చును. అట్లే దాను బలవంతుడనే గదా అని అనేకులతొ విరోధ పడెనేని తనకే కీడు వచ్చును.

మండలపతి సముఖంబున

మెండైన ప్రధానిలేక మెలగుట యెల్లన్

గొండంత మదపుటేనుCగు

తొండము లేకుండినట్లు తోచుట సుమతీ

భావం: కొండంత ఏనుగునకు తొండములేనిచో ఎట్లు నిరర్ధకమొ అట్లే రాజుయొక్క సముఖన సమర్ధతగల మంత్రిలేనిచో రాజ్యము నిరర్ధకము.

మాటకుC బ్రాణము సత్యము,

కోటకుC బ్రాణంబు సుభట కోటి, ధరిత్రిన్

బోటికిC బ్రాణము మానము,

చీటికిC బ్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ

భావం: మాతకు సత్యమును; కొతకు మంచి భటుల సమూహమును, స్త్రీకిసిగ్గు ను ఉత్తరమునకు చేవ్రాలు(సంతకము) జీవనములు(ప్రాణము వలె ముఖ్యమైనవి.)

మానధను డాత్మధృతి చెడి

హీనుండగువాని నాశ్రయించుట యెల్లన్

మానెండు జలము లోపల

నేనుగు మెయిదాచినట్టు లెరుగుము సుమతీ

భావం: అభిమానసంతుడు ధేర్యము తొలగి నీచుని సేవించుత కొంచెము నీళ్ళలో ఏనుగు శరీరమును దాసుకొను విధముగా నుండును.

మేలెంచని మాలిన్యుని,

మాలను, నగసాలెవాని, మంగలిహితుగా

నేలిన నరపతి రాజ్యము

నేల గలసిపోవుగాని నెగడదు సుమతీ.

భావం: ఉపకారము తలవొయవి పాపాత్ముని, మాలను, కంసాలిని, మంగలిని వీరలను స్నేహితులుగా చేసుకున్న రాజుయొక్క రాజ్యము నశించునే గాని వృద్ధి పొందరు

రూపించి పలికి బొంకకు,

ప్రపగు చుట్టంబు కెగ్గు పలుకకు మదిలో

గోపించు రాజుc గొల్వకు

పాపపు దేశంబు సొరకు, పదిలము సుమతీ. 90

భావం: రూఢి చేసి మాట్లా డిన తరువాత అబద్ధమాడకుము సహాయముగా నుండు బంధువులకు కిడు చేయకుము. కోపించే రాజును సేవింపకుము. పాపాత్ము లుండెడి దేశమునకు వెళ్ళకుము.

వఱదైన చేను దున్నకు

కఱవైనను బంధుజనులకడ కేగకుమీ,

పరులకు మర్మము సెప్పకు,

పిఱికికి దళవాయితనము బెట్టకు సుమతీ.

భావం: వరద వచ్చే పొలమును వ్యవసాయము చేయకుము, కరువు వచ్చినచొ చుతముల కరుగకుము. ఇతరులకు రహస్యము చెప్పకుము. భయము గలవాడికి సేవా నాయకత్వము నీయకుము.

వరిపంటలేని యూరును,

దొరలుండని యూరు, తోడు దొరకని తెరువున్,

ధరను బతిలేని గృహమును,

నరయంగా రుద్రభూమి యనదగు సుమతీ.

భావం: వరిపంటలేని యూరును, అధికారియుండని గ్రామమును, తోడుదొరకని మార్గమును, యజమానుడులేని ఇల్లు ను వల్లకాడుతో సమానము

వినదగు నెవ్వరు చెప్పిన

వినినంతనె వేగపడక వివరింపcదగున్

గని కల్ల నిజము దెలిసిన

మనుజుcడెపో నీతిపరుcడు మహిలో సుమతీ.

భావం: ఎవ్వరు చెప్పిననూ వినపవచ్చును. వినగానే తొందర పడక నిజమో అబ్ధమో వివరించి తెలిసికొనినవాడే న్యాయము తెలిసినవాడ.

సరసము విరసము కొఱకే

పరిపూర్ణ సుఖంబు లధిక బాధల కొఱకే

పెరుగుట విరుగుట కొఱకే

ధర తగ్గు ట హెచ్చు కొరకె తథ్యము సుమతీ

భావం: హాస్యము లాడుట నిరోధము గల్గు టకే మిక్కిలి సౌఖ్యములనుభవించుట పెక్కు కష్టముల నొందుటకే, అధికముగా పెరుగుట విరుగుతకొరకే, ధర తగ్గు ట అధికమగుత నిజమగు కారణము లగును.

సిరిదా వచ్చిన వచ్చును

సలలితముగ నారికేళ సలిలము భంగిన్

సిరిదాcబోయిన బోవును

కరి మ్రింగిన వెలగపండు కరణిని సుమతీ.

భావం: సంపద కలుగునప్పుడు కొబ్బరి కాయలొనికి నీరువచ్చు విధముగానే రమ్యముగా కలుగును. సంపదపోవునపుడు ఏనుగు మ్రింగిన వెలగపండులోని గుంజు మాయమగు విధమునసే మాయమయిపోవును.

స్త్రీలయెడల వాదులాడకు

బాలురతోc జెలిమిచేసి భాషింపకుమీ

మేలైన గుణము విడువకు

ఏలిన పతి నిందసేయ కెన్నడు సుమతీ.

భావం: ఎన్నడును స్త్రీలతో వివాదములాడకుము బాలురతో స్నేహము చేసి మాటలాడకుము, మంచి గుణములు వదలకుము; పాలించు యజమానుని దూషింపకుము.

తన కోపమే తన శత్రువు

తన శాంతమె తనకు రక్ష, దయ చుట్టంబౌc

తన సంతోషమె స్వర్గము

తనదుఖ:మె నరక మండ్రు, తథ్యము సుమతీ.

భావం: తన యొక్క కోపము శత్రువు వలె భాధయును, నెమ్మది తనము రక్షకునివలె రక్షయును, కరున చుట్టమువలె ఆదరమును, సంతోషము స్వర్గములవలె సుఖమును, దు:ఖము నరకమువలె వేదనను కల్గించునని చెప్పుదురు.

దగ్గర కొండెము సెప్పెడు

ప్రెగ్గడ పలుకులకు రాజు ప్రియుడై మఱి తా

నెగ్గు ప్రజ కాచరించుట

బొగ్గు లకై కల్పతరువు బొడుచుట సుమతీ

భావం: దగ్గర నున్న మంత్రి చెప్పు చాడీఈలను విని; రాజు యిష్టపడి; ప్రజలకు కీడు చేయుట అనునది; కోరిన కోరికల నిచ్చు చెట్టు ను బొగ్గు లకై నరకుటతో సమానముగానుండును.

మంత్రిగలవాని రాజ్యము

మంత్రము సెడకుండ నిలుచుc దరుచుగ ధరలో

మంత్రి విహీనుని రాజ్యము

జంత్రపుంగీ లూడినట్లు జరుగదు సుమతీ

భావం: మంత్రి యున్న రాజు యొక్క రాజ్యము, కట్టు బాటు చెడిపోకుండా జరుగును. మంత్రి లేని రాజు యొక్క రాజ్యము కీలూడిన యంత్రము వలె నడువదు.

లావుగల వానికంటెను

భావింపగ నీతిపరుడు బలవంతుండౌ

గ్రావంబంత గజంబును

మావటివాc డెక్కినట్లు మహిలో సుమతీ 100

భావం: కొండ అంతటి ఏనుగును మావటివా డెక్కి లోబరచుకొనునట్లే లావుగలిగిన వాడికంటెను, నీతిగల్గినవాడు బలవంతుడగును.

Home

Subscribe to: Posts (Atom)

Awesome Inc. template. Powered by Blogger.

అరుణిమ

కొన్ని రాతలు కొన్ని తలపోతలు కొన్ని ఎత్తిపోతలు కూడా :P

భగవద్గీతమనకెందుకు?

Posted on February 14, 2011 by Aruna Pappu

భగవద్గీత అంటే ఏమిటి?
- జీవితమంతా అయిపోయిన తర్వాత చదువుకోవాల్సిన పుస్తకమా?
- రిటైర్‌మెంట్ రోజు సహోద్యోగులు ఇచ్చే బహుమతా?
- ఎవరైనా మరణించినప్పుడు ప్లే చేసే సీడీనా?
- అది కేవలం హిందువులదా?
- పనీపాటా వదిలేసి సన్యసించమని చెబుతుందా అది?



"కాదు. అవన్నీ అపోహలు. ఒక్కముక్కలో చెప్పాలంటే భగవద్గీత 'డైనమిక్ ప్రిస్కిప్షన్ ఫర్ లైఫ్'. సంతృప్తి సంతోషాలు నిండిన జీవితం గడపాలంటే చేస్తున్న పనిలో విజయం సాధించాలంటే గీతను అర్థం చేసుకోవాలి. చిన్నవయసులోనే అది జరగాలి" అంటున్నారు **జయా రో**. బయాలజీ చదువుకుని భగవద్గీత ప్రవచనాలకు తన కెరీర్‌ను మార్చుకున్న జయారో విశాఖపట్నంలో ప్రసంగాలివ్వడానికి వచ్చినప్పుడు 'నవ్య' కలిసింది. నయా తరంలోని ప్రతిభను విజయంగా అనువాదం చెయ్యడమెలాగో చెబుతున్న ఆమెతో మాటామంతీ...

"2030కల్లా మన దేశ జనాభాలో 55శాతం మంది యువతే ఉంటారు. వాళ్లంతా పాతికేళ్లలోపువారు. వారు విజ్ఞానవంతులయితేనే దేశం పురోగమిస్తుంది వారు మంచి వ్యక్తిత్వంతో ఎదగడానికి, విశిష్టమైన వ్యక్తులుగా రూపుదిద్దుకోవడానికి భగవద్గీత అడుగడుగునా సాయపడుతుంది అందుకే నేను నా పూర్తి సమయాన్ని గీతా ప్రవచనాలకే కేటాయిస్తున్నా"నంటున్న జయారోకు ఆ రంగంలో ముప్ఫయ్యేళ్ల అనుభవం ఉంది. దాంతో ఆమె స్థాపించిన 'వేదాంత విజన్' ట్రస్ట్ దేశవిదేశీయులు భగవద్గీతను సరైన అర్థంలో గ్రహించడానికి పనిచేస్తోంది. జయారో మూలాలు కర్ణాటకలో ఉన్నాయి. అయితే ఆమె పుట్టిపెరిగిందంతా ముంబై మహానగరంలోనే. మైక్రోబయాలజీలో పట్టా పుచ్చుకున్న ఆమె ఎనిమిదేళ్ల పాటు ఒక ఫార్మా సంస్థలో పనిచేశారు కూడా. "చిన్నప్పుడే మా అమ్మమ్మతాతయ్యలు నాకు భగవద్గీతను బోధించారు. పురాణాలూశాస్త్రాలను విపులంగా చెప్పేవారు. రోజూ ఒకేలా గడపడం బోర్, ఏదైనా వినూత్నంగా చెయ్యమని వాళ్లు చెప్పేవారు ముఖ్యంగా మా తాతగారు... ఆడపిల్లవని ఎప్పుడూ అనుకోకు, దేనిలోనూ వెనకబడకు అని పదేపదే చెప్పేవారు. పెరిగిన వాతావరణ ప్రభావమేమో మరి, ఫలితం – ఏదో సాధించాలన్న తపన నాలో రగిలింది. సంప్రదాయ సంగీతం, సాహిత్యాల పట్ల ఆసక్తి పెరిగింది. ఫార్మా పరిశ్రమలో నేను మొట్టమొదటి ఎగ్జిక్యూటివ్‌ని. నేను భగవద్గీతను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం వల్ల ఎంతో విజయవంతమయ్యాను దాన్నే ఇతరులకు అందించాలని ప్రయత్నిస్తున్నాను" అంటున్నారామె. 'నేను ఆత్మికంగా ఎదగాలి, దేశానికి సేవచేయాలి' అనేదే నా ధ్యేయం. దానికి నేనెంచుకున్న మార్గం ఇది' అనే జయారో తన ఇరవైల్లో భగవద్గీత గురించి ప్రవచనాలిస్తున్నప్పుడు చాలామంది విచిత్రంగా చూసేవారు "ఇదివరకు నా ప్రసంగాలకు వృద్ధులే ఎక్కువగా వచ్చేవారు, ఇప్పుడు యువతరమే వస్తుంటారు" అని ఉత్సాహంగా చెప్పారామె.

అందరూ గొప్పగా ఎదగగలరు

ప్రాచీన భారతీయ విజ్ఞానాన్ని ఆధునిక పోకడలో యువతకు అందించడంలో జయారోది అందెవేసిన చెయ్యి. తన ప్రసంగాల ద్వారా ఆమె వారిలో స్ఫూర్తి నింపుతారు, కొత్త ఉత్సాహాన్ని ఎక్కిస్తారు. మొన్న ప్రసంగంలో దాదాపు ఆరు వందల మంది పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "మీరు నైకీ టీషర్టులు వేసుకుని తిరిగితే ఆ బ్రాండ్‌కి ప్రచారం. దానికి ప్రచారకర్తగా ఉండటానికి మీరే కొంత డబ్బు చెల్లించి మరీ ఆ టీషర్టును కొంటున్నారు. మీ వీపు మీద దాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నారు అయినా మిమ్మల్ని చూసి మరొకరు దాన్ని కొంటారనేమీ లేదు. అదే సంస్థలు తమ బ్రాండ్‌ను విస్తరించడం కోసం మిమ్మల్ని అభ్యర్థించే స్థాయికి మీరు ఎదగాలి. ఆ ఉత్పత్తులను వాడటానికి అవి మీకు తిరిగి భారీ పారితోషికాలివ్వాలి. విశిష్టమైన వ్యక్తిగా ఎదగడం అంటే అదే..." అని చెప్పారు. ఇలా సరళమైన ఉదాహరణలతో స్ఫూర్తిదాయకంగా సాగిన ప్రసంగం ముగిసిన తర్వాత విద్యార్థులకేం అర్థమైందో మూడు నాలుగు వాక్యాల్లో రాసివ్వమంటే తలా ఒక తీరున రాశారు 'వీ షుడ్ నాట్ యూజ్ బ్రాండ్స్. ఎ బ్రాండ్ షుడ్ కమ్ టూ మీ' అని పదేళ్ల పిల్లాడు రాసిన వాక్యాల్లో వ్యక్తమైన ఆత్మవిశ్వాసం ఏ ఇంటర్నేషనల్ స్కూల్లో చదివినా రాదేమో. 12-15 మధ్య వయసున్న పిల్లల కోసం జయారో 'ఎర్లీ ఫౌండేషన్– ఎక్సెలెంట్ ఫ్యూచర్స్' అనే కార్యక్రమాన్ని

నిర్వహిస్తు ంటారు యానిమేషన్, కథలతో సరదాగా సాగే ఆ కార్యక్రమం ద్వారా వారికి నిర్ణయాలు తీసుకోవడం, భావోద్వేగాలు, క్రమపద్ధతిని అలవర్చుకోవడం వంటివి మనసుకు హత్తు కుపోయేలా చెబుతారు 16-25 వయసున్న వారికి జయారో 'స్ట్రాంగ్ ఫౌండేషన్స్ – సక్సెస్‌ఫుల్ ఫ్యూచర్స్' అనే మరో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బలమైన విలువల పునాదిపైనే బలమైన వ్యక్తిత్వం నిలబడుతుందని చెబుతూ మంచి వ్యక్తిత్వాన్ని సంతరించుకోవడానికి తమలోని ప్రతిభకు ఎలా పదునుపెట్టుకోవాలో యువతరంగాలకు తెలియజేస్తు ందీ కార్యక్రమంఅందుకే విశాఖనగరం జయారో ప్రవచనాలకు మంత్రముగ్ధమయింది తనలో కొత్త ఉత్సాహాన్ని నింపుకొంది.

---

* 'భగవద్గీత హిందువులది కనుక నేను దాన్ని చదవను, నాకు దాని అవసరం లేదు' అని చెప్పేవాళ్లు ఎలాంటివాళ్లంటే'భూమ్యాకర్షణ సిద్ధాంతం న్యూటన్ కనిపెట్టాడు అది బ్రిటిష్‌వాళ్లది – మనం దాని జోలికి పోవద్దు' అనేవాళ్లతో సమానం. గీత భారతీయులు అందరిదీ.
* సంతోషంగా ఉండాలి అని ఏవేవో చేస్తు ంటాం వాస్తవానికి కోరిక లను అధిగమించినప్పుడు మీరు సంతోషంగా ఉంటారు. ఉదాహరణకు ప్రమోషన్ కావాలి, కావాలి…అనుకుని నిరంతరం దాని గురించే ఆలోచించే వ్యక్తికి చింత తప్ప మరేం మిగలదు. అదే తన పని తాను నిజాయితీగా సమర్థంగా చేసుకుపోయే వ్యక్తికి ఆలోచించనవసరం లేకుండా ప్రమోషన్ లభిస్తు ందిగీత చెప్పేదీ అదే. నీ పని నువ్వు చెయ్యి, ఫలితం గురించి ఆలోచించకు అని.
* సన్యాసం అనేది కాషాయదుస్తు లతో రాదు అదొక మానసిక స్థితి. వందమంది మధ్యన ఉన్నా, వంద పనులున్నా కూడా తామరాకు మీద నీటిబొట్టు మాదిరిగా ఉండటమే సన్యాసమంటే.
* ఇంద్రియాలను అదుపులో పెట్టుకోవాలి అంటే దానర్థం అన్నిటినీ వదిలేసి మిమ్మల్ని మీరు ఇబ్బంది పెట్టుకోవడం కానేకాదు ప్రపంచ ం అందిస్తు న్న అన్నిటినీ ఇంద్రియాల సాయంతో తెలివిగా వాడుకోమని. అలా వాడుకుంటే ప్రశాంతత, తద్వారా విజయం లభిస్తాయి.
* ఒక క్రీడాకారుడు ఉన్నాడనుకోండి. అతని సామర్థ్యం, ఫిట్‌నెస్ అన్నీ ఒకేలా ఉన్నప్పటికీ, ఒకరోజు విజయం సాధిస్తాడు, మరుసటి రోజు చిత్తు గా ఓడిపోతాడు ఆ మర్నాడు మామూలైన ఆటతీరును ప్రదర్శిస్తాడు ఎందుకలా? అదే మైండ్ చేసే మేజిక్. మైండ్ ప్రశాంతంగా ఉంటే, ఉత్సాహంగా ఉంటే దేన్నైనా సాధించవచ్చు. ప్రశాంతతను సాధించడమెలాగో భగవద్గీత చెబుతుంది కేవలం మీకోసమే అనుకుని మీరు చేసే పనుల్లో రాణించలేకపోవచ్చు 'నేను' అన్నదాన్ని అధిగమిస్తే మీకు కొత్త శక్తి వస్తు ందిఉదాహరణకు 'కేవలం నా ఆనందం కోసమే ఆడుతున్నాను' అనుకునే క్రీడాకారుడి భవిష్యత్తు అక్కడితో ఆగిపోతుంది. అదే దేశం కోసం ఆడాలి అనుకుంటే వెంటనే అతడిలో కొత్త ఉత్సాహం వస్తు ంది ఏకాగ్రతతో ఆడతాడు, అతణ్ని విజయం వరిస్తు ంది 'నాకోసం కాదు' అనుకుని చూడండి ఏ పనిలోనైనా మీకు బాధ్యత పెరుగుతుంది, ఏకాగ్రత పెరుగుతుంది. భగవద్గీత చెప్పేది అదే

ఫోటోలు : ఎం. విజయ్

This entry was posted in Uncategorized. Bookmark the permalink.

Like Be the first to like this post.

One Response to *భగవద్గీ తమనకెందుకు?*



అనిలు *says:*
February 14, 2011 at 1:37 pm

ఇస్టపడి కష్టపడాలన్న మాట!

Reply

అరుణిమ
Theme: Twenty Ten Blog at WordPress.com.

శ్రీ శివరాత్రి వ్రతం

Shiva rAtri vratam in Telugu - How to observe the pUja with mantras?

The shivarAtri vrata (Why observed ?) is observed specially in the night of kR^iShNa paksha chaturdashi of month kumba - mAsi (mid Feb - mid Mar) (Sivaratri dates for the current year). The complete night of shivaratri is spent in the worship of the Lord. In the four quarters (yAmas - 3 hours) of the nightspecial prayers are done. The pUja procedure given here is short, but the chanting of shrI rudram or other stotras or the Holy Five Syllables could be done throughout the night.

. . శివరాత్రి వ్రతం . .

Perform gaNapati pUja praying for no hurdles to the pUja.
Do the sa.nkalpaM as prescribed below:

మమోపాత్త సమస్త దురిత క్షయద్వార శ్రీ పరమేశ్వర ప్రీత్యర్త్తమ్
శుభే శోభనే ముహూర్తే ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్ధే
శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే
ప్రథమపాదే జంబూ ద్వీపే భారతవర్షే భరతఖణ్డే
అస్మిన్ వర్తమానే వ్యవహారిక - నామేన సంవత్సరే
ఉత్తరాయనే శిశిర ఋతౌ కుమ్భ మాసే
కృష్ణ పక్షే చతుర్దశ్యామ్ సుభతితౌ - వాసర యుక్తాయామ్
శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం
శుభతిథౌ శివరాత్రి పుణ్యకాలే శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం
మమ క్షేమస్థైర్య
విజయాయురారోగ్యైశ్వర్యాపి వృద్ధ్యర్థం ధర్మార్థ
కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం
ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం మమ సమస్త దురితోప
శాన్త్యర్థం సమస్త మఙ్గళ వాప్త్యర్థం శ్రీ సామ్బ సదాశివ
ప్రసాదేన సకుటుమ్బస్య ఘ్యాన వైరాగ్య మోక్ష ప్రాప్త్యర్తమ్
వర్షే వర్షే ప్రయుక్త శివరాత్రి పుణ్యకాలే సమ్బ పరమేశ్వ పూజామ్ కరిష్యే ||

నమః |

- Now do the kalasa pUja.
- Meditate on Lord sAmba parameshvara with this shloka:

చన్ద్ర కోటి ప్రతీకాశం త్రినేత్రం చన్ద్ర భూషణమ్.హ్ |
ఆపిఙ్గళ జటజూటం రత్న మౌళి విరాజితమ్.హ్ ||

నీలగ్రీవం ఉదారాఙ్గం తారహారోప శోభితమ్.హ్ |
వరదాభయ హస్తఞ్చ హరిణఞ్చ పరశ్వతమ్.హ్ ||

తతానం నాగ వలయం కేయూరాఙ్గత ముద్రకమ్.హ్ |
వ్యాఘ్ర చర్మ పరీతానం రత్న సింహాసన స్థితమ్.హ్ ||

ఆగచ్ఛ దేవదేవేశ మర్త్యలోక హితేచ్ఛయా |
పూజయామి విధానేన ప్రసన్నః సుముఖో భవ ||

ఉమా మహేశ్వరం ధ్యాయామి । ఆవాహయామి ।।

- Do the prANa pratiShTA of Lord Shiva and perforM a simple pUjA with dhUpadIpaM and fruit offering

పాదాసనం కురు ప్రాఘ్య నిర్మలం స్వర్ణ నిర్మితమ్.హ్ ।
భూషితం వివిత్రైః రత్నైః కురు త్వం పాదుకాసనమ్.హ్ ।।

ఉమా మహేశ్వరాయ నమః । రత్నాసనం సమర్పయామి ।।

గఙ్గా ది సర్వ తీర్థేభ్యః మయా ప్రార్తనయాహృతమ్.హ్ ।
తోయమ్ ఏతత్ సుకస్పర్శమ్ పాద్యార్థమ్ ప్రదిగృహ్యతామ్.హ్ ।।

ఉమా మహేశ్వరాయ నమః । పాద్యం సమర్పయామి ।।

గన్ధోదకేన పుష్పేణ చన్దనేన సుగన్ధినా ।
అర్ఘ్యం కృహాణ దేవేశ భక్తిం మే హ్యచలాం కురు ।।

ఉమా మహేశ్వరాయ నమః । అర్ఘ్యం సమర్పయామి ।।

కర్పూరోశీర సురభి శీతళం విమలం జలమ్.హ్ ।
గఙ్గా యాస్తు సమానీతం గృహాణాచమణీయకమ్.హ్ ।।

ఉమా మహేశ్వరాయ నమః । ఆచమనీయం సమర్పయామి ।।

రసోసి రస్య వర్గేషు సుక రూపోసి శఙ్కర ।
మధుపర్కం జగన్నాథ దాస్యే తుభ్యం మహేశ్వర ।।

ఉమా మహేశ్వరాయ నమః । మధుపర్కం సమర్పయామి ।।

పయోదధి కృతఞ్చైవ మధుశర్కరయా సమమ్.హ్ ।
పఞ్చామృతేన స్నపనం కారయే త్వాం జగత్పతే ।।

ఉమా మహేశ్వరాయ నమః । పఞ్చామృత స్నానం సమర్పయామి ।।

మన్దాకినియాః సమానీతం హేమాంబోరుహ వాసితమ్.హ్ ।
స్నానాయ తే మయా భక్త్యా నీరం స్వీకృయతాం విభో ।।

ఉమా మహేశ్వరాయ నమః । శుద్ధోదక స్నానమ్ సమర్పయామి ।
స్నానానన్తరం ఆచమనీయం సమర్పయామి ।।

వస్త్రం సూక్ష్మం తుకూలేచ దేవానామపి దుర్లభమ్.హ్ ।
గృహాణ త్వమ్ ఉమాకాన్త ప్రసన్నో భవ సర్వతా ।।

ఉమా మహేశ్వరాయ నమః । వస్త్రం సమర్పయామి ।।

యఙ్యోపవీతం సహజం బ్రహ్మణా నిర్మితం పురా ।
ఆయుష్యం భవ వర్చస్యం ఉపవీతం గృహాణ భో ।।

ఉమా మహేశ్వరాయ నమః । యఙ్యోపవీతం సమర్పయామి ।।

శ్రీకణ్ఠం చన్దనం దివ్యం గన్ధాఢ్యం సుమనోహరమ్.హ్ ।
విలేపనం సురశ్రేష్ఠ మత్దత్తమ్ ప్రతి గృహ్యతామ్.హ్ ।।

ఉమా మహేశ్వరాయ నమః । గన్ధం సమర్పయామి ।।

అక్షదాన్ చన్ద్ర వర్ణాపాన్ శాలేయాన్ సదిలాన్ శుభాన్ ।
అలఙ్కారార్థమానీదాన్ ధారయస్య మహాప్రభో ।।

ఉమా మహేశ్వరాయ నమః । అక్షదాన్ సమర్పయామి ।।

మాల్యాతీని సుగన్ధీని మలద్యాతీని వై ప్రభో ।
మయాహృదాని పుష్పాణి పూజార్థం తవ శఙ్కర ।।

ఉమా మహేశ్వరాయ నమః । పుష్పమాలాం సమర్పయామి ।।

।। అఙ్గ పూజ ।।

శివాయ నమః । పాదౌ పూజయామి ।
శర్వాయ నమః । కుల్ఫౌ పూజయామి ।
రుద్రాయ నమః । జానునీ పూజయామి ।
ఈశానాయ నమః । జఙ్ఘే పూజయామి ।
పరమాత్మనే నమః । ఊరూ పూజయామి ।
హరాయ నమః । జఘునం పూజయామి ।
ఈశ్వరాయ నమః । గుహ్యం పూజయామి ।
స్వర్ణ రేతసే నమః । కటిం పూజయామి ।
మహేశ్వరాయ నమః । నాభిం పూజయామి ।
పరమేశ్వరాయ నమః । ఉదరం పూజయామి ।
స్ఫటికాభరణాయ నమః । వక్షస్థలం పూజయామి ।
త్రిపురహన్త్రే నమః । భాహూన్ పూజయామి ।
సర్వాస్త్ర ధారిణే నమః । హస్తాన్ పూజయామి ।
నీలకణ్ఠాయ నమః । కణ్ఠం పూజయామి ।
వాచస్పతయే నమః । ముఖం పూజయామి ।
త్ర్యమ్బకాయ నమః । నేత్రాణి పూజయామి ।
ఫాల చన్ద్రాయ నమః । లలాటం పూజయామి ।
గఙ్గా ధరాయ నమః । జటామణ్డలం పూజయామి ।
సదాశివాయ నమః । శిరః పూజయామి ।
సర్వేశ్వరాయ నమః । సర్వాణ్యఙ్గాని పూజయామి ।

- PerforM the shivAShTottara sata or sahasra nAmAvaLi pUja.
- Refer to (1) (2) below.

సామ్బ పరమేశ్వరాయ నమః । నానావిత పరిమళపత్ర పుష్పాణి సమర్పయామి ।।

।। ఉత్తరాఙ్గ పూజ ।।

వనస్పతిరసోద్భూతః గన్ధాఢ్యశ్చ మనోహరః ।
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్.హ్ ।।

ఉమా మహేశ్వరాయ నమః । ధూపం ఆఘ్రాపయామి ।।

సాజ్యం త్రివర్తి సమ్యుక్తం వహ్నినా యోజితం మయా ।
దీపం గృహాణ దేవేశ త్రైలోక్య తిమిరాపహమ్.హ్ ।।

ఉమా మహేశ్వరాయ నమః । దీపం దర్శయామి ।।

నైవేద్యం గృహ్యతాం దేవ భక్తిం మే హ్యచలాం కురు ।
శివేప్సితం వరం దేహి పరత్ర చ పరాం గతిమ్.హ్ ॥

ఉమా మహేశ్వరాయ నమః । మహానైవేద్యం సమర్పయామి ॥

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య
ధీమహి ధియో యో నః ప్రచోదయాత్.హ్ ।
ఓం దేవ సవితః ప్రసూవ సత్యం త్వర్తేన పరిశిఞ్చామి ।
అమృతోపస్తరణమసి ।
ఓం ప్రాణయస్వాహా । ఓం అపానాయస్వాహా । ఓం వ్యానాయ స్వాహా ।
ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా ।
ఓం బ్రహ్మణే స్వాహా । బ్రహ్మణి మ ఆత్మా అమృతత్వాయ ।
అమృతాభితానమసి ॥

నైవేద్యానన్తరం ఆచమనీయం సమర్పయామి ।

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్ యుతమ్.హ్ ।
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్.హ్ ॥

ఉమా మహేశ్వరాయ నమః । కర్పూర తాంబూలం సమర్పయామి ॥

చక్షుర్దం సర్వలోకానాం తిమిరస్య నివారణమ్.హ్ ।
ఆర్దిగ్యం కల్పితం భక్త్యా గృహాణ పరమేశ్వర ॥

ఉమా మహేశ్వరాయ నమః । కర్పూర నీరాఞ్జనం సమర్పయామి ।
ఆచమనీయం సమర్పయామి ॥

యానికానిచ పాపాని జన్మాన్తర కృతాని చ ।
తాని తాని వినశ్యన్తి ప్రదక్షిణ పదే పదే ॥

ఉమా మహేశ్వరాయ నమః । ప్రదక్షిణం సమర్పయామి ॥

పుష్పాఞ్జలిం ప్రదాస్యామి గృహాణ కరుణానిధే ।
నీలకణ్ఠ విరూపాక్ష వామార్ధ గిరిజ ప్రభో ॥

ఉమా మహేశ్వరాయ నమః । పుష్పాఞ్జలిం సమర్పయామి ।

మన్త్రపుష్పం స్వర్ణపుష్పం సమర్పయామి ॥

మన్త్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వర ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణమ్ తదస్తు తే ॥

వన్దే శమ్భుముమాపతిం సురగురుం వన్దే జగత్కారణమ్.హ్
వన్దే పన్నగభూషణం మృగధరం వన్దే పశూనామ్ పతిమ్.హ్ ।
వన్దే సూర్య శశాంకవహ్ని నయనం వన్దే ముకున్ద ప్రియమ్.హ్
వన్దే భక్త జనాశ్రయఞ్చ వరదం వన్దే శివం శఙ్కరమ్.హ్ ॥

నమఃశివాభ్యాం నవ యౌవనాభ్యాం
పరస్పరాశ్లిష్ట వపుర్ ధరాభ్యామ్.హ్ ।
నగేన్ద్ర కన్యా వృష కేతనాభ్యాం
నమో నమఃశఙ్కర పార్వతీభ్యామ్.హ్ ॥

॥ అర్ఘ్యమ్ ॥

శుక్లామ్బరధరం విశ్ణుం శశివర్ణం చతుర్భుజం ।

ప్రసన్న వదనం ధ్యాయేత సర్వవిఘ్నోపశాన్తయే ||

మమోపాత్త సమస్త దురిత క్షయద్వార శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం |
మయా చరిత శివరాత్రి వ్రతపూజాన్తే క్షీరార్ఘ్య ప్రదానం ఉపాయదానఞ్చ కరిష్యే ||

నమో విశ్వస్వరూపాయ విశ్వసృష్ట్యాది కారక |
గఙ్గా ధర నమస్తుభ్యం గృహాణార్ఘ్యం మయార్పితమ్ హ ||

ఉమా మహేశ్వరాయ నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

నమఃశివాయ శాన్తాయ సర్వపాపహరాయచ |
శివరాత్రౌ మయా దత్తమ్ గృహాణార్ఘ్యం ప్రసీత మే ||

ఉమా మహేశ్వరాయ నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

దుఃఖ దారిద్ర్య పాపైశ్చ దగ్ధోహం పార్వతీపతే |
మాం త్వం పాహి , అహాభాహో గృహాణార్ఘ్యం నమోస్తు తే ||

ఉమా మహేశ్వరాయ నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

శివాయ శివరూపాయ భక్తానాం శివదాయక |
ఇదమర్ఘ్యం ప్రదాస్యామి ప్రసన్నో భవ సర్వతా ||

ఉమా మహేశ్వరాయ నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

అంబికాయై నమస్తుభ్యం నమస్తే దేవి పార్వతి |
అమ్బికే వరదే దేవి గృహ్ణీ దార్ఘ్యం ప్రసీద మే||

పార్వత్యై నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

సుబ్రఃమణ్య మహాభగ కార్తికేయ సురేశ్వర |
ఇదమర్ఘ్యం ప్రదాస్యామి సుప్రీతో వరదో భవ ||

సుబ్రహ్మణ్యాయ నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

చణ్డికేశాయ నమః | ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ||

అనేన అర్ఘ్య ప్రదానేన భగవాన్ సర్వదేవాత్మకః సపరివార సంబ పరమేశ్వరః ప్రీయతామ్.హ ||

|| ఉపాయన దానమ్ ||

సాంబశివ స్వరూపస్య బ్రాహ్మణస్య ఇతమాసనం | అమీతే గన్ధాః ||

(Give tAMbUlaM, dakshiNa etc with the following mantra)

హిరణ్యగర్భ గర్భస్తం హేమబీజం విభావసోః |
అనన్తపుణ్య ఫలతం అతః శాన్తిం ప్రయచ్ఛ మే ||

ఇదముపాయనం సదక్షిణాకం సతాంబూలం సాంబశివప్రీతిం కామమానః తుభ్యమహం సమ్ప్రతతే న మమ ||

Perform Salutation

ఓం సమస్త లోక సుఖినో భవన్తు ||

| ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు |

See Also:

1. shiva aShTottara sata nAmAvaLI
2. shiva sahasra nAmAvaLi

Back to the festivals page
Back to **Shaivam Home Page**
Back to **Shaiva Sidhdhantha Home Page**

Home About Sitemap Help What's New Contact

Email this page